

# చైతన్యరథం



[illegible]

Voice of the leader

[illegible]

[illegible]



## మహాత్మునికి చంద్రబాబు నివాళి

[illegible]

# కృష్ణానదిని మింగేస్తున్న... ఖతర్నాక్



- ప్రతిరోజూ 500 లారీల ఇసుక పొరుగు రాష్ట్రానికి తరలింపు
- అండ్ తంత్ర పోగేసిన పాపపు సొమ్ము రూ.2500 కోట్లు
- విభాగాల వారీగా మనుషులకు కొడుకు నేతృత్వంలో ప్రోత్సాహం
- 400 ఎకరాల అటవీభూములను మింగేసిన అనకొండ
- బ్యాంకు తనఖాలో ఉన్న భూములను అమ్మేసిన ఘనుడు
- పెదకూరపాడులో ఏ పని జరగాలన్నా ఎమ్-ట్యాక్స్ కట్టాల్సిందే
- అక్రమాలను ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులతో వేధింపులు

[illegible]

7



కొంటెకోస్ కామెంట్

[illegible]

# అండగా ఉంటాం, ఆదుకుంటాం

- బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- రేపల్లె, పర్చూరు, ఒంగోలు నియోజకవర్గాల్లో పరామర్శలు
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం

4



# అరాచకానికి పరాకాష్ఠ!

- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]

6

చైతన్యరథం

# బాబు జోరు - జగన్ బేజారు

## స్టైల్ మార్చిన టీడీపీ అధినేత



- బాబు జోరు - జగన్ బేజారు
- స్టైల్ మార్చిన టీడీపీ అధినేత
- జగన్ డైలాగ్‌లతోనే చంద్రబాబు పర్ఫెక్ట్ కౌంటర్లు
- సూటిగా, ఘాటుగా బాబు ప్రసంగాలు
- లెక్కలు, అంకెల స్థానంలో సామెతలు, సుమతీ శతకాలు

*మీ బిడ్డ అనే జగన్ స్లోగన్‌కు..*
కాదు అతను క్యాన్సర్ గడ్డ అంటూ ఎన్‌కౌంటర్

*సిద్ధం అని జగన్ అంటే...*
ఓడించడానికి జనం సిద్ధం అంటూ కౌంటర్

*ప్రజలే స్టార్ క్యాంపెయినర్లన్న సీఎం...*
అవును జగన్ పతనానికి
జనమే స్టార్ క్యాంపెయినర్లన్న చంద్రబాబు

*విశ్వసనీయత అనే జగన్ గొప్పలపై...*
లైవ్‌లో వీడియోలు వేసి మరీ
నిలదీస్తున్న ప్రతిపక్ష నేత

*జగన్‌కు ఎన్నికల స్లోగన్ లేకుండా చేస్తున్న టీడీపీ అధినేత*

అమరావతి, చైతన్యరథం: నారా చంద్రబాబు నాయుడు స్టైల్ మార్చారు. సుదీర్ఘంగా సాగే తన ప్రసంగాల తీరును సమూలంగా మార్చేశారు. రా కదలి రా సభల్లో చంద్రబాబు ప్రసంగాలు ప్రజలను ఆలోచింప చేసేలా,వైసీపీ ప్రభుత్వాన్ని దునుమాడేలా, సీఎం జగన్‌ను తూర్పార బట్టేలా సాగుతున్నాయి. అటు క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతూ... ఇటు న్యూట్రల్స్‌ను ఆలోచింపజేసేలా చంద్రబాబు ప్రసంగాలు కొత్త రూపు సంతరించుకున్నాయి. లాంగ్వేజ్‌లో, బాడీ లాంగ్వేజ్‌లో కొత్తదనం చూపుతూ ఆయన అనుసరిస్తున్న స్టైల్ క్యాడర్‌కు కిక్కిస్తోంది. ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేక డిఫెన్స్‌లో పడే పరిస్థితి తెస్తోంది. సుమతీ శతకాలు, సామెతలు, పురాణ కథలు చెపుతూ... ఆసక్తి కలిగించేలా చంద్రబాబు ప్రసంగాలు సాగుతున్నాయి.

ముఖ్యంగా చెప్పాలిఅంటే జగన్‌కు ఎన్నికల స్లోగన్ లేకుండా చేయడంలో చంద్రబాబు పూర్తి ఫోకస్ పెట్టినట్లు ఆయన ప్రసంగాలుచూస్తే అర్థం అవుతుంది. జగన్ భీమిలి సభలో పద్మవ్యూహంలో చిక్కుకోవడానికి తాను అభిమన్యుడిని కాదు అర్జునుడిని అన్నారు. దీనిపై నెల్లూరు రూరల్ రా.. కదలి రా సభలో కౌంటర్ ఇస్తూ చంద్రబాబు అయ్యా పురాణ పురుషా నువ్వు అభిమన్యుడివీ కాదు... ఆయన తండ్రి అర్జునుడివీ కాదు. నువ్వు మా రాష్ట్ర ప్రజల పాలిట భస్మాసురుడివి అని సెటైర్ వేశారు. దీంతో జగన్ అంతెత్తున తనకు తాను చేసుకున్న పోలికను అవే పురాణాలను ప్రస్తావించి జగన్ గాలి తీసేశారు.జగన్ ఇక ఎప్పుడు అర్జునుడు అన్నా.. ప్రతిపక్షం అంతా భస్మాసురుడు అని కౌంటర్ ఇచ్చేందుకు లైన్ ఇచ్చారు.

ముఖ్యమంత్రి జగన్ తన సభల్లో మీ బిడ్డా మీ బిడ్డ అని ఊదరగొడుతున్నారు. దీంతో జగన్ మీ బిడ్డ కాదు క్యాన్సర్ గడ్డ అని చంద్రబాబు చాలా స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. కేవలం పంచ్ డైలాగ్ కొట్టడమే కాకుండా ఆయా వర్గాలకు జగన్‌పాలనలో జరిగిన నష్టాలను వివరిస్తూ ఎందుకు క్యాన్సర్ గడ్డో చెపుతూ ఎండగడుతున్నారు.

అలాగే మొన్న భీమిలి సభద్వారా జగన్ సిద్ధం అనే థీమ్‌ను తీసుకుని జనంలోకి వెళ్లే పనిమొదలు పెడితే... ఆ సభ మొదలవ్వకముందే సిద్ధం స్లోగన్‌కు కౌంటర్ ఇచ్చి దాన్ని ఎన్‌కౌంటర్ చేశారు చంద్రబాబు. అవును జగన్ నువ్వు చెపుతున్నట్లు అంతా సిద్ధం... నిన్ను ఓడించడానికి యువత సిద్ధం, రైతులు సిద్ధం, ఉద్యోగులు సిద్ధం, బాధిత వర్గాలు అన్నీ సిద్ధం అంటూ ముందే ఎదురు దాడికి దిగారు. ఈతరహా కౌంటర్ కొత్తదనంతో సాగింది.

ఇక జగన్‌చెప్పిన ప్రజలే స్టార్ క్యాపెంయినర్లు అనే విషయంలో కూడా చంద్రబాబు చాలా సింపుల్ పదాలతో... ఆ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. అవును ప్రజలే రేపు ఎన్నికలకు స్టార్‌క్యాంపెయినర్లు.. జగన్‌రెడ్డీ నువ్వు చెప్పింది నిజమే. నీ బాధిత 5 కోట్ల మంది ప్రజలూ రేపు మాకు స్టార్ క్యాంపెయినర్లే. నిరుద్యోగ యువత, భద్రత లేని మహిళలు, ఎండిన పొలాలు, ఆగిన సాగునీటి ప్రాజెక్టులు, బాధిత దళిత, బడుగు వర్గాలు కూడా రేపు నిన్ను ఓడించడానికి స్టార్ క్యాంపెయినర్లే అంటూ పర్ ఫెక్ట్ కౌంటర్ ఇచ్చారు.

అలాగే జగన్ చెప్పే విశ్వసనీయతపై... 98 శాతం హామీలు అమలుచేశాను అంటున్న ప్రకటనలపై మరింత ఘాటుగా చంద్రబాబు స్పందిస్తున్నారు. జగన్ నాడు ఇచ్చిన హామీలు...చేసిన వాగ్దానాల వీడియోలను ఏకంగా తన సభలో ప్లే చేస్తున్నారు. రా కదలి రా సభల్లో పెద్ద స్క్రీన్‌లపై జగన్ నాటి హామీలను ప్రసారం చేసి... వీటి సంగతి ఏంటి జగన్... ఇదేనా విశ్వసనీయత అంటే అని ప్రశ్నిస్తున్నారు. ఆ వీడియోలు అన్నీ వేసి మరీ...కేంద్రం మెడలువంచి ప్రత్యేక హోదా తెచ్చావా, మద్య నిషేధం చేశావా, బాబాయి హంతకులు అరెస్టు అయ్యారా, సీపీఎస్ రద్దు జరిగిందా, జాబ్ క్యాలెండర్ ఇచ్చావా, డీఎస్సీలు వేశావా, పోలవరం కట్టావా, రాజధాని పూర్తిచేశావా,కరెంట్ బిల్లులు తగ్గించావా అంటూ సభా ముఖంగానే ప్రశ్నిస్తున్నారు. సభలో లైవ్‌లో ప్లే చేస్తున్న ఈ వీడియోలు ఇటు టీడీపీ వారు గట్టిగా ప్రశ్నించడానికి కాన్ఫిడెన్స్ ఇవ్వడంతో పాటు... వైసీపీ వారిని గుచ్చినట్లు ఉంటున్నాయి. ఈ వీడియోలు జగన్‌కు, వైసీపీ నేతలకు సూటిగా తగులుతున్నాయి. ఇదండీ జగన్ విశ్వసనీయత అని సవాల్‌చేసి అడగడం ద్వారా చంద్రబాబు వైసీపీ శిబిరాన్ని డిఫెన్స్‌లోకి నెట్టేస్తున్నారు. దీంతో ఎప్పటిలా వీటికి సమాధానం చెప్పకుండా తమదైన తిట్లతోనే వైసీపీ మంత్రులు, నేతలు ప్రెస్ మీట్లు పెడుతున్నారు.

జగన్ భీమిలి సభలో ఊరూరా నా మార్క్ అని చెపితే... దానికి కూడా చంద్రబాబు పొన్నూరు సభలో గట్టిగానే రిప్లై ఇచ్చారు. 9సార్లు విద్యుత్ ఛార్జీల పెంపు, 50రూపాయల మద్యం బాటిల్ 200 రూపాయాలు, ఉచితంగా దొరికే ఇసుక బంగారం అవ్వడం, నిరుద్యోగంలో రాష్ట్రాన్ని నెంబర్ చేయడం, తండ్రీ హత్యపై పోరాడుతున్న చెల్లిపైనే కేసు పెట్టడం కూడా నీ మార్కే అంటూ చంద్రబాబు ఆయా అంశాలను ప్రస్తావిస్తూ జగన్‌ను నిలదీశారు.

ఇలా రా కదలి రా సభల్లో చంద్రబాబు ప్రసంగాలు, తీసుకుంటున్న అంశాలు కొత్తగా సాగుతున్నాయి. గత ఎన్నికల్లో జగన్ పార్టీ చంద్రబాబుపై ఒక స్లోగన్ తెస్తే దానికి కౌంటర్ కూడా నాడు ఇవ్వలేక పోయారు. అయితే ఇప్పుడు జగన్ ఏం చెప్పినా దానికి తగిన జవాబు ఇస్తూ వచ్చే ఎన్నికలకు జగన్‌కు సరైన స్లోగన్ లేకుండా చంద్రబాబు మాటల దాడి చేస్తున్నారు. వైసీపీకి మీడియా బలం ఎంత ఉన్నా.. చంద్రబాబు చేస్తున్న ఈ డైరెక్ట్ ఎటాక్ సోషల్ మీడియా ద్వారా మెల్లగా సామాన్య ప్రజల్లోకి వెళుతోంది. కొన్ని సమాధానం చెప్పుకోలేని ప్రశ్నలు అధికార పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ప్రజలు కూడా వినే మూడ్‌లో ఉండడంతో వైసీపీ ఆత్మరక్షణలో పడుతుంది.

ప్రజల ఆలోచనల్లో మార్పు తేవడంలో ప్రసంగాలు చాలా కీలకం.ప్రస్తుతం మంచి జోరు, స్పీడు మీద ఉన్న చంద్రబాబు దీన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకువెళ్లబోతున్నారు. అధికారపక్షం చెప్పిన దానికి సమాధానం ఇచ్చుకునే విధానం నుంచి అధికారం పక్షం సమాధానం చెప్పుకోలేని పరిస్థితి మరింతగా సృష్టించబోతున్నారు.

# మూడు నెలల్లో జగన్ జైలుకే

- ఎక్కడ దాక్కున్నా వదిలేది లేదు
- మాజీమంత్రి అయ్యన్న హెచ్చరిక

విశాఖపట్నం: మరో మూడు నెలల్లో సీఎం జగన్ జైలుకెళ్లడం ఖాయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. విశాఖలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలుచేశారు. జగన్ పక్కా 420అన్నారు. 'సిద్ధం' సభలో జగన్ 'శిలువ' మీద క్యాట్‌వాక్ చేశారని ఎద్దేవాచేశారు. జగన్ డబ్బా కొట్టుకుంటు నట్టుగా అతడు అర్జునుడు ఏం కాదని.. సిద్ధం సభలో చెప్పిందంతా సోదేనని దుయ్యబట్టారు. రాజమహేంద్రవరం పదాన్ని సైతం జగన్ స్పష్టంగా ఉచ్ఛరించలేక పోయారని విమర్శించారు. ఎన్నికల య్యాక లండన్‌లో లేదా మరెక్కడ దాక్కున్నా.. జగన్‌ని విడిచిపెట్టబోమని హెచ్చరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. జగన్ తిన్న డబ్బులన్నింటినీ కక్కిస్తామని ఉద్ఘాటించారు.

### ఇదేం న్యాయం..?

ఒక ఎస్సీని చంపిన వ్యక్తిని పక్కన పెట్టుకొని.. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారా? అని అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. రాజధాని చేస్తానని చెప్పి విశా ఖను జగన్ నిండా దోచేశారని, చివరికి విశాఖ కోడి పుంజులను కూడా పట్టుకుపోయారని తూర్పారపట్టా రు. జగన్ 98శాతం హామీలు ఎక్కడ అమలు చేశాడని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధం.. వంటివి ఏమీ అమలు చేయలేదన్నారు. అమరావతి రాజధాని కాదన్నారు.. మూడు రాజ ధానులు కూడా లేవన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే అని విరుచుకుపడ్డారు. రూ.3వేల పెన్షన్ విషయంలోనూ జగన్ ప్రజలను మోసం చేశారన్నారు. ఇళ్ళ విషయంలోనూ జగన్ మోసం చేశారని ఫైర్ అయ్యారు.

### సమాధానమివ్వండి సీఎం?

గాదిరాజు ప్యాలెస్ మీద కూడా కన్నేశారని.. భారతి కి నచ్చితే ఆ ప్యాలెజ్‌ని కాజేస్తారా అని అయ్యన్న పాత్రు డు నిలదీశారు. ప్రజల పాస్ బుక్ మీద, ఆఖరికి సర్వే రాళ్ల మీద జగన్ ఫోటో ఎందుకు ఉందని ప్రశ్నించారు. భూముల రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన ఒరిజినల్‌పేపర్స్ మీదగ్గర పెట్టుకోవడం ఏంటి? అమ్ముకోవడానికా? అని అడిగారు. రాత్రుల



సమయంలో తనని చంపేస్తా మని బెది రింపు కాల్స్ చేస్తున్నారని.. తనకు ప్రాణహాని ఉందని అయ్యన్న చెప్పారు.

అందుకే గన్ లైసెన్స్ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్నానన్నారు. గన్‌మెన్లను పంపిస్తానని జిల్లా ఎస్పీ తనకు చెప్పారని... తాను వద్దని చెప్పానని తెలిపారు. తను ఎక్కడ ఉన్నానో గన్‌మెన్లే సమాచారం ఇస్తారని చెప్పారు.

తన కుమారుడు అనకాపల్లి స్థానానికి దరఖాస్తు చేశాడని... ఈ అంశాన్ని పార్టీ హైకమాండ్ పరిశీలిస్తోందని తెలిపారు. అనకాపల్లి ఎంపీ టికెట్ కోసం తన తనయుడు దరఖాస్తు చేసుకుంటే తప్పే ంటని తిరిగి ప్రశ్నించారు. అనకాపల్లిలో వైసీపీ నేతలు 1200ఎకరాలకు భూ కుంభకోణాలకు పాల్పడ్డారని.. తాను కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఈ భూ కుంభకోణాలపై సీబీడీ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కోరిన ఆయన.. న్యాయం కోసం న్యాయస్థానానికి కూడా వెళ్తానన్నారు.

### షర్మిలకు భద్రతను పెంచాలి

జగన్‌కు తల్లి, చెల్లి, బాబాయ్ అనే తేడా లేదని ఆయన అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆయన ఆస్తిలో షర్మిలకు వాటారాశారని... ఆ వాటాను షర్మిలకు జగన్ ఇవ్వడం లేదని చెప్పారు.షర్మిలను అంతమొందించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని... ఆమెకు భద్రత పెంచాలని డిమాండ్ చేశారు.

# జగన్ నోట పచ్చి అబద్ధాలు

## - టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డి విమర్శ



నెల్లూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు తప్ప మరేవీ రావని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి విమర్శించారు. నెల్లూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాక్షి మీడియా గురించి పదేపదే ఎందుకు అబద్ధాలు చెబుతావని జగన్‌ను ప్రశ్నించారు. 2006లో రూ.లక్షతో ప్రారంభించిన సాక్షి మీడియా ఇప్పుడు వేల కోట్ల లాభం ఎలా పొందగలిగిందని నిలదీశారు. ఆ చిట్కా ఏదో ఇతరులకు చెబితే బాగుంటుందన్నారు. సాక్షి మీడియా తనది కాదని సీఎం జగన్ చెబుతుంటారు. సాక్షి ఎవరిది.. నీది కాదు. నీ భార్య భారతికి సంబంధం లేదు. నీ కూతుళ్లకు వాటా లేదు. నీ బావమరిది దినేశ్ రెడ్డికి చెందింది కాదు.. ఇంతకీ సాక్షి మీడియా ఎవరిది.. అని అనం వెంకట రమణారెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్ర హం వ్యక్తం చేశారు. సాక్షి పత్రికను 2006లో ప్రారంభించారని ఆనం వెంకట రమణారెడ్డి గుర్తుచేశారు. రూ.లక్షతో ప్రారంభించామని చెబుతారు. విజయసాయిరెడ్డి రూ.30వేలు, జగన్ రూ.30వేలు, కామత్ రూ.35 వేలు పెట్టుబడి పెట్టారని వివరించారు. 2007 వరకు సాక్షి డైరెక్టర్‌గా విజయసాయిరెడ్డి ఉన్నారు. తర్వాత జగన్, ఆయన తర్వాత వైఎస్ భారతి డైరెక్టర్లుగా ఉన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి 2015వరకు డైరెక్టర్‌గా ఉన్నారని వివరించారు. రూ.లక్ష పెట్టుబడితో మొదలైన సాక్షి సంస్థ ఇప్పుడు వేల కోట్లకు పడగలెత్తిందని విమర్శించారు.

### ఎన్నారై యశ్‌కు ఏపీ హైకోర్టులో ఊరట

# లుకౌట్ సర్క్యులర్ రద్దు



అమరావతి: ఎన్నారై టీడీపీ కార్యకర్త యశస్వి(యశ్) బొద్దులూరికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. యశ్‌పై సీఐడీ జారీ చేసిన లుకౌట్ సర్క్యులర్‌ను హైకోర్టు రద్దు చేసింది. మంగళవారం విచారణ సందర్భంగా యశ్ తరపున న్యాయవాది ఉమేశ్ చంద్ర వాదనలు వినిపించారు. ఇప్పటికే యశ్‌కు 41ఏ నోటీసులు ఇచ్చారని తెలిపారు. యశ్‌పై ఇంకా చార్జిషీట్ వేయలేదని కోర్టుకు వివరించారు. లుకౌట్ సర్క్యులర్ కొనసాగించడం ఆర్టికల్ 21కి విరుద్ధమని స్పష్టం చేశారు. అరెస్ట్ చేసి నోటీసులు ఇచ్చాక లుకౌట్ సర్క్యులర్ కొనసాగించడం అర్థరహితమని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం ఫిబ్రవరి 4న యశ్ అమెరికా వెళ్లేందుకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. లుకౌట్ సర్క్యులర్ రద్దు చేస్తున్నట్టు బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు ఏపీ హైకోర్టు సమాచారం పంపింది. బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అనుమతి తర్వాత యశ్ అమెరికా వెళ్లొచ్చని స్పష్టం చేసింది. ఎన్నారై టీడీపీ కార్యకర్త యశ్‌ను గత నెలలో ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణలపై యశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తల్లిని పరామర్శించేందుకు యశ్ అమెరికా నుంచి భారత్ రాగా... శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడిని అరెస్ట్ చేశారు. విచారణకు రావాలంటూ నోటీసులు ఇచ్చి తరువాత అతడ్ని విడుదల చేశారు. తదనంతరం అతడు విదేశాలకు వెళ్లకుండా లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. దాంతో, తనపై లుకౌట్ సర్క్యులర్ ఎత్తివేయాలని కోరుతూ యశ్ హైకోర్టును ఆశ్రయించారు.

## మాటకు మాట

### *జగనన్న సామాజిక న్యాయం మొదలైంది చిలకలూరిపేట నుంచే.*

**- సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రి రజని.**



*కామన్ మ్యాన్:*

*ఆహా.. ఏంసెప్తివక్కా. చిలకలూరిపేట నుంచి బస్సు దింపేసినాగానీ.. యాత్రలో మాత్రం యమ భావోద్వేగం చూపిస్తున్నావ్. చచ్చినోడికి వచ్చిందే కట్నమన్నట్టు గుంటూరు టికెట్ పడేశారనేగా? పైకి చూపించే భావోద్వేగం బాధెంతో కళ్లకింద దాచిన నీళ్లలో నీడలా కనిపిస్తుందిలే. అయినా ఒట్టేసి ఒక్కమాట చెప్పు. తప్పించిన సిట్టింగుల జాబితాలో నీ పేరుంటే..? ఇప్పుడు వాయించే చిడతల్ని పక్కనపడేసి.. అదే అన్నను అమ్మనాబూతులు తిట్టుండేదానివిగా. మనలో మనమాట.. కాదని ఎందుకంటావులే. అన్న చేసిన ఘనకార్యానికి పేగుతెంచుకుపుట్టిన షర్మిలక్కే తిడుతుంది. నువ్వూరుకుంటావా? కదా!*

# నోటిఫికేషన్లు నిల్ - నిరుద్యోగం ఫుల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత 5 ఏళ్ల నుంచి నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతోంది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి 5 ఏళ్లు పూర్తి కావొస్తున్నా.. వివిధ ప్రభుత్వశాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీచేసింది లేదు, కొత్తగా పెట్టు బడులు, పరిశ్రమలు రాష్ట్రానికి తెచ్చిందీ లేదు. దీంతో యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేక కొంతమంది పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తుంటే మరికొంతమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఎన్నికలకు ముందు 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,ప్రతి ఏటా జాబ్‌క్యాలెండర్ అని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగుల్ని నిలువునా ముంచారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24శాతం నిరుద్యోగితతో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో పట్టభద్రుల నిరుద్యోగిత జాతీయ సగటు కంటే 11 శాతం అధికంగా ఉంది. ఎన్సీఆర్బీ నివేదిక రాష్ట్రంలో ఉపాధిలేక 2019నుంచి 2023 వరకు మొత్తం 1745మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రెండు రాష్ట్రాల్లో కలిపి నిరుద్యోగుల ఆత్మహత్యల కంటే ఏపీలోని నిరుద్యోగుల ఆత్మహత్యలే ఎక్కువ. నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ 12వ స్థానంలో ఉంది. డిగ్రీ, పీజీ, బీటెక్,ఎంటెక్‌వంటి కోర్సులు చదివి హమాలీ పనులు,పొలం పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.లక్షకుపైగా ఎస్సీ, ఎస్టీ, బ్యాక్‌లాగ్‌పోస్టులు ఖాళీలున్నా.. భర్తీచేయకుండా అపర్ణాల యువతకు జగన్ ద్రోహం చేశారు. టీడీపీ 5ఏళ్ల పాలనలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 17591 ఉద్యోగాలు ఇచ్చింది.కానీ ప్రతిఏటా డీఎస్సీ జరుపుతామని చెప్పిన జగన్ నాలుగున్న రేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయ లేదు. తీరా ఎన్నికల ముందు గ్రూప్ 1, 2 ఉద్యోగాల పేరుతో యువతను వంచించేందుకు సిద్ధమయ్యారు. ఇవి పూర్తి చేయాలంటే కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. కానీ ఈప్రభుత్వం ఉండేది మరో 3నెలలే, తర్వాత టీడీపీ ప్రభుత్వమే వీటిని భర్తీ చేస్తుంది. నాడు ప్రత్యేక హోదాతోనే ఉద్యోగాల విప్లవం అన్న జగన్ నేడు ఆ విషయంలో ఎందుకు నోరు మెదపటం లేదు? వైసీపీ ఎంపీలు ప్రధాని కాళ్లకు మొక్కటం తప్ప ఏనాడైనా పార్లమెంట్‌లో హోదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించారా?

టీడీపీపాలనలో పరిశ్రమలద్వారా ప్రత్యక్షంగా,పరోక్షంగా 10లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాక రూ.15లక్షలకోట్ల పెట్టుబడులతో 34లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకకొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకురాకపోగా? కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34లక్షల మంది యువత భవిష్యత్‌ను నాశనం చేసింది. అమర్ రాజా బ్యాటరీస్, కియా అనుబంధ సంస్థలు, జాకీ పరిశ్రమ, ఏషియన్ పేపర్ మిల్స్ వంటి అనేక పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. వైసీపీ పాలనలో ఐటీరంగం పూర్తిగా కుప్ప కూలిపోయింది. ఐటీ, సాఫ్ట్వేర్ ఎగుమతుల్లో ఏపీ పరిస్థితి అట్టడుగు స్థానానికి పడిపోయినట్టు రాజ్యసభలో (23.12.2022) కేంద్రం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం గతంలో రాజ్యసభలో వివరించిన గణాంకాల ప్రకారం దక్షిణాదిన ఎస్టీపీఐ రిజిస్టర్డ్ యూనిట్ల ద్వారా గత మూడేళ్లలో చేసిన సాఫ్ట్వేర్ ఎగుమతుల్లో రాష్ట్రం అట్టడుగుస్థానంలో ఉంది. సెజ్‌ల కింద నమోదైన యూనిట్ల నుంచి చేసిన సాఫ్ట్వేర్ ఎగుమతుల్లో కూడా గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్ అథమ స్థానంలోనే ఉంది. కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురాకపోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలు పొరుగు రాష్ట్రానికి తరిమేశారు.అదానీ డాటా సెంటర్ రూ.70వేలకోట్లు, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ.15వేలకోట్లు, లులూ గ్రూప్ రూ.2వేల కోట్లు,ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్‌టెక్ జోన్, సింగపూర్ స్టార్టప్ సంస్థలు రూ.50 వేలకోట్లు, హెచ్‌సీఎల్, ఐబీఎం, ఫిన్‌టెక్, హెచ్ఎస్‌బీసీ, విశాఖ రుషికొండ ఐటీసెజ్‌లో 14కంపెనీలు,గన్నవరం మేధా టవర్స్‌లో ఐటీ కంపెనీలు పొరుగు రాష్ట్రాల కు వెళ్లిపోయాయి.

టీడీపీ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా 2.13లక్షలమందికి శిక్షణ ఇచ్చి 80వేల మంది యువతకు ఉపాధి కల్పించారు.కానీ జగన్‌రెడ్డి అక్రమకేసులతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని నిర్వీర్యంచేశారు. ఏపీపీఎస్సీని అక్రమాలకు నిలయంగా మార్చి అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టి వ్యవస్థ ప్రతిష్ఠ మంటగలుపుతున్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రతి నెలా 6లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే జగన్‌రెడ్డి దానిని రద్దుచేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు,సబ్సిడీతో బ్యాంకురుణాల ద్వారా నిరుద్యోగయువతకు స్వయం ఉపాధికల్పిస్తే జగన్‌రెడ్డివాటిని రద్దుచేసి నిరుద్యోగుల పొట్టకొట్టారు. రాష్ట్రాన్ని గంజాయి, హెరాయిన్,డ్రగ్స్,నాసికరం మద్యానికి నిలయంగా మార్చి యువతను నిర్వీర్యం చేస్తున్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాలుకల్పించకపోగా ప్రభుత్వం నిరుద్యోగులసంఖ్య తగ్గించి చూపటందుర్మార్గం.కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వెబ్‌సైట్లో పాతగణాంకాలను అప్డేట్ చేయకపోగా..రాష్ట్రమే కొత్తగా మరోవెబ్‌సైట్ తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉంది. రాష్ట్రంలో 2022 జనవరి వరకు ఉపాధికల్పన కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులు 6,16, 689 మంది ఉన్నారు. ఈ సంఖ్యను దాచేసి, రెండేళ్లుగా కేంద్రం తీసుకొచ్చిన జాతీయ పోర్టల్లో కేవలం 3లక్షలమందిని మాత్రమే ఉన్నట్టు కొత్తగా నమోదు చేయటంఏంటి? యువతను నమ్మించి నయవంచనచేసిన జగన్‌రెడ్డికితగిన గుణపాఠం చెప్పేందుకు యువత సిద్ధంగా ఉంది. నియంతపాలనలో కమ్ముకున్న చీకట్లు తొలగిపోయి రాష్ట్రానికి మళ్లీ వెలుగులు రావాలి.

గూడూరి ఎరిక్షన్‌బాబు
టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి
యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్

## • కుక్క కాటు... చెప్పు దెబ్బ •

**నీలివార్త** "చంద్రబాబు 15 సభలు ఒక ఎత్తు.. భీమిలి సభ ఒక ఎత్తు"

**నిప్పులాంటి నిజం**



- ఉత్తరాంధ్రలో 34 నియోజకవర్గాల నుండి వేలాది ఆర్టీసీ బస్సులు,ఇతర వాహనాలతో వందల కోట్లు ఖర్చు చేసి తరలించారు. అయినా గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఒక్క పొన్నూరు చంద్రబాబు సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం కన్నా భీమిలి సభకు తోలుకొచ్చిన వారు తక్కువే అనేది సత్యం. భీమిలి సభలో ఆడంబరం ఎక్కువ..జనం తక్కువ అనేది నిలువెత్తు నిజం
- మేనిఫెస్టో హామీల్లో 99.5శాతం హామీలు అమలు చేశానని జగన్ చెప్పే మాట పచ్చి అబద్ధం. హామీ ప్రకారం వారంలో సి.పి.ఎస్ రద్దు చేయలేదు.
- ప్రత్యేక హోదా సాధించలేదు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలండర్ ఇస్తానన్న హామీ అమలుచేయలేదు. మద్య నిషేధం చేసి ఓటు అడుగు తానన్న హామీ అమలు చేయలేదు. తెలంగాణ కన్నా వేయి రూపాయిలు అదనంగా ఇస్తానని అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ అమలు చేయలేదు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీపై మడమతిప్పి 9సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి 64వేల కోట్ల ప్రజలపై భారం మోపారు. ఇలా జగన్ ఇచ్చిన హామీల్లో 85శాతం హామీల అమలుపై మాట తప్పి మడమ తిప్పారు. సిఎం స్థాయిలో ఉన్న జగన్ 99.5 శాతం అమలు చేశానని అబద్ధాలు చెబుతూ సిఎం కుర్చీ విలువ దిగజార్చుతున్నాడు.
- నవరత్నాలు నవమోసాలయ్యాయి. అమ్మఒడికి 13వేలు ఇచ్చిన నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడు. డ్రైవర్‌కు 10 వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్, గ్రీన్ ట్యాక్స్, పోలీస్ జరిమానాలు, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తున్నాడు. రైతు భరోసాకు 12,500 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి 7,500మాత్రమే ఇస్తూ నవరత్నాల్ని నవమోసాలు చేశారు.
- ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 56నెలల్లో ఒక్కో కుటుంబంపై రూ.8లక్షల భారంమోపాడు. ఇచ్చేది గోరంత.. కొట్టేసేది కొండంత.. మోసకారి జగన్‌రెడ్డి.
- అన్న క్యాంటీన్లు, పసుపుకుంకుమ, నిరుద్యోగ భృతి, పండుగకానుకలు, పెండ్లికానుకలు, విదేశీ విద్య, రైతు రుణమాఫీ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, చంద్రన్న బీమా అంటి 120 పథకాల్ని జగన్‌రెడ్డి రద్దు చేశారు.
- ఎస్సి, ఎస్‌టి, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్షన్నర కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారు.
- జగన్‌కు ప్రజాదరణ పెరిగిందనే సాక్షిరాత నీలివార్త కాక మరేమౌతుంది?జనాదరణ పెరిగివుంటే పరదాల మాటున పర్యటనలు ఎందుకు? తాడేపల్లి ప్యాలెస్ దగ్గర 144 సెక్షన్ ఎందుకు?

చైతన్యరథం

# అండగా ఉంటాం, ఆదుకుంటాం

- బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- రేపల్లె, పర్చూరు, ఒంగోలు నియోజకవర్గాల్లో పరామర్శలు
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం









బాపట్ల: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆయన సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించి, వారికి భరోసా ఇచ్చారు. మీతో మేమున్నాం.. అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నిజం గెలవాలి పర్యటన సందర్భంగా మొదటి రోజు ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పర్యటించారు. రేపల్లె, పర్చూరు, ఒంగోలు నియోజకవర్గాల్లో నాలుగు బాధిత కుటుంబాలను పరామర్శించారు. నిజం గెలవాలి పర్యటన కోసం మంగళవారం ఉదయం విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న భువనేశ్వరికి కృష్ణాజిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా మొదటగా రేపల్లె నియోజకవర్గానికి చేరుకున్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త కోట వెంకటేశ్వరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో వెంకటేశ్వరరావు(67) గత ఏడాది సెప్టెంబర్ 9న మృతిచెందారు. వెంకటేశ్వరరావు భార్య విజయలక్ష్మి,కుమారులు సురేష్, రాజేష్, ఇతర కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి రూ.3లక్షలు చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు.

అనంతరం పర్చూరు నియోజకవర్గం, పర్చూరు మండలం, చిననందిపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త ముప్వ సింగారావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. సింగారావు(52) గత ఏడాది అక్టోబర్ 5న గుండెపోటుతో మృతిచెందారు. సింగారావు భార్య పార్వతి, తల్లి మస్తానమ్మ, కుమార్తెలు కళ్యాణి, హిమబిందులను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థిసాయం చేశారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి భువనేశ్వరి నివాళులు అర్పించారు. అనంతరం పర్చూరు నియోజకవర్గం, మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామంలో పార్టీ కార్యకర్త టిక్కెం నాగేశ్వరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. నాగేశ్వరరావు(57) గత ఏడాది సెప్టెంబర్ 10న గుండెపోటుతో మృతిచెందారు. నాగేశ్వరరావు భార్య దేవునిదయ, కుమార్తె వెంకటరత్నం, తల్లి నాగరత్నంలను భువనేశ్వరి ఓదార్చి ధైర్యం చెప్పారు. నాగేశ్వరరావు కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. అనంతరం ఒంగోలు నియోజకవర్గం, ఒంగోలు రూరల్ మండలం ముక్తినూతలపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త సూదనగుంట వెంకటరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకటరావు(50) గత ఏడాది అక్టోబర్ 13న గుండెపోటుతో మృతిచెందారు. వెంకటరావు తమ్ముడు వేణు, తండ్రి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చి ధైర్యం చెప్పారు. వెంకటరావు కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. మొదటిరోజు కార్యక్రమం ముగిసిన అనంతరం ఒంగోలులోని బృందావనం కన్వెన్షన్ సెంటర్ వద్ద బస చేశారు.



## భువనేశ్వరికి వెల్లువెత్తిన మహిళల మద్దతు, సంఘీభావం

నారా భువనేశ్వరి నిజం గెలవాలి ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పర్యటనలో భాగంగా మొదటి రోజు కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున భువనేశ్వరికి మద్దతు తెలిపారు. రేపల్లె, పర్చూరు, ఒంగోలు నియోజకవర్గాల్లో బాధిత కుటుంబాల ఇళ్ల వద్దకు మహిళలు పెద్దఎత్తున చేరుకుని భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. నిజం గెలవాలి... నిజమే గెల వాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. తనను చూసేందుకు వచ్చిన మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు భువనేశ్వరి అభివాదం చేస్తూ ముందుకు కొనసాగారు. భువనేశ్వరితో కరచాలనం చేసి, ఫోటోలు దిగేందుకు పిల్లలు, మహిళలు పెద్దఎత్తున పోటీపడ్డారు.











చైతన్యరథం

## పాలన గాలికొదిలి..

# కక్ష సాధింపులే పనిగా జగన్

- రాజకీయ ప్రత్యర్థుల ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రజాధనం దుర్వినియోగం
- దురుద్దేశంతోనే ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు కోసం సుప్రీంకోర్టుకు
- చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో కనీస ఆధారాలు జగన్ చూపించగలిగాడా?
- చంద్రబాబుని బదనాం చేయడానికి తండ్రి వైఎస్ కంటే ఎక్కువగా జగన్ తాపత్రయం
- నాలుగున్నరేళ్లలో 15,046 కోర్టు ధిక్కరణ కేసులు, 30 వేల రిట్ పిటిషన్లు పడటంపై జగన్ ఏం చెబుతాడు?
- మాజీమంత్రి కాలువ ధ్వజం

అమరావతి: ప్రజలిచ్చిన అధికారాన్ని జగన్‌రెడ్డి రాజకీయ కక్షసాధింపులు తీర్చుకునేందుకు దుర్వినియోగం చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. ప్రజాధనంతో దురుద్దేశంతో, రాజకీయ ప్రత్యర్థులపై వేధింపులకు పాల్పడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని, పలు సందర్భాల్లో న్యాయస్థానాలు చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇన్నర్‌రింగ్ రోడ్(ఐఆర్ఆర్) కేసులో ప్రభుత్వం ముద్దాయిగా పేర్కొన్న మాజీ మంత్రి నారాయణకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుని ఆశ్రయిస్తే, ఆ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. అయినా బుద్ధి మారని జగన్ ప్రభుత్వం తాజాగా చంద్రబాబునాయుడి ముందస్తు బెయిల్ రద్దుచేయాలని సుప్రీంకోర్టు మెట్లుఎక్కింది.ఒక కేసులో ఒక వ్యక్తికి ఒకరకమైన మినహాయింపు లభిస్తే,అదే కేసులో ముద్దాయిలుగా ఉన్నవారికి కూడా అదే వెసులుబాటు లభిస్తుందని కొత్తగా నల్లకోటు వేసుకున్న న్యాయవాది కూడా చెబుతాడు. పెద్దపెద్ద న్యాయనిపుణులు, ప్రజల సొమ్ము జీతంగా తీసుకునే సలహాదారుల సలహాలు తీసుకునే జగన్ ప్రభుత్వం, కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముని తన కక్షసాధింపుల కోసం న్యాయస్థానాల్లో దుర్వినియోగం చేయడాన్ని ఏమనాలి? ప్రజల్లో టీడీపీ అధినేతను పలుచన చేయాలన్న దురుద్దేశంతోనే ఈనిర్ణయం తీసుకుంది.చంద్రబాబు వంటి నాయకుడిపై జాతీయస్థాయిలో చర్చజరగాలన్న రాజకీయ దురుద్దేశంతోనే ఆయన బెయిల్ పిటిషన్‌పై జగన్‌రెడ్డి సర్కార్ సుప్రీం కోర్టుకు వెళ్లింది. తనకు ఉన్న అధికారం, డబ్బు మదంతో ఇలాంటి కుటిల చర్యలకు పాల్పడుతున్నాడని కాలవ మండిపడ్డారు.

### వైఎస్ కంటే ఎక్కువగా..

చంద్రబాబునాయుడిపై, టీడీపీ నేతలపై,తనకు గిట్టనివారిపై ఈ విధంగా వ్యవహరించడానికేనా జగన్‌రెడ్డికి ప్రజలు అధికారమిచ్చింది? ప్రతిపక్షాలే కాదు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా వివిధ వర్గాలకు తాను ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపడం మరోరకమైన దుర్మార్గం. చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన ఇన్నర్‌రింగ్ రోడ్ కేసులో ఏమైనా ఉందా? ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చి, లింగమనేని రమేశ్‌కు మేలు చేశారని, తద్వారా ఆ రమేశ్‌కు చెందిన గెస్ట్‌హౌస్‌లో చంద్రబాబు నివాసం ఉంటున్నాడనేది జగన్ అండ్ కో చేస్తున్న నిరాధార ఆరోపణ. చంద్రబాబు తాను నివాసముంటున్న ఇంటికి ఎప్పటికప్పుడు అద్దె చెల్లిస్తున్నారు. చంద్రబాబుపై రాజశేఖర్‌రెడ్డి 26విచారణలు జరిపించాడు. చివరకు రూపాయి అవినీతి కూడా తేల్చలేక మిన్నకుండిపోయాడు. ఇప్పుడు జగన్‌రెడ్డి తండ్రి కంటే ఎక్కువగా చంద్రబాబుని బదనాం చేయడానికి తాపత్రయ పడుతున్నాడని కాలవ విమర్శించారు.



### జగన్ ఏం సమాధానం చెబుతాడు?

ఈ నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వంపై 15,046 కోర్టు ధిక్కరణ కేసులు నమోదైతే, 30వేల రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటికీ జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతాడు? రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన నడుస్తోందని జగన్ చెప్పగలడా? దుష్ట, దుర్మార్గపు, నియంతృత్వ పాలన సాగిస్తూ, అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలు, విధ్వంసాలు, అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. చంద్రబాబుపై పెట్టిన ఇన్నర్‌రింగ్ రోడ్ కేసు, మద్యం కేసు, ఇసుక కేసు సహా ఇతర కేసులన్నీ జగన్‌రెడ్డి కక్ష సాధింపుల్లో భాగంగా పెట్టినవే. చంద్రబాబునాయుడిని అన్యాయంగా 53రోజులు జైల్లో బంధించి ఆయన ప్రతిష్టను దెబ్బతీయడానికి జగన్‌రెడ్డి తన పదవిని, అధికారాన్ని దుర్వినియోగం చేశాడని కాలవ ధ్వజమెత్తారు.

### ఒక్కటీ నిరూపించలేకపోయాడు

రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది. జగన్ రెడ్డికి ఇంకా 71రోజుల సమయం ఉంది. తర్వాత టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయం. చంద్రబాబుపై ఈ ముఖ్యమంత్రి ఎన్ని కేసులు పెట్టినా.. ఎన్ని ఆరోపణలు చేసినా ఒక్కటీ నిరూపించలేకపోయాడు. కనీస ఆధారాలు చూపించలేకపోయాడు. తప్పుచేయని చంద్రబాబు ఎవరికీ భయపడడు. చంద్రబాబుపై చేసినవి ఆరోపణలైతే చేశారు.ఒక్కదాన్ని కూడా జగన్‌రెడ్డి నిరూపించలేకపోయాడు. 12 కేసులున్న జగన్‌రెడ్డి, రూ.43 వేల కోట్ల ప్రజలసొమ్ము దోచుకున్నాడని సీబీఐ, ఈడీలే తేల్చాయి.దుర్మార్గులపై పోరాడుతున్నాడు కాబట్టే,చంద్రబాబు సభలకు ప్రజలు భారీసంఖ్యలో తరలివచ్చి ఆయన్ని అభిమానిస్తూ.. ఆదరిస్తున్నారని కాలవ చెప్పారు.

# ఏలూరిపై కక్షతో అక్రమ కేసులు

- పోలీసులు, డీఆర్ఐ కలిసి తప్పుడు కేసులతో వేధిస్తున్నారు
- జగన్ జేబు సంస్థలా డీఆర్ఐ
- ఏలూరి ఎప్పుడో వదిలేసిన కంపెనీలో ఏదో స్లిప్పు దొరికిందని ఇప్పుడు కేసా?
- అందులో లెక్కలకు ఎన్నికల ఖర్చుకు ముడిపెట్టి వేధింపులా
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపాటు

అమరావతి: పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై జగన్ ప్రభుత్వం అత్యంత కక్షపూరితంగా వ్యవహరిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. పోలీసులు, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్(డీఆర్ఐ) కలిసి ఏలూరిపై తప్పుడు కేసులు నమోదుచేసి వేధిస్తున్నారని విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ టీడీపీకి చెందిన నాయకుల కంపెనీలపై దాడులు చేయించడం జగన్‌కు అలవాటేనన్నారు. డీఆర్ఐ అధికారుల ద్వారా రాజకీయ ప్రత్యర్థులకంపెనీలపై దాడులు చేయించి జగన్ అండ్ కో కోట్లు దోచుకుంటున్నారు.సొంత ఖజానా నింపుకోవడానికే జగన్ కొత్త విధానాలు అవలంబిస్తున్నారు. వ్యాపార,వాణిజ్యసంస్థలు జీఎస్టీ,ఇతర పన్నులు సక్రమంగా కడుతున్నాయా.. లేదా విచారించేందుకు అన్ని రాష్ట్రాలు.. ఒక ప్రత్యేకసంస్థను ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం చెప్పింది. జగన్ మాత్రం డీఆర్ఐని సొంత ఖజానా నింపుకోవడానికి ఉపయోగించుకున్నాడు. ఇన్ కమ్‌ట్యాక్స్ డిపార్టుమెంటుకు చెందిన రాజేశ్వర్‌రెడ్డి అనే బంధువును డీఆర్ఐ స్పెషల్ కమిషనర్‌గా జగన్ నియమించుకున్నారు. అతని సహకారంతో అనధికారికంగా కోట్లు దండుకుంటున్నారు. పాత పుస్తకంలో ఎవరో ఏదో రాశారని, దాన్ని ఎన్నికల్లో డబ్బులు పంచినట్లుగా చిత్రీకరించి ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసునమోదు చేశారు. పర్చూరు నియోజకవర్గంలో దొంగ ఓట్లబాగోతం బయట పెట్టినందుకు ఏలూరి సాంబశివరావుపై జగన్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.ఏలూరి ఎప్పుడోవదిలేసిన కంపెనీల్లో ఏదో ఉందని దాడులుచేస్తున్నారు.ఇదంతా జగన్ కక్ష సాధింపు చర్యల్లో భాగమే. దొంగ ఓట్ల నమోదులో నలుగురు ఎస్ఐలను సస్పెండ్ చేయించారనే కక్ష, ద్వేషంతో పోలీసులు కూడా ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసులు నమోదు చేయించారని వర్ల ఆరోపించారు.

### రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ నోరు విప్పాలి

రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ ఈ విషయంలో సమాధానం చెప్పాలి. డీఆర్ఐ కమిషనర్‌గా రాజేశ్వర్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలపై పై అధికారులు ఎందుకు మాట్లాడటంలేదు? డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్(డీఆర్ఐ) ఈ నాలుగున్నర సంవత్సరాల్లో వసూలు చేసిన మొత్తం (వైట్,బ్లాక్ మనీ కలిపి)పై శ్వేతపత్రం విడుదల చేయగలిగే ధైర్యంఉందా? రాష్ట్ర ఖజానాను నింపడానికి, ప్రజలకు ఉపయోగపడటానికి పనిచేయాలన్సిన సంస్థలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని జగన్ తన స్వప్రయోజనాలకు వినియోగించుకుంటున్నాడు.పన్ను ఎగవేతదారులను గుర్తించి, వసూలు చేయాల్సిన వ్యక్తి రాజేశ్వర్‌రెడ్డి..జగన్‌కు జీ హుజూర్ అంటున్నారు. వసూలు చేసిన డబ్బును ప్రభుత్వ ఖజానాకి జమచేయాల్సివుండగా చేయటం లేదు. ఆ సొమ్ముతో ముఖ్యమంత్రి తన వ్యక్తిగత ఖాజానాను నింపుకున్నాడనేద నిజం కాదా? ఆయన ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంటులో పనిచేస్తూ డిప్యూటేషన్‌పై రాజేశ్వర్‌రెడ్డి ఇక్కడికి వచ్చారు.గతంలో డిప్యూటేషన్ మీద వచ్చిన అధికారులకు ప్రాధాన్యత కల పదవులు ఇచ్చేవారు కాదు. కానీ జగన్ తన బంధువు అయిన రాజేశ్వర్‌రెడ్డికి అధిక ప్రాధాన్యతనిచ్చారు.జగన్ సూచించిన వ్యక్తులు, జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడే పారిశ్రామికవేత్తలు, జగన్‌పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించేవారు, రామోజీరావుకు చెందిన మార్గదర్శి, గల్లా జయదేవ్ లాంటివారి కంపెనీలపై దాడులు చేస్తారు. నోటీసులు ఇస్తారు. జీఎస్టీ ఎగ్గొట్టారని,పన్నులు ఎగ్గొట్టారని దాడులు చేస్తారు. ఎవరెవరి కంపెనీలపై దాడులు, తనిఖీలు చేశారో తెలపాలి. మీకొచ్చిన ఫిర్యాదులు ఏమిటో చెప్పాలి. స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి వివరాలివ్వాలని వర్ల డిమాండ్ చేశారు.



### ఏలూరిపై అక్రమ కేసు కక్ష సాధింపు కాదా?

జగన్ చెబితేనే ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసు బనాయించారు.ఐదేళ్ల క్రితం ఎన్నికలప్పుడు ఆయనకు సంబంధం లేని, ఆయన ఎప్పుడో వదిలేసిన కంపెనీ.. ఆటోలకు 50వేలు,బస్ ఛార్జీలు 50వేలు, సాధారణ ఖర్చులు 50వేలు అని రెండున్నర లక్షల రూపాయల ఎలక్షన్ ఖర్చు అని రాసి పెట్టుకుంటే ఆ స్లిప్పు పట్టుకొని తాజాగా ఎస్పీకి ఫిర్యాదు చేస్తారా? ఎలక్షన్‌లో డబ్బు పంచాడని రాజేశ్వర్‌రెడ్డి ఒక నిర్ధారణకువచ్చి లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని వర్ల తప్పుబట్టారు.

### దొంగ ఓట్ల బండారం బయట పెట్టినందుకే

జగన్ దొంగ ఓట్ల బండారం అంతా ఏలూరి సాంబశివరావు బయటపెట్టారు. అతన్ని వదలొద్దని రాజేశ్వర్‌రెడ్డికి జగన్ చెబితేనే ఏలూరిపై దాడి చేశారు. ఏలూరి వద్ద దొరికిన స్లిప్పుకి ఎలక్షన్ క్యాంపెయిన్‌కి ముడిపెట్టి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై కోర్టులో ఎస్పీ పిటిషన్ వేశారు. కోర్టు విచారణకు పర్మిషన్ ఇచ్చింది. దాన్ని గోరంతలు కొండంతలుగా చేసి చూపిస్తున్నారు. చర్యలు తీసుకోవాలనుకుంటే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి గానీ, ఎస్పీకి ఫిర్యాదు చేయడమేమిటని వర్ల ప్రశ్నించారు.

### 'సాక్షి' జగన్ కరపత్రం

సాక్షి అనే చెత్తపేపర్‌లో అన్నీ జగన్‌కు అనుకూలంగానే కథనాలు వస్తాయి.అయినా సాక్షి పేపర్‌తో తనకు సంబంధం లేదని జగన్ అంటాడు. తనకు పేపరే లేదంటాడు.సాక్షి ఛానల్ తనది కాదంటాడు. తనకు ఏ ఛానల్ లేదంటాడు. కానీ సాక్షి ఛానల్ పెడితే జగన్‌ముఖమే చూడాల్సి వస్తుంది. సాక్షి పత్రిక తిరగేస్తే అన్నీ జగన్ వార్తలే ఉంటాయి. జగనేమో తనకు సాక్షితో సంబంధం లేదంటాడు, షర్మిల మాత్రం తనకు, అన్నకు సగభాగం ఉందంటున్నారు. ఏది నిజం? షర్మిలకు జగన్ బాగోతం అంతా తెలుసు, గుట్టంతా షర్మిల చేతిలో ఉంది. ఆమెగుట్టు విప్పితే జగన్ జైలుకు పోవడం ఖాయం. ఐదున్నర సంవత్సరాలుగా చేయని నేరానికి శిక్ష అనుభవిస్తున్న కోడికత్తి శీను కుటుంబ సభ్యులతో కలిసి అఖిల పక్షపార్టీ నేతలు త్వరలో గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నారు. రాజేశ్వర్‌రెడ్డి లాంటి అవినీతి అధికారుల్ని వదిలేదిలేదు. టీడీపీ తరపున న్యాయపోరాటం చేస్తాం. అక్రమాల్ని ఎండగడతామని వర్ల రామయ్య హెచ్చరించారు.

# అరాచకానికి పరాకాష్ట!

- తనిఖీలకు ప్రైవేటు సైన్యంతో మైనింగ్ అధికారులు
- మద్యం మత్తులో, కారంపొడి, కర్రలతో వచ్చిన వైసీపీ గూండాలు
- మార్టూరులో టీడీపీ వారి గ్రానైట్ ఫ్యాక్టరీల్లో తనిఖీల పేరిట బెదిరింపులు
- నిలదీసిన ఎమ్మెల్యే ఏలూరిపైనా దాడికి యత్నం
- తిరగబడటంతో పరారైన వైనం
- అధికారుల తీరుపై మండిపడ్డ ఏలూరి
- గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి ప్రైవేటు సైన్యం నడుపుతున్నారని విమర్శ





మార్టూరు: వాహనాల్లో మద్యం మత్తులో ఉన్న గూండాల్లాంటి వ్యక్తులు. వారి వెంట కర్రలు, కారం పొడి పొట్లాలు. వీరంతా గ్రానైట్ ఫ్యాక్టరీల్లో సోదాలకు వచ్చిన మైనింగ్ అధికారులంట. వారు వచ్చిన కొన్ని వాహనాలకు నెంబర్ ప్లేట్‌లు కూడా లేకపోవడం గమనార్హం. జగన్‌రెడ్డి పాలనలో తప్ప ఎక్కడాచూడని విపరీత పోకడలకు బాపట్లజిల్లా పర్చూరు నియోజకవర్గం లోని మార్టూరు వేదికయింది. జగన్‌రెడ్డి హయాంలో విచ్చలవిడి దోపిడీకి చిరునామాగా మారిన గనుల శాఖ, ఇప్పుడు ప్రైవేటు సైన్యంతో టీడీపీ సానుభూతి పరుల గ్రానైట్ ఫ్యాక్టరీల్లో సోదాల పేరిట భౌతిక దాడులకు దిగే నీచానికి దిగజారింది. పర్చూరు నియోజకవర్గమంటే గుర్తు కు వచ్చేది అధికార వైసీపీకి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. అధికార పార్టీ పాల్పడుతున్న ఓట్ల అక్రమాలపై అలుపెర గని పోరాటం సాగిస్తున్న ఆయనపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న వైసీపీ ప్రభుత్వం, కసితీరక అయన అనుచరులు, టీడీపీ నేతలకు చెందిన గ్రానైట్ ఫ్యాక్టరీల్లో సోదాలంటూ మంగళవారం మైనింగ్ అధికారులను పంపించింది. మైనింగ్ అధికారులైతే సరే.. వారివెంట ప్రైవేటు సైన్యంలా వైసీపీ గూండాలు కూడా వచ్చి బీభత్సం సృష్టించే ప్రయత్నం చేశారు. మైనింగ్ ఏడీ ప్రతాపరెడ్డితో విశాఖపట్నంకు చెందిన వైసీపీ గూండా శ్రీనివాసరావు కూడా వచ్చి ఫ్యాక్టరీ యజమానులపై దురుసుగా ప్రవర్తించాడు. బెదిరింపులకు దిగాడు. వారి ఫోన్లలో తెలుగుదేశంపార్టీ సానుభూతిపరుల గ్రానైట్ ఫ్యాక్టరీలకు సంబంధించిన లొకేషన్ వివరాలు ఉండ దాన్ని బట్టే ఎంత పకడ్బందీగా కుట్రకు పథకం పన్నా రో తెలిసిపోతోంది. ఏడీతో వచ్చిన కోరుకొండ శ్రీని వాసరావు, ఏడీ తీసుకొచ్చిన కారులో కారప్పొడి పొట్లా లు, కర్రలు ఉన్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి అక్కడకు రావటంతో ఆయనపైనా దాడికి ప్రయత్నించారు. దీంతో టీడీపీ శ్రేణులు తిరగబడటం తో పరారయ్యారు.

మార్టూరులోని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అనుచరుల గ్రానైట్ ఫ్యాక్టరీల్లో మైనింగ్ అధికారులు మంగళవారం కొంతమంది వైసీపీ గూండాలతో కూడిన ప్రైవేట్ సైన్యంతో సోదాలు నిర్వహించారు. మార్టూరులో నాగరాజుపల్లి రోడ్డులో ఉన్న తెదేపా పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్ధన్ కు చెందిన అనంత గ్రానైట్స్ లో తొలుత దాడులు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వివిధ ప్రాంతాలకు ప్రాంతాలకు చెందిన అధికారులు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మద్దతుదారులకు చెందిన ఫ్యాక్టరీలపై దాడులు నిర్వహిస్తున్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి అక్కడికి చేరుకుని తనిఖీ చేస్తున్న అధికారులను నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎందుకు దాడులు నిర్వహిస్తున్నారని అడిగారు. దాడుల్లో ప్రైవేటు వ్యక్తులను ఎందుకు అనుమతించారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన మద్దతు దారుల ఫ్యాక్టరీలపైన మాత్రమే దాడులు నిర్వహించడాన్ని ఆక్షేపించారు. రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే భాగంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారని, ఇలాంటి పరిణామాలు సబబు కాదని గట్టిగా హెచ్చరించారు. దీంతో అధికారుల వెంట వచ్చిన వైసీపీ గుండాలు.. ఎమ్మెల్యే ఏలూరిపై దాడికి యత్నించారు. దీంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే ఏలూరి అభిమానులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని, అధికారులను, వైసీపీ రౌడీ మూకల తీరుపై గట్టిగా తిరగబడ్డారు. మైనింగ్ అధికారుల వెంట ప్రైవేట్ వ్యక్తులు రావడం ఏమిటని నిలదీశారు. ఆధికారలు వాహనాల్లో కర్రలు, కారప్పొడి తీసుకురావడం ఏమిటని నిలదీశారు. దీంతో వైసీపీ గూండాలు పరారయ్యారు.

### అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలతో మైనింగ్ అధికారులు మార్టూరులోని తెదేపా నేతలకు చెందిన పలు గ్రానైట్ పరిశ్రమలతోపాటు తనిఖీలు చేపట్టారని, జగన్ ప్రభుత్వ కక్షసాధింపులకు ఇది నిదర్శనమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఇతరజిల్లాల అధికారులు సోదాలకు ఎలా వస్తారని ప్రశ్నించారు. టీడీపీ సానుభూతి పరుల ఫ్యాక్టరీల్లోనే ఈ సోదాలు నిర్వహిస్తు న్నారని, ఈ ప్రాంతంలో ఉన్న మిగిలిన గ్రానైట్ పరిశ్రమల్లో ఎందుకు తనిఖీలు నిర్వహించలేదని ప్రశ్నించారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలన్నారు. అధికారులు తీరు సరిగా లేదన్నారు. వైకాపా ప్రభుత్వం కక్షసాధింపులో భాగంగా ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని ఏలూరి అసహనం వ్యక్తం చేశారు.

## ప్రైవేటు మాఫియాను నడుపుతున్న వెంకటరెడ్డి

రౌడీ మూకలతో వచ్చిన మైనింగ్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని అరాచకపాలనకు ఈ సంఘటన ప్రత్యక్ష నిదర్శనమన్నారు. గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి గత 5 ఏళ్లుగా ప్రైవేటు మాఫియాను నడుపుతున్నారనారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వానికి సమాంతరంగా ప్రైవేటుసైన్యంతో వ్యవస్థలను నడుపుతున్నారని మండి పడ్డారు. నష్టాల్లో కూరుకుపోయిన పారిశ్రామిక రంగాన్ని మరింత అప్పుల్లోకి ఈ ప్రభుత్వం నెట్టిందన్నారు. వేలాది మంది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్న గ్రానైట్ పరిశ్రమపై బెదిరింపులకు పాల్పడుతూ వసూళ్ల పర్వానికి తెరలేపి అధికారపార్టీ నాయకులు అందినకాడికి దోచుకుంటున్నారన్నారు. ఇతర జిల్లాలకు చెందిన గ్రానైట్ అధికారులతో విజిలెన్సు బృందాలను నియమించి, ప్రైవేటు వ్యక్తులతో కలిసి తనిఖీలు నిర్వహిస్తూ తెలుగుదేశంపార్టీ సానుభూతిపరుల పరిశ్రమలను కుట్రపూరితంగా దెబ్బతిస్తున్నారని మండిపడ్డారు. మార్టూరు ప్రాంతంలో పందిళ్లపల్లి నుంచి ప్రైవేటు సైన్యంతో చెక్ పోస్టులు ఏర్పాటుచేసి నిత్యం కప్పం వసూలు చేస్తున్నా అడిగేవారు, పట్టించుకునే వారు లేరన్నారు. మద్యం మత్తులో ఉన్న ప్రైవేటు సైన్యాన్ని తీసుకొచ్చి మైనింగ్ ఏడీ దాడులకు పురిగొల్పడాన్ని కఠినంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. పై అధికారులు చెప్పారని వేధింపులకు గురి చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నలకు అధికారులు నోరు మెదపలేదు.ఇలాంటి చర్యలు ఆపకపోతే న్యాయస్థానంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఏలూరి హెచ్చరించారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి టీడీపీ నేతల నివాళి



అమరావతి: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు టీడీపీ నేతలు నివాళులర్పించారు.మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నేతలు నివాళి అర్పించారు.తెల్లదొరలపై అవిశ్రాంతంగా పోరాడి శాంతిమార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని ఈసందర్భంగా కొనియాడారు. గాంధీ చూపిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. కానీ ప్రస్తుతం జగన్ పాలనలో స్వేచ్ఛగా నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందన్నారు. గాంధీ సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, టీడీపీ నేతలు దారపనేని నరేంద్ర బాబు, ఏవి రమణ, పరుచూరి కృష్ణ, ఈట స్వామిదాస్, హసన్ భాష, కోడూరి అఖిల్, వెంకటప్ప, దేవినేని శంకర్‌నాయుడు, కస్మర్తి హనుమంత రావు, బొక్క నాగరాజు, బేతపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జునుడు అంటే నీలాగా రాక్షసుడేమో అనుకున్నావా



### జగన్‌ను ఎద్దేవా చేసిన గంటా

విశాఖపట్నం: అర్జునుడు అంటేనీలాగా రాక్షసుడు అనుకున్నావా జగన్ అని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఇటీవల భీమిలిలో వైసీపీ నిర్వహించిన సిద్ధం సభలో సీఎం జగన్ మాట్లాడుతూ...పద్మవ్యూహంలోకి దూకడానికి నేను అభిమన్యుడ్నికాదు...ఇక్కడ ఉన్నది అర్జు నుడు అంటూ వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వ్యంగ్యంగా స్పందించారు. నీకున్న అజ్ఞానానికి పురాణ పురుషుల గురించి మాట్లాడడం ఎందుకులే జగన్ అంటూ ఎత్తిపొడిచారు. "అర్జునుడు అంటే నీలాగా రాక్షసుడేమో అనుకుంటున్నట్టున్నావు! కాదు కాదు... ఆయన ధర్మం వైపు నిలబడి యుద్ధం చేసినవాడు... ధర్మాన్ని గెలిపించిన వాడు" అంటూ గంటా శ్రీనివాస రావు ట్వీట్‌చేశారు. అంతే కాదు, వైసీపీ పాలన తీరు ఇలా ఉంది అంటూ సీఎం జగన్‌ను విమర్శిస్తూ ఓవీడియోను కూడా పంచుకున్నారు.

## యానిమేటర్ల డిమాండ్లు న్యాయబద్ధమే

### చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం: వర్ల



విజయవాడ: వెలుగు యానిమేటర్ల డిమాండ్లు న్యాయబద్ధమైనవేనని టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలుగు వీఓఏ (యానిమేటర్స్)లు విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహిస్తున్న ధర్నాలో తెలుగుదేశం పార్టీతరపున మంగళవారం వర్ల రామయ్య పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈసందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ వీఓఏ కోర్కెలన్నీ సమంజసమైనవేనన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మూడేళ్ల కాలపరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చారు.వీఓఏలపై ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు, అక్రమ తొలగింపులు లేకుండా చూస్తామన్నారు. మిగతా సమస్యలు పార్టీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్లి సానుకూలంగా స్పందించేవిధంగా ఆయనను అభ్యర్థిస్తామన్నారు. డ్వాక్రా గ్రూపుల సృష్టికర్త చంద్రబాబునాయుడేనని,మీరంతా ఆయన మానస పుత్రికలని తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి అసత్యపు మాటలు, అసాధ్యపు వాగ్దానాలను నమ్మిపాడి గేదె లాంటి చంద్రబాబుగారి(తెలుగుదేశంపార్టీ)ని వదలి ఎగిరెగిరి తన్నే దున్నపోతు(జగన్)ను తెచ్చుకున్నారని వర్ల అన్నారు.గతంలో చేసిన తప్పు మరోసారి చేయొద్దని, రాష్ట్రమంతా చంద్రబాబుపాలన రావాలని కోరుకుంటున్నారని, మీరంతా ఆయన మానసపుత్రికలుగా ఆయనకు మద్దతివ్వాలని, జగన్ అరాచక పాలనకు స్వస్తిపలకాలని పిలుపు ఇచ్చారు.



## కృష్ణానదిని మింగేస్తున్న...

# ఖతర్నాక్ శాండ్ శంకర్

- ప్రతిరోజూ 500 లారీల ఇసుక పొరుగు రాష్ట్రానికి తరలింపు
- శాండ్ శంకర్ పోగేసిన పాపపు సొమ్ము రూ.2500 కోట్లు
- విభాగాల వారీగా వసూళ్లకు కొడుకు నేతృత్వంలో బ్రోకర్లు
- 400 ఎకరాల అటవీభూములను మింగేసిన అనకొండ
- బ్యాంకు తనఖాలో ఉన్న భూములను అమ్మేసిన ఘనుడు
- పెదకూరపాడులో ఏ పనికావాలన్నా ఎస్-ట్యాక్స్ కట్టాల్సిందే
- అక్రమాలను ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులతో వేధింపులు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గానికో సామంతరాజును ఏర్పాటుచేసుకొని రాష్ట్రంలో విలువైన భూములు, సహజవనరులను అడ్డంగా దోచేస్తుంటే, తాడేపల్లి ప్యాలెస్ నిర్ణయించిన కప్పాన్ని ఠంచనుగా చెల్లిస్తూ దేవతల రాజధాని అమరావతిని మాఫియాల రాజ్యంగా మార్చేశాడు పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరి శంకర్రావు అలియాస్ శాండ్ శంకర్. పెదపరిమి అనే కుగ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన శంకర్రావు... 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక వందలకోట్లరూపాయలు పాపపు సొమ్ము పోగేసి అవినీతి అనకొండలా మారారు. తమ అడ్డగోలు దోపిడీని ప్రశ్నించే వారిపై పోలీసులతో తప్పుడు కేసులు బనాయించడం గొంతునొక్కేయడం ఇసుక శంకర్‌కు వెన్నతో పెట్టిన విద్య. నిబంధనలు తోసిరాజని కృష్ణానది ఇసుకను ఇష్టారాజ్యంగా మింగేయడమేగాక ప్రకృతి సంపద, విలువైన భూములను కొల్లగొడుతున్న ఎమ్మెల్యే శాండ్ శంకర్ అవినీతి లీలలు చైతన్యరథం పాఠకుల కోసం...

### ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెప్పిందే చట్టం!

ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుంచి దోచుకోవడమే పనిగా పెట్టుకున్న శంకర్రావు అవినీతికి అడ్డూఅదుపు లేదు. ఇసుక, మట్టి ద్వారా ఆకాశమేహద్దుగా అవినీతికి తెరలేపి వందలకోట్లు పోగేశాడు. ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకుని ఒకవైపు రియల్ఎస్టేట్, మరోవైపు అక్రమ మైనింగ్ చేస్తూ అయిదేళ్లలో రూ.2,500కోట్ల సొమ్మును వెనకేశాడు. పెదకూరపాడు నియోజకవర్గంలో శంకర్రావు అండ్ కో చెప్పిందే చట్టంగా అరాచక విధానాలకు తెరలేపారు. నియోజకవర్గ పరిధిలో పదవులు, కాంట్రాక్టులు, ఇసుక రీచ్‌లు.. ఏవైనా సరే శంకర్రావు చెప్పిన వారికే దక్కాల్సిందే. వీటితోపాటు గుట్కా వ్యాపారం, పేకాట క్లబ్‌లు, కల్తీసారా యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు ఆవైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. పెదకూరపాడును ఒక చంబల్ లోయగా మార్చాడు. ఒకవైపు కొండలు, గుట్టలు ఆక్రమిస్తూ.. మరోవైపు ఇసుక దోపిడీని మూడు ట్రక్కులు, ఆరు లారీల్లా రాత్రింబవళ్లు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. కృష్ణానదిలో తట్ట ఇసుకైనా, చెరువులో ట్రాక్టర్ మట్టి అయినా శంకర్రావుకు తెలియకుండా బయటకు వెళ్లడానికి వీల్లేదు. ఒకవేళ ఎవరైనా తీసుకెళ్లే సాహసం చేస్తే వారిపై క్షణాల్లో తప్పుడు కేసులు నమోదై కటకటాలు లెక్కపెట్టాల్సిందే.

### అడగడుగునా ఇసుక కొండలే

కృష్ణాతీరంలో ఇసుక అక్రమ తవ్వకాలకు ఇక్కడ కొండల్లా కనిపించే ఇసుక నిల్వలే నిదర్శనం. పెదకూరపాడు యథేచ్ఛగా నది నుంచి ఇసుకను సుదూర ప్రాంతాలకు తరలిస్తూ భారీగా అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఇసుక మాఫియాకు సాక్షాత్తు ఎమ్మెల్యేనే నేతృత్వం వహిస్తుండటంతో అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తోడేస్తుండడంతో తీరప్రాంతంలో భూగర్భ జలాలు రోజురోజుకూ పడిపోతున్నాయి. ఇప్పటికే బోర్లలో నీటిమట్టం గణనీయంగా తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2019 నుంచి ఇటీవల వరకు నియోజకవర్గంలోని ఇసుక రీచ్‌లను పైకి ఎపిఎండిసి, జేపీ వెంచర్స్ నిర్వహించినా ఇసుక రీచ్‌లలో ఉండే వసూళ్లు చేసేదంతా ఎమ్మెల్యే మనుషులే. విచ్చలవిడిగా తవ్వకాలు జరపడం ద్వారా సంపాదించిన మొత్తంలో వాటాలను తాడేపల్లి ప్యాలెస్‌కు మోయడంలో కీలకపాత్ర శంకర్రావుదే. వారానికి ఒకసారి లెక్కలు చూసి శంకర్రావుకు సూట్‌కేసులు అప్పగిస్తే అయన నెలకోసారి ఆ మొత్తాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిస్తుంటారు.

### ఏ పనికావాలన్నా ఎస్-టాక్స్ కట్టాల్సిందే!

నియోజకవర్గంలో శంకర్రావు అనే అవినీతి వైరస్ గ్రామగ్రామానికి విస్తరించింది. పెదకూరపాడు పరిధిలో ఏ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన కాంట్రాక్టర్ అయినా ముందుగా ఎమ్మెల్యే శంకర్రావుకు కప్పం కట్టాకే పనులు ప్రారంభించాలి. శంకర్ గ్యాంగ్ నియోజకవర్గంలో ఇసుక, మట్టి, కొండలు, గుట్టలతోపాటు రేషన్ షాపుల్లో బియ్యం కూడా మిగలనీయడం లేదు. ప్రభుత్వ స్థలాలను చెరువులుగా మార్చడం, అటవీ భూమిని మాయం చేయడం, కొండల్ని సైతం మింగేయడంలో శంకర్ గ్యాంగ్ సిద్ధహస్తులు. తమ అనుచరులతో అందినకాడికి కమిషన్లు దండుకోవడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడాన్ని శాండ్ శంకర్ అలవాటుగా మార్చుకున్నారు. నియోజకవర్గాన్ని కేకు ముక్కలమాదిరి చేసి ఒక్కో అనుచరుడికి ఒక్కో విభాగం అప్పజెప్పారు. ఈ వ్యవహారాలన్నీ దగ్గరుండి చూసుకునే బాధ్యతను తన పుత్రరత్నం కళ్యాణ చక్రవర్తికి అప్పగించారు. ఇతనే దగ్గరుండి నియోజకవర్గంలోని ఎస్-ట్యాక్స్ వసూలు లెక్కలు చూస్తారు. ఈ లెక్కల్లో ఏమైనా తేడాలు వస్తే శంకర్రావు ఆగ్రహానికి గురి కావాల్సిందే. తన అక్రమాలను ప్రశ్నించినందుకు ఇటీవలకొందరు వైసిపి వారిని కూడా పార్టీ నుంచి బహిష్కరించి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. నియోజకవర్గంలో వసూళ్లకోసం నియమితులైన శంకర్రావు గ్యాంగ్ వివరాలిలా ఉన్నాయి.

**1.కృష్ణారెడ్డి:** నియోజకవర్గంలో అధికారులను బెదిరించడం, ఇసుక, మట్టి వంటి కార్యకలాపాలను దగ్గరుండి చూసేది ఇతనే. సాయంత్రంకల్లా సూట్‌కేసులు పుత్రరత్నానికి అప్పగించే బాధ్యతలు నిర్వర్తిస్తారు.

**2.గంగాధరరెడ్డి:** ఇతను ఎమ్మెల్యే శంకరరావు పుత్రరత్నానికి ముఖ్య అనుచరుడు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ పోలీసులను సైతం బెదిరిస్తుంటారు. ఖాళీ భూములు కబ్జా చేయడం, సెటిల్మెంట్లు బాధ్యతలు నిర్వహిస్తుంటారు.

**3.రవిచౌదరి:** ఎమ్మెల్యే పుత్రరత్నానికి ఇతను కుడిభుజం లాంటి వాడు. ఇసుక, రేషన్, భూసెటిల్మెంట్లు చక్కబెడుతుంటారు. అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేసే కోడిగుడ్లు, ఇతర వస్తువుల్లో కూడా జె-ట్యాక్స్ వసూలు చేసేది ఇతనే.

### చెప్పిన పనులు చేసేవారికే పోస్టింగులు

కోట్లాది రూపాయలు ఆదాయం చూపించే ఇసుక రీచ్‌లు ఒకవైపు... రాజధాని అనుకుని కోట్ల రూపాయల విలువ చేసే భూములు మరోవైపు... దీనికితోడు ఇక్కడ ఎమ్మార్వో, పోలీసు పోస్టింగ్‌లకు ఏరియాకో రేటు నిర్ణయించారు. ఎమ్మార్వో పోస్టింగ్‌కు రేటుతోపాటు తాము చెప్పింది మారుమాట్లాడకుండా చేయాలని కండీషన్ పెట్టారు. తమ పరిధో ఏ అధికారి వచ్చినా ఎమ్మెల్యే చెప్పింది చేసి, ఇచ్చింది పుచ్చుకోవాల్సిందే. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అయితే ప్రత్యేకంగా మనుషులను పెట్టి మరీ పనులు చక్కబెట్టుకుంటున్నారు. ఖాళీ స్థలాలకు పట్టాలు సృష్టించి సొంతం చేసుకోవడం, అసైన్డ్ భూములు సైతం పేర్లు మార్చి అన్యాక్రాంతం చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు చోటుచేసుకున్నాయి. అంతులేని భూదందాలకు పెదకూరపాడు కేంద్ర బిందువుగా మారింది. ఈ వ్యవహారం మొత్తాన్ని ఎమ్మెల్యే అనుచరులు కృష్ణారెడ్డి దగ్గరుండి చూసుకుంటారు. పోరంబోకు భూములనే కాదు, పంట కాలువలను సైతం శంకర్రావు అనుచరులు మింగేశారు. బెదిరింపులకు, ముడుపులకు తలొగ్గి వైసీపీ నేతలు సూచించిన పేర్ల మీద అఘమేఘాల మీద రిజిస్ట్రేషన్లు జరిగిపోతుంటాయి. శంకర్రావు అండ్ కో ఆగడాలు భరించలేక అయిదేళ్లలో 18 మంది ఎమ్మార్వోలు బదిలీ పెట్టుకుని వెళ్లిపోయారు.

### రోడ్డువేయాలంటే కప్పం కట్టాల్సిందే!

నియోజకవర్గంలో ఏ మూలనైనా సరే రోడ్డు వదాలంటే ముందుగా ఎమ్మెల్యే పుత్రరత్నం కళ్యాణ చక్రవర్తిని ప్రసన్నం చేసుకోవాలి. లేకపోతే అంగుళం కూడా పనులు ముందుకు సాగవు. కోసూరు పాలిటెక్నికల్ కాలేజీ వద్ద చేపట్టిన రోడ్డులో అక్షరాలా రూ.50 లక్షలు ఎమ్మెల్యే కుమారుడు కళ్యాణ చక్రవర్తి వసూలు చేశాడని సొంత పార్టీ నేతలే బహిరంగంగా విమర్శించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కోసూరు నుండి దొడ్లేరు వరకు వేస్తున్న రోడ్డును సైతం వదల్లేదు. నాబార్డు నిధులతో చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణంలో అవకతవకలకు పాల్పడి సుమారు రూ.50 కోట్లు అవినీతికి పాల్పడ్డారు. రోడ్డు నిర్మాణ నాణ్యతను పరిశీలించడానికి వచ్చిన అధికారులను సైతం శంకర్రావు అండ్ కో మేనేజ్ చేసింది.

### అటవీ భూములను మింగేసిన ఘనుడు

రియల్ ఎస్టేట్ నుంచి రాజకీయాల్లో వచ్చిన శంకర్రావు ఆ వైరస్‌ను నియోజకవర్గం అంతటా అంటించాడు. ఏ ఖాళీ జాగా కనిపించినా తన అనుచరులను పంపించి రాత్రికి రాత్రి రికార్డులు సృష్టించి చేజిక్కించుకుంటున్నాడు. అచ్చంపేట మండలంలో ప్రసిద్ధిగాంచిన అడవులను సైతం ఆక్రమించారు. 400 ఎకరాల అటవీ భూమిని శంకర్రావు అనుచరులు ఆధీనంలో ఉంది. దీనిపై స్థానిక ప్రజలు ఆందోళన చేసినాగానీ పట్టించుకోలేదు. వైకుంఠపురం నుంచి నకిరేకల్లు వరకు చేపట్టిన భూసేకరణలో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. అమరావతిలో 40 ఎకరాలు, క్రోసూరులో 27 ఎకరాలు, అచ్చంపేటలో 62 ఎకరాలు దొంగ పత్రాలతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ఆధీనంలోకి తీసుకున్నారు. శాండ్ శంకర్, ఆయన అనుచరులు సెంటు స్థలాల పేరుతో తక్కువ ధరకి రైతుల దగ్గర భూములు కొని ఎక్కువ ధరకి ప్రభుత్వానికి అమ్మేసారు. ఏకంగా బ్యాంక్ తనఖాలో ఉన్న భూమిని కూడా ప్రభుత్వానికి అమ్మిన ఘనుడు శ్యాండ్ శంకర్. దీనిపై సంబంధిత బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు సీబీఐకి ఫిర్యాదు చేసారు. వీళ్ల ధనదాహానికి ఇంఛార్జ్ తహసీల్దార్‌గా ఉన్న మహిళా అధికారి సస్పెండ్ అయ్యారు.

### ఖాళీస్థలాలపై కన్నుపడితే కబ్జానే!

ఖాళీ స్థలాలు కబ్జా చేస్తూ ఊరికో బకాసురుడిని శంకర్రావు పెంచి పోషిస్తున్నాడు. చిన్న పిల్లలు చాక్లెట్ చప్పరించిన తేలికగా వైసీపీ నేతలు ప్రజల భూములను మింగేస్తున్నారు. రహదారుల పక్కనుండే భూములను తక్కువ రేటుకు కొనుగోలు చేసి, వెంచర్లు వేసి అమ్మడం సర్వసాధారణం. పెదకూరపాడు నియోజకవర్గంలో రైతులను బెదిరించి తక్కువరేటుకు వారి వద్ద నుంచి భూములు సేకరించి ప్రభుత్వ నిధులతో వెంచర్లు వేసి అమ్మడం శంకర్రావు ప్రత్యేకత. ఎవరైనా తక్కువ రేటుకు భూమిని అమ్మబోమని చెబితే అంతుచూస్తామని బెదిరిస్తున్నారు. అధికార పార్టీ నేతలు వేసే ఏ లేఅవుట్‌కు నియోజకవర్గంలో అనుమతులు ఉండవు.

### కొండలను కూడా మింగిన అనకొండ

నియోజకవర్గంలో ప్రకృతిసిద్ధంగా ఏర్పడి రమణీయంగా ఉండే కొండలను సైతం శంకర్ గ్యాంగ్ వదల్లేదు. భారీ ప్రొక్లెయిన్లతో నియోజకవర్గంలోని కొండలన్నింటినీ మాయం చేశారు. వైకుంఠపురంలోని పవిత్రమైన కొండకు గుండు కొట్టించాడు శాండ్ శంకర్. ఈ కొండపై ఉన్న దేవాలయాన్ని టీటీడీలో కలపాలని టిడిపి ప్రభుత్వం ఆలోచిస్తే ఇప్పుడు ఏకంగా కొండనే మింగేస్తున్నాడు. కోసూరు మండలంలోని కొండలను అడ్డగోలుగా తవ్వేసి మాయం చేశారు. అమరావతిలో దేవాలయానికి అనుకుని ఉన్న కొండలను సైతం యథేచ్ఛగా తొలిచేస్తున్నారు. శ్యాండ్ శంకర్ క్రమం తప్పకుండా తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం కడుతుండటంతో ఈయన అడ్డగోలు దోపిడీని అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. శ్యాండ్ శంకర్ అడ్డగోలు ఇసుక దోపిడీని ప్రశ్నిస్తూ ఎన్‌జిటికి ఫిర్యాదుచేశాడని కంచేటి సాయి అనే కాపు నాయకుడిపై అక్రమ మద్యం కేసు బనాయించారు. తాజాగా క్రోసూరులో ఎమ్మెల్యే అక్రమాలపై ప్రెస్ మీట్ పెట్టేందుకు వెళుంటే పోలీసులతో అడ్డగించారు. పనితీరు సరిగా లేదంటూ బిసి, ఎస్సీ ఎమ్మెల్యేలను బలిపశువులను చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి శంకర్రావు లాంటి వాడిని మార్చేసే దమ్ములేదు. ప్రజలు చైతన్యవంతులై తిరగబడితే తప్ప నియోజకవర్గంలో అరాచకాలు ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఇటువంటి దోపిడీదారులను సరైన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది.

### శాండ్ శంకర్ దెబ్బకు కృష్ణమ్మ విలవిల

రాష్ట్రంలో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధి కల్పిస్తున్న ప్రకృతి సంపద ఇసుకను నిబంధనలను తోసిరాజని యథేచ్ఛగా తవ్వేస్తూ ఇసుకాసురుడు అవతారమెత్తారు ఎమ్మెల్యే శంకర్రావు. ఈయన దెబ్బకు కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో వందలకోట్ల ఇసుకతోపాటు అమాయకుల ప్రాణాలు కూడా అనంతవాయువుల్లో కలిసి పోతున్నాయి. అయిదేళ్లలో నియోజకవర్గంలో ఇసుక లారీల కింద పడి 60మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు నదీతీర ప్రాంతాల్లో మైనింగ్ కోసం తీసిన గుంతల కారణంగా మరో 23 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారంటే ఏవిధంగా ఇసుక దోపిడీ జరుగుతుందో అర్థంచేసుకోవచ్చు. నియోజకవర్గంలోని కోసూ రు, ధరణికోట, అమరావతి, వైకుంఠపురం వంటి గ్రామాల్లో రీచ్ లనుంచి పెద్దఎత్తున ఇసుక తవ్వకాలు జరుపుతూ అక్రమంగా పొరుగు రాష్ట్రాలకు తరలించేస్తున్నారు. అమరావతి సమీపం లోని రీచ్ నుంచి నందిగామ డివిజన్ మీదుగా సరిహద్దుల మీదుగా రోజుకు 500 లారీల ఇసుక హైదరాబాద్ తరలిపోతోంది.



# వ్యవస్థలను ప్రలోభ పెట్టొద్దు?

తన అవినీతి సొమ్ముతో అన్ని వ్యవస్థలను అంగట్లో సరుకులా కొనుగోలు చేయవచ్చుననే ధీమాతో జగన్ రెడ్డి ఉన్నారు. కేవలం వ్యవస్థలను మేనేజ్ చేయడానికి కొంతమంది సలహాదారులను పెట్టుకున్నారు. అక్రమాస్తుల కేసులో శిక్ష తప్పదని భావించిన జగన్ రెడ్డి.. న్యాయవ్యవస్థను కూడా మేనేజ్ చేయాలని కుట్రలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీ హైకోర్టులో కీలక న్యాయమూర్తికి తన బినామీలైన టీటీడీ ఈవో ధర్మారెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను వినియోగించారు. సదరు జడ్జికి రూ. 2 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన బంగారు రిస్ట్ వాచ్ ను ఎరవేశారు. జడ్జి విసిరికొట్టడంతో వారి పన్నాగం పారలేదు. సదరు జడ్జి ఈ ఉదంతాన్ని సుప్రీంకోర్టుకు తెలియజేశారు. జగన్ రెడ్డిపై ఉన్న సీబీఐ, ఈడీ కేసులు, వివేకానంద రెడ్డి హత్య కేసుల నుంచి బయటపడటానికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ను, సీబీఐ డైరెక్టర్ ను ప్రసన్నం చేసుకోవడానికి అత్యంత పవిత్రమైన టీటీడీ బోర్డును స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెడుతున్నారు. తిరుపతి ప్రసాదాలు, శేషవస్త్రాలను వ్యవస్థల్లో కీలకమైన వ్యక్తులకు ఎరగా వేస్తున్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎన్వీ రమణను అడ్డుకునేందుకు సాక్షాత్తూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏకంగా అజయ్ కల్లం రెడ్డితో లేఖ రాయించారు. సీఐడీతో రమణ కుటుంబసభ్యులపై అక్రమ పెట్టించి వేధింపులకు గురిచేశారు. ముఖ్యమంత్రి పరోక్షంగా ఎన్వీ రమణపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. దేశంలో న్యాయవ్యవస్థపై ప్రజల్లో ప్రగాఢమైన నమ్మకం, విశ్వాసం ఉన్నాయి. న్యాయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసే రీతిలో జగన్ రెడ్డి వ్యవహరించారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా సహాయ సహకారాలు అందజేసింది.

వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు, మైనింగ్ డాన్ గాలి జనార్ధన్ రెడ్డి బెయిల్ కోసం సీబీఐ కోర్టు జడ్జి పట్టాభి రామారావుకి లంచాలు ఇస్తూ పట్టుపడి అప్రతిష్ట పాలయ్యారు. అడ్డదారుల్లో బెయిల్ ఇప్పించుకుని సిబిఐ న్యాయమూర్తి పట్టాభి రామారావు, శ్రీకాకుళం జిల్లా మూడవ అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ప్రభాకర్ రావుల ఆత్మహత్యకు కారకులయ్యారు. తన అన్న బాటలోనే జగన్ రెడ్డి పయనిస్తున్నారు. తన తప్పుడు పనులన్నింటికి టీటీడీ ఈవో ధర్మారెడ్డిని జగన్ రెడ్డి వినియోగిస్తున్నారు. అందుకే అతనికి అర్హత లేకపోయినా సీనియర్ ఐఏఎస్ పోస్టులో నియమించాడు. వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణం రాజు వ్యవహారంలో మిలటరీ ఆసుపత్రిని మేనేజ్ చేయాలని ఆయన చూశారు. వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టించేందుకు ధర్మారెడ్డి ప్రయత్నించారు. దీనిపై వివేకా కుమార్తె సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలమే నిదర్శనం. కేంద్ర హోంశాఖ కార్యదర్శితో సునీతకు ధర్మారెడ్డి మీటింగ్ ఏర్పాటు చేశారు.



మన్నవ సుబ్బారావు

వివేకానందరెడ్డి దారుణ హత్య కేసులో వాస్తవాలను వెలికి తీస్తున్న సీబీఐ అధికారులపై రాష్ట్ర పోలీసులతో కేసులు నమోదు చేయించారు. విచారణను తప్పుదోవ పట్టించి నిందితులను ఒకవైపున కాపాడుతూ, మరోవైపు సొంత పత్రికలో సీబీఐపైనా, వివేకా కుంటుంబంపైనా విష ప్రచారం చేశారు. న్యాయస్థానాల పర్యవేక్షణలో జరుగుతున్న సీబీఐ విచారణపై సైతం జగన్‌రెడ్డి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసింది. వివేకానందరెడ్డి హత్యకేసును దర్యాప్తు చేస్తున్న ఏఎస్పీ స్థాయి అధికారి రామ్ సింగ్ పై హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉదయ్ కుమార్ రెడ్డితో కేసు పెట్టించారు. గతంలోనూ శివశంకర్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేసినప్పుడు అవినాష్ రెడ్డి సీబీఐని బెదిరించేలా పులివెందుల కోర్టు ప్రాంగణంలో హల్ చల్ చేశారు. వీలైతే లొంగదీసుకోవడం లేదంటే బెదిరించడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిది.

వైసీపీలోని ఆకు రౌడీల నుంచి ఆర్థిక నేరగాళ్ల వరకు న్యాయ వ్యవస్థపై దాడి చేయడమే విధానంగా పెట్టుకున్నారు. తమ అక్రమాలకు, అరాచకాలకు సహకరించని న్యాయవ్యవస్థపై సోషల్ మీడియా వేదికగా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. వైసీపీ నేతల అనైతిక చర్యలకు సహకరించకపోతే న్యాయ వ్యవస్థనే ధ్వంసం చేస్తాం అనేలా వ్యవహరిస్తున్నారు. తప్పులను ఎత్తిచూపే కోర్టులకు కులం ఆపాదించడం వైసీపీ నేతల దుర్మార్గపూరిత పాలనకు, అరాచక దుర్నీతికి నిలువుటద్దం. తీర్పులు ఇచ్చే న్యాయమూర్తులపై బురద జల్లుతూ అవినీతి మరకలంటిస్తు న్నారు. రాజధాని అమరావతి అంశంలో తీర్పు లిచ్చిన హైకోర్టు జడ్జిలపై వ్యక్తిగత దూషణలకు పాల్ప డ్డారు. దీనిని హైకోర్టు సీరియస్‌గా తీసుకుని సీఐడీకి అప్పగించి కేసులు నమోదుచే యించారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ న్యాయ మూర్తులను అత్యంత దారుణంగా అవమానించారు. హైకోర్టులో వచ్చే తీర్పులు అరగంట ముందే చంద్రబాబుకు తెలుస్తున్నాయని నిరాధార ఆరోపణలు చేశారు. డా.సుధాకర్ కేసును సిబిఐకి అప్పగించిన నేపథ్యంలో.. వైసీపీ నేత ఆమంచి కృష్ణమోహన్ అది ఒక పెట్టీ కేసంటూ దానిని సిబిఐకి అప్పగించడం దుర్మార్గం అంటూ వ్యాఖ్యానించాడు. రాజధాని అమరావతి అంశంలో సుప్రీం కోర్టులో ఉండగా ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విశాఖ రాజధాని అంటూ వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తులపై అత్యంత దారుణంగా వ్యాఖ్యలు చేసిన వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం అని బహిరంగంగా ఏ2 ప్రకటించారు.

కరోనా నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికలను వాయిదా వేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ను పలువిధాలుగా వేధించారు. స్థానిక సంస్థలను ఇష్టానుసారంగా కైవసం చేసుకోవడానికి నానా రభస చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతూ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు. ప్రజాస్వామ్య సంస్థ అయిన ఎన్నికల సంఘం ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఎన్నికలను వాయిదా వేస్తే హైకోర్టు జడ్జి స్థాయి వ్యక్తి అయిన ఎన్నికల కమిషనర్‌కు కులం ఆపాదించారు. తనకు అనుకూల నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి స్వయంగా ఎస్ఇసిపై తీవ్రంగా దాడి చేశారు. శాసనసభ స్పీకర్, వైసీపీ మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎస్ఇసిపై అవమానకర వ్యాఖ్యలు చేశారు. వెధవలకు పదవులు, గాడిదలకు కొమ్ములొచ్చినా ప్రమాదమేనని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఎన్నికల కమిషనర్ ను ఉద్దేశించి మాట్లాడారు. కుక్కను సింహాసనం పైన కూర్చోబెడితే దాని బుద్ధి పోనిచ్చుకోదంటూ వైసీపీ మాజీ మంత్రి కొడాలి నాని ఎన్నికల కమిషనర్ ను ఉద్దేశించి మాట్లాడారు. పాలక వైసీపీ ప్రభుత్వం నుండి తన ప్రాణాలకు ముప్పు ఉందని భయంతో ఎస్ఇసి భారత ప్రభుత్వ హోం కార్యదర్శికి, రాష్ట్ర గవర్నర్ కు లేఖ రాయాల్సి వచ్చింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-కె కింద ఏర్పాడిన రాజ్యాంగ సంస్థయైన ఎస్ఇసి అస్థిత్వంపైనే దెబ్బకొట్టాలని చూశారు.

పత్రికలు, మీడియాలపై ఉక్కు పాదం మోపేందుకు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జీవో నెం.938 తీసుకొచ్చారు. తండ్రి వారసత్వానికి కొనసాగింపుగా జగన్మోహన్ రెడ్డి జీవో నెం. 2430 తీసుకొచ్చారు. ఈ రెండు జీవోల ప్రధాన ఉద్దేశం పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమే. తమకు వ్యతిరేకంగా ఉన్నారంటూ పలు టీవీ ఛానళ్లపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడింది. ఆ ఛానళ్ల ప్రసారాలు నిలిపేయాలంటూ ఎమ్.ఎస్.వోల మీద బలవంతంగా ఒత్తిడి తెచ్చారు. ట్రాయ్ నిబంధనల ప్రకారం ఫ్రీ ఛానళ్లను నిలిపివేసే అధికారం ఎవ్వరికి లేదు. అయినా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేసింది. ప్రసారాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం మొండి వైఖరిని వీడలేదు. ప్రశ్నిస్తున్న వారిపై అణచివేత చర్యలకు పాల్పడుతూ కేసులు పెట్టి, దాడులు చేస్తూ మీడియా ప్రతినిధుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి మూలమైన మూడు వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లకూడదు. ముఖ్యంగా న్యాయవ్యవస్థ విశ్వసనీయత అసలు ప్రశ్నార్థకం కాకూడదు. న్యాయవ్యవస్థలో పూర్తిపాత్ర న్యాయమూర్తులదే. వారిని కూడా ప్రలోభాలకు గురిచేస్తే ప్రజస్వామ్యం ఎలా మనుగడ కొనసాగిస్తుంది? ఇలా న్యాయవ్యవస్థలను ప్రాభావితం చేస్తూ, ప్రలోభపెట్టే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి వాళ్లను ఎన్నికల్లో గెలిపిస్తే రాజ్యాంగ సంక్షోభంలో పడి ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలిపోతుంది.

## ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను తెలియజేయండి

- ఎన్నికల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండాలి
- క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలు అందించే బాధ్యత తాము తీసుకుంటామని టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లకు దిశానిర్ధేశం చేశారు. మంగళవారం నియోజకవర్గంలో కస్టర్ల వారీ సమావేశాలు నిర్వహించిన ఆయన... చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. మహాశక్తి, యువగళం నిధి, అన్నదాత సుఖీభవ, ఇంటింటికీ నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఏర్పడిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని అన్నారు. వైసీపీకి ఇచ్చిన ఒక్కఛాన్స్ అయిపోయిందని, దోచుకోవడం... దాచుకోవడం తప్ప వైసీపీ సాధించింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడివాడలో మరోసారి వైసీపీ కవ్వింపు చర్యలు

- టీడీపీ- జనసేన ఫ్లెక్సీల తొలగింపునకు మున్సిపల్ సిబ్బంది యత్నం
- అడ్డుకున్న రెండు పార్టీల నేతలు, పోలీసులతో వాగ్వాదం

గుడివాడ (చైతన్యరథం): గుడివాడలో వైసీపీ నేతలు మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో టీడీపీ - జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు తొలగించేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది యత్నించారు. విషయం తెలుసుకున్న టీడీపీ - జనసేన నేతలు, కార్యకర్తలు స్థానిక రాజబాపయ్య చౌక్ వద్ద ఫ్లెక్సీలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బందిని అడ్డుకున్నారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయానికి బయలుదేరారు. ఈ క్రమంలో టీడీపీ - జనసేన నేతల్ని నెహ్రూ సెంటర్ వద్ద డీఎస్పీ శ్రీకాంత్ అడ్డుకోవడంతో... పోలీసులు- టీడీపీ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పట్టణంలో వైసీపీకి చెందిన ఫ్లెక్సీలు పెద్దఎత్తున ఏర్పాటు చేసినా కనీసం పట్టించుకోని మున్సిపల్ అధికారులు... టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించడం దుర్మార్గమన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వెనిగండ్ల రాము మాట్లాడుతూ... వైసీపీ వాళ్లు సిద్ధం అంటే తాము ప్రతిగా మేము సై అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని, వైసీపీ ఏర్పాటు చేసిన పోస్టర్లకు లేని ఇబ్బంది మా పోస్టర్లకు మాత్రమే వచ్చిందా అని ప్రశ్నించారు. కొంతమంది అధికారులు సైతం ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని, ముందు వైసీపీ పోస్టర్లు తొలగించి... ఆ తర్వాత టీడీపీ పోస్టర్లను తొలగించాలన్నారు. ఎన్నికలను ఎదుర్కొనే దమ్ములేని ఎమ్మెల్యే కొడాలి నాని, దొడ్డి దారిన రాజకీయాలు చేస్తున్నాడని, ప్రతిసారి కవ్వింపు చర్యలకు దిగి టీడీపీ సహనాన్ని పరీక్షిస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చే ఎన్నికల్లో అది స్పష్టంగా కనిపించబోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని వెనిగండ్ల రాము హెచ్చరించారు.

### అధికారం శాశత్వం కాదు: మాజీ ఎమ్మెల్యే రావి

ఐదేళ్లుగా ప్రజాధానాన్ని దోచుకున్న జగన్ రెడ్డి తన అవినీతి డబ్బుతో రాష్ట్ర వ్యాప్తంగా సిద్ధం అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే... అందులో అధికారులకు ఎటువంటి తప్పు కనబడలేదని, తెలుగుదేశం - జనసేన





పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాత్రం మున్సిపల్ అధికారులు తొలగించడం దుర్మార్గమన్నారు. సీఐ స్థాయి అధికారి వచ్చి దగ్గరుండి తొలగించడం హేయమైన చర్య అని అన్నారు. అధికారులు సైతం రాజకీయ నాయకులకు వత్తాసు పలకడం బాధాకరమన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపెట్టుకునేందుకే కొడాలి నాని నిత్యం మాతో కయ్యానికి కూలు దువ్వుతున్నాడని... అధికారం ఎవరికి శాశత్వం కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.

**జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ..** తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చూసే వైసీపీ నేతలు భయపడుతున్నారని, ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో తమను ఎలా ఎదుర్కొంటారని ప్రశ్నించారు. అధికారి పార్టీ నేతల బెదిరింపులకు బయపడేది లేదని, తమ ఫ్లెక్సీలు తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

# సొంత ఇళ్లకు పోస్టర్లను వేసుకునేందుకు అనుమతివ్వాలి

**- ప్రభుత్వ స్థలంలో వేస్తే రుసుము చెల్లిస్తాం: పులివర్తి నాని**



తిరుపతి చైతన్యరథం : తిరుపతి రూరల్ మండలంలో టీడీపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సొంత స్థలాలలో, సొంత ఖర్చులతో పోస్టర్లను, బ్యానర్లను, స్టిక్కర్ల ను వారి ఇండ్లకు వేసుకోవటానికి అనుమతివ్వాలని ఎంపీడీవో రమేష్ బాబుకు మంగళవారం చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అన్ని పార్టీలకు సమన్యాయం కల్పించాలని కోరారు. అధికార పార్టీకి పంచాయితీ కార్యదర్శులు తొత్తులుగా వ్యవహరిస్తూ టిడిపి నాయకులు కార్యకర్తలు సొంత ఇండ్లపై స్వస్థలాలపై ఏర్పాటు చేసుకున్న బ్యానర్లు,స్టికర్లలు పోస్టర్లను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం రుసుం చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. టిడిపి నాయకులు కార్యకర్తలు తమ ఇండ్ల పై స్వస్థలాలపై పోస్టర్లు, బ్యానర్లు, స్టికర్లలు అతికించడానికి వెసులుబాటు కల్పించాలని కోరారు. ప్రభుత్వ స్థలాలలో ప్రజలకు ఎలాంటి అవరోధం లేకుండా ఏవైనా బ్యానర్లు గాని పోస్టర్లు కానీ వేస్తే దానికి అవసరమయ్యే రుసుము వసూలుకు నోటీసులు ఇవ్వాలన్నారు.వాటికి నిర్ణయించిన రుసుము చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఆ విధంగా కాకుండా అధికార పార్టీ ఒత్తిడిలకు తలొగ్గి, అత్యుత్సాహం ప్రదర్శిస్తే తాము కూడా ఆందోళనకు పూనుకుంటామన్నారు. రాజకీయ పార్టీలు తమకు నచ్చిన విధంగా ప్రచారం చేసుకుని అవకాశాన్ని ఎవరు అడ్డుకోవటానికి వీలు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,పార్టీ నాయకులు వేమూరు మధు, వైకుంఠ శ్రీధర్ నాయుడు,నాగూర్ శ్రీనివాసులు, బిరుదాల బాస్కర్ రెడ్డి, ఈశ్వరయ్య,గోపి,కాయం వెంకటేష్, తిరుచానూరు కిషోర్ రెడ్డి,మధు శేఖర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత మండలాన్ని బీడు పెట్టించిన ఘనత కాకాణిదే

**- భూ పంపిణీలో వేయి ఎకరాలు బినామీ పేర్లతో స్వాహా!**

**దేగపూడి గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీలో సోమిరెడ్డి**

సర్వేపల్లి (చైతన్యరథం): వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి తన సొంత మండలాన్ని మొదటి పంటకే నీళ్ళు ఇవ్వకుండా 12 వేల ఎకరాలను బీడు పెట్టించిన ఘనత మంత్రి కాకాణి గోవర్ధన్‌దేనని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని దేగపూడి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. మంత్రి కాకాణి కండలేరు ఎడమ కాలువ, సోమశిల దక్షిణా కాలువ కింద ఉన్న పంటలకు నీళ్లు ఇవ్వకుండా 12 వేల ఎకరాలకు సంబంధించిన రైతులకు సాగునీరు లేకుండా చేశారన్నారు. 530 ఎకరాలకు సాగునీరిచ్చే దేగపూడి ఎత్తిపోతల పునరుద్ధరణ పథకాన్ని 2018 సంవత్సరంలో తాను శంకుస్థాపన చేసి వర్క్ ఆర్డర్ ఇస్తే ఆపేసిన ఘనత నీది కాదా కాకాణి అని ప్రశ్నించారు. బండేపల్లి కాలువ అర్ధాంతరంగా ఆపేసిన ఘనత కూడా నీదే కదా కాకాణి... దేగపూడి – దుగ్గుంట ఒకటవ బ్రాంచ్ కెనాల్ కింద 1600 ఎకరాలు బీడు భూములుగా మారాయన్నారు. మొదటి పంటకే నీరు ఇవ్వకుండా రెండు సార్ల ఓట్లువేసి గెలిపించిన పాపానికి మండల రైతులను మంత్రి కాకాణి కన్నీరు పెట్టిస్తున్నావ్. సవిటి కాలువ పై తన తండ్రి విగ్రహాలను పెట్టుకోవడం, ఎత్తుగా సవిటి కాలువల నిర్మాణం, తన కంటే



వాటి శిలాఫలకాలు వేసుకోవడం తప్ప మంత్రి కాకాణి రైతులకు,ప్రజలకు పనికొచ్చే పని ఒకటి చేయలేదన్నారు. గ్రామ సభలు నిర్వహించకుండా అసైన్మెంట్ భూ పంపిణీలో భారీ భూ దోపిడీ చేస్తున్నారన్నారు. వెయ్యి ఎకరాల భూములను బినామీ పేర్లతో మంత్రి స్వాహా చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం తమ వద్ద ఉందన్నారు. కాకాణి గోవర్ధన్ అక్రమాలపై టీడీపీ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ ఎన్ని కుట్రలు చేసినా..

# ప్రజలు చంద్రబాబు వెంటే ఉంటారు

**- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లరావు సమక్షంలో టీడీపీలోకి చేరికలు**

చిలకలూరిపేట చైతన్యరథం: వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు భారీగా పెరిగాయి. తాజాగా చిలకలూరిపేటలోని 21వ వార్డుకు చెందిన కౌస్తుభ సోషల్ అండ్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోమాత నవీన్ నాయుడు, బత్తుల భాస్కర్, అన్నపరెడ్డి విమలతో పాటు మరికొందరు ప్రత్తిపాటి సమక్షంలో తెదేపాలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ అసమర్థ పాలన, చిలకలూరిపేటలో వైకాపా నాయకుల దోపిడీ విధానాలు నచ్చక వైకాపాను వీడి తెదేపాలో చేరినట్లు వారంతా చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ తరచూ చెప్పే పేదలపై ప్రేమంటే ఇదేనా అని ఎద్దేవా చేశారు. ఈ ధరలు ఛార్జీల భారం మోయలేక ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా... ఎప్పుడెప్పుడు ఈవీఎంల్లో బటన్ నొక్కి జగన్‌ను సాగనంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాల్ని ఎండగడుతూ ప్రశ్నిస్తున్నారు కాబట్టే విపక్షాలపై జగన్ కక్ష పెంచుకున్నారన్నారు. చంద్రబాబును నేరుగా ఎదుర్కోలేకే దొంగ కేసులు పెడుతున్న జగన్ అండ్ కో సుప్రీం తీర్పుతోనైనా జగన్ కళ్లు తెరుచుకోవాలని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు.



చంద్రబాబుపై ఇప్పటి వరకు జగన్ ప్రభుత్వ, ఏపీ సీఐడీ, పోలీసులు పెట్టిన అన్ని కేసుల్లో ఆలస్యం కావొచ్చు, కచ్చితంగా న్యాయమే గెలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సందట్లో సడేమియాగా కేసుల పేరిట జగన్ రూ.కోట్ల ప్రజధనం తనవారికి దోచిపెడుతున్నారని, ఈ విషయంపై కూడా తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పక విచారణ, చర్యలు ఉంటాయని తెలిపారు. ఇలా జగన్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నారు, ఉంటారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# టీడీపీలోకి కొనసాగుతున్న వలసల పరంపర

**- వైసీపీ నుంచి 30 కుటుంబాలు చేరికలు**

**- చేతి వృత్తిదారుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం: పరిటాల శ్రీరామ్**

రాప్తాడు చైతన్యరథం: ధర్మవరం పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పట్టణంలో గల పట్టుచీరల వర్క్ అసోసి యేషన్ సభ్యులు దాదాపు 30 కుటుంబాలు తెలుగు దేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పట్టు చీరల వర్క్స్ వృత్తిదారులు సమస్యలను వారు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టు చీరల వర్క్స్‌లో చాలీచాలని గిట్టుబాటు ధర లభిస్తుందని ఇతర రాష్ట్రాల నుంచి గత 20 సంవత్సరాలుగా ధర్మవరం పట్టణంలోనే వచ్చి స్థిరపడ్డామని కావున చేనేత కార్డులు ఇచ్చి మమ్మల్ని కూడా చేనేత పథకాలకు అర్హులుగా గుర్తించాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు అదేవిధంగా నేతన్న నేస్తం పథకం కొంతమందికే దక్కుతోందని మేము కూడా పట్టుచీరల ఉత్పత్తిలో తమ వంతు సహాయ సహకారాలతో నేసిన పట్టుచీరను చేతివృత్తి నైపుణ్యతతో మరింత అందంగా డిజైన్లు వేసి ధర్మవరం పట్టుచీరలకు మన దేశంతో పాటు విదేశాలలో కూడా ధర్మవరం పట్టుచీరకు ప్రత్యేక గుర్తింపు తెస్తున్నామని కావున మమ్మల్ని కూడా చేనేత వృత్తిదారులుగా గుర్తించాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ దృష్టికి పట్టు చీరల వర్క్స్ అసోసియేషన్ సభ్యులు తమ డిమాండ్లను తీసుకొచ్చారు ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి జీవిస్తున్నామని అనుకోని సంఘటన వల్ల కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అకాల మరణం చెందితే మరణించిన కుటుంబ సభ్యున్ని ఇక్కడి నుంచి మా స్వస్థలాలకు తీసుకువెళ్లాలంటే ట్రాన్స్‌పోర్ట్ చాలా భారంగా ఉందని కావున ఈ విషయంలో తమరు ప్రత్యేక దృష్టితో ఈ విషయాన్ని పరిగణించాలని పరిటాల శ్రీరామ్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టు చీరల వర్క్స్ అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఉన్నటు వంటి ప్రతి పట్టుచీర వర్క్స్ సభ్యునికి ప్రత్యేక చేనేత హ్యాండ్లూమ్ గుర్తింపు కార్డును ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి చేనేత పథకానికి అర్హులుగా గుర్తిస్తామని



అన్నారు అదేవిధంగా ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుతో పాటు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కూడా ప్రభుత్వమే కట్టించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటా మని పరిటాల శ్రీరామ్ పట్టుచీరల వర్క్స్ వృత్తిదారు లకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టు చీరల వృత్తిని నమ్ముకుని ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ స్థానికంగా స్థిరపడి ఉన్నటువంటి అన్ని రంగాల కార్మికులందరికీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు,ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇచ్చే విధంగా న్యాయం చేస్తామని అదేవిధంగా కుటుంబంలో ఎవరైనా మరణిస్తే పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మరణించిన వ్యక్తికి ప్రత్యేక వాహనం కేటాయించి వారి స్వస్థలాలకి తన సొంత ఖర్చుతో పంపిస్తానని ఈ సందర్భంగా పట్టు చీరల వర్క్స్ సభ్యులకు హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబము తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని, రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాబోతుందని అందరికీ తగిన న్యాయం చేసి గుర్తింపు ఇస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అన్నారు.

# సమైక్యాంధ్ర కేసుల్లో టీడీపీ నాయకులకు విముక్తి



- తీర్పు వెలువరించిన ఎంపీ, ఎమ్మెల్యేల కోర్టు
- గత కొన్ని రోజులుగా వాయిదాలకు టీడీపీ నేతలు
- ఆ రోజు సమైక్య రాష్ట్రం కోసం పోరాడామన్న నాయకులు
- కేసులో మాజీ మంత్రి పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు, బి కే పార్థసారథి సహా పలువురు కీలక నాయకులు

రాప్తాడు (చైతన్యరథం): సమైక్యాంధ్ర కోసం పోరాడి అనేక కేసులు ఎదుర్కొన్న టీడీపీ నేతలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో అప్పట్లో సమైక్యాంధ్ర కోసం టీడీపీ నేతలు చాలా పోరాటాలు చేశారు. నిరసనలు, ధర్నాలు, దిగ్బంధాలు నిర్వహించారు. ఇలాంటి అనేక అంశాల్లో పోరాడిన పలువురు టీడీపీ నాయకులపై అప్పట్లో కేసులు నమోదయ్యాయి. 2013లో అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. 147, 148, 336, 427, 506 r/w 14 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. మాజీ మంత్రులు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బుగ్గయ్య చౌదరి, టీవీ వెంకటరాముడు, తలారి ఆదినారాయణ, ప్రకాష్ నాయుడు, స్వామిదాస్ క్రిష్ణకుమార్, సరిపూటి రమణ, మణికంతబాబు, వెంకటప్ప, మరూర్ గోపాల్, సద్దల చెన్నప్ప, కూచి హరి, అశోక నగర్ నారాయణ స్వామి, గోనిపట్ల శీన, ఎల్లుట్ల వెంకటస్వామి, గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రస్తుతం వైసీపీ నాయకులు నదీం, మహాలక్ష్మీ శ్రీనివాస్, బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ పై కేసులు నమోదు చేశారు.

ఈకేసుకు సంబంధించిన విచారణ విజయవాడలోని ఎంపీ, ఎమ్మెల్యేల కోర్టులో సాగింది. చాలాసార్లు నేతలు వాయిదాలకు కూడా హాజరయ్యారు. చాలా రోజుల పాటు విచారణ అనంతరం.. కేసును కొట్టివేస్తున్నట్టు కోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై మాజీ మంత్రి పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు, బి కే పార్థసారథి ఇతర ముఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ రోజు మేము రాష్ట్రం ఐక్యంగా ఉండాలని పోరాడినట్టు వారు తెలిపారు. ఆ రోజు కేసులకు వెనుకాడకుండా ప్రజల పక్షాన రాష్ట్ర ఐక్యత కోసం అనేక కార్యక్రమాలు చేశామని.. అందులో భాగంగానే తమపై కేసులు నమోదయ్యాయని అన్నారు. కోర్టు ఈ కేసులు కొట్టివేయడం సంతోషంగా ఉందని వారు అన్నారు.

# టీటీడీ ఈవో ధర్మారెడ్డికి బదిలీ ఉండదా?

- కేంద్ర సర్వీసుల నుంచి డిప్యూటేషన్ పై వచ్చిన వ్యక్తికి అదనపు బాధ్యతలు కల్పించడమా?
- రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి సప్తగిరి ప్రసాద్ లేఖ

**చిత్తూరు (చైతన్యరథం):** పంచాయతీ కార్యదర్శుల నుంచి ప్రిన్సిపల్ సెక్రెటరీ వరుకు ప్రతి ఏడాది సాధారణ బదిలీలు ఉంటాయి కానీ టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో ధర్మారెడ్డి విషయంలో బదిలీలు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల్ని ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా టీటీడీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అడిషనల్ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలలో కొనసాగుతున్న ధర్మారెడ్డిని ఎందుకు బదిలీ చేయడం లేదని? ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఛీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో పంచాయతీ సెక్రెటరీ నుండి ప్రిన్సిపల్ సెక్రెటరీ వరకు బదిలీలు జరుగుతున్నా... ఒక్క ధర్మారెడ్డికి మాత్రమే బదిలీలు వర్తించవా? అని సూటీగా ప్రశ్నించారు. ఎన్నికల విధులకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినప్పటికీ కూడా ఒకే రాష్ట్రంలో ఒకే చోట నాలుగున్నర సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ధర్మారెడ్డిపైన రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమ ఎందుకో అర్థం కావడం లేదన్నారు. కేంద్ర సర్వేసుల నుంచి డిప్యూటేషన్‌పై తెచ్చుకున్న ధర్మారెడ్డిపై ఎందుకంత పక్షపాతం చూపిస్తున్నారో సీఎం జగన్ సమాధానం చెప్పాలన్నారు. పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, మేధావులు



అందుబాటులో ఉండగా కేవలం ఒక ధర్మారెడ్డిని మాత్రం బదిలీ చేయకుండా టీటీడీ ఈవోగా... అదనపు ఈవోగా బాధ్యతలు అప్పగించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ ఎస్పీని గానీ... ఏ కలెక్టర్ ను గానీ రెండు సంవత్సరాల కంటే ఎక్కువగా ఒకే చోట, ఒకే జిల్లాలో పనిచేయించిన దాఖలాలు లేవన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూధర్మిక క్షేత్రంలో టీటీడీ ఈవోగా ధర్మారెడ్డి కనీసం అర్హత లేకపోయినా నాలుగు సంవత్సరాలు ఎలా కొనసాగించగలుగుతున్నారని, జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. ఈవో ధర్మారెడ్డిపై ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు వస్తున్న తరుణంలో ప్రభుత్వం వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని ధర్మారెడ్డికి స్థానచలనం కల్పించాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# బడుగులను బకరాలను చేసిన జగన్

- బి.టి.నాయుడు ఆరోపణ

కర్నూలు (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాల వారిని ఎన్నికలకు ముందు నమ్మించి లబ్ధిపొందిన తర్వాత వారిని టార్గెట్‌గా పెట్టుకొని బకరాలను చేస్తున్నారనీ తెలుగుదేశంపార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బి.టి.నాయుడు ఆరోపించారు. వారు జిల్లా పార్టీ కార్యాలయంలో కోడుమూరు ఇన్చార్జ్ ఆకెపోగు ప్రభాకర్, లీగల్ సెల్ అధ్యక్షులు కె.యి. జగదీష్, టియన్టియుసి అశోక్ కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరామ్ గతంలో టీడీపీలో ఉన్నసమయంలో జడ్పిటిసి సభ్యునిగా మంచి పేరు గడించారు. ఎలాంటి ఆరోపణలు, అవినీతి అక్రమాలకు పాల్పడకుండా పనిచేశారు. అయితే వారు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్న తర్వాత వారియొక్క అదినాయకుడు జగన్ సూచనల మేరకు పనిచేస్తూన్నందున వారి ఆలోచనా విధానంలో మార్పువచ్చిందనీ వారు చెప్పినట్లు నదుచుకుంటూ అవినీతికి, అక్రమాలకు పాల్పడుతూ అవినీతిలో కూరుకుపోయారనీ ఆయన అన్నారు. జగన్‌కి తన అవినీతిలో వాట ముట్టజెప్పనందుకే దూరంగా పెట్టారనీ అన్నారు. గతంలో బెంగుళూరుకు చెందిన ఇతినా సంస్థ ఆస్పరి ప్రాంతంలో పరిశ్రమను నెలకొల్పేందుకు 2006లో 52 వేలకు ఎకరా ప్రకారం 443 ఎకరాలు కొనుగోలు చేసిందనీ, ఎంతో మంది ఎస్సీ, బీసీ, పేద బడుగు వర్గాల వారు భూములిస్తే తమ కుటుంబాల వారికి ఉద్యోగవకాశాలు వస్తాయనీ దారదత్తం చేస్తే అక్కడ ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పకపోగా కనీసం పునాదిరాయి కూడా వేయలేదన్నారు. ఆ భూములలో కొంత మంత్రిగా ఉన్న జయరామ్



కేవలం 1.72 వేలకు ఎకరా చొప్పున కొనుగోలు చేసి భూములిచ్చిన వారికి అన్యాయం చేసి కోట్లాది రూపాయలు లబ్ధిపొందారనీ దీనికంతటికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకే జరిగాయని, వారికి జయరామ్ వాట ఇవ్వకపోవడం వల్లనే ఈ రోజు వారిని పక్కన పెట్టారన్నారు. కనుక ఇప్పటికైనా మంత్రి జయరామ్ గతంలో మీ ముఖ్యమంత్రి ఏమి ఒప్పందం చేసుకున్నారో మీ అవినీతి భాగోతానికి కారణాలను ప్రజలకు వివరించాలనీ డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం ప్రక్షాళన, స్థానమార్పిడి చేస్తున్న 12 మంది మంత్రులలో బడుగులు 9 మంది ఉన్నారు. అంటే వారి సామాజిక వర్గం వారు ఎన్ని తప్పులు చేసినా ముఖ్యమంత్రికి కనపడవా ఇదేనా వారికి బడుగులపట్ల ఉన్న ప్రేమ అని నిలదీశారు. మేకతోలు దరించిన తోడేలు జగన్ అని వారికి బడుగులంటే చిన్నచూపనటానికి ఇది ఒక నిదర్శనమనీ అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కుదించి సుమారు 16800 మంది స్థానిక పదవులకు దూరం చేశారనీ, బీసీల ద్రోహి జగన్ అనేందుకు ఇదొక ఉదాహరణ అని, అలాగే ఎస్సీలకు చెందిన 27 రకాల స్కీములు రద్దు చేసిన ఘనుడు జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్బట్, డి. జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, యన్. అబ్బాస్, ముంతాజ్, పెరపోగు రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఒక్కఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని ముంచేసిన జగన్ రెడ్డి





- టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజల్లో బలమైన నమ్మకం
- టెక్కలిలో అచ్చెన్నాయుడు సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు చేరిక

టెక్కలి (చైతన్యరథం) : రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ఆ పార్టీకి దొరకడం లేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... ప్రజల్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. సిద్ధం అంటూ ఐదేళ్లుగా దోచుకున్న డబ్బుతో జగన్ రెడ్డి ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. అందుకే వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ప్రజలు బలంగా నమ్ముతున్నారని కాబట్టే నేడు వైసీపీని వీడి టీడీపీలోకి చేరేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.

మంగళవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో సంతబొమ్మాళి మండలం మూలపేట పంచాయతీ విష్ణుచక్రం, ఆకాశలక్కవరం, లింగాలవలస, సన్యాసిపే ట, లింగూడు పంచాయతీ పాతలింగూడు గ్రామం, టెక్కలి మండలం అయోధ్యపురం గ్రామపంచాయతీ అయోధ్యపురం, చిన్నరొకల పల్లి, దీపావళి తదితర గ్రామాల నుంచి పెద్దఎత్తున టీడీపీలో చేరారు. వారికి అచ్చెన్నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఏర్పడందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించడంతో పాటు అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమిని గెలిపించాలని ఈ సంద ర్భంగా అచ్చెన్నాయుడు కార్యకర్తలకు, నాయకులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

- మదనపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు భవాని ప్రసాద్

మదనపల్లి (చైతన్యరథం) : రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజలే బుద్ధి చెప్తారని మదనపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్ అన్నారు. నియోజక వర్గ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపించిన చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఈ క్రమంలో ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కొట్టివేయటం జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టని.. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె పట్టణ అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పొలిటికల్ మేనేజర్ కత్తి లక్ష్మన్న నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ ఎర్రబెల్లి వెంకటరమణ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# త్వరలో వైసీపీ ఖాళీ కావడం ఖాయం!

- ఎన్ని కేసులు పెట్టినా చంద్రబాబు నిజాయితీకి మరక అంటించలేరు
- న్యాయస్థానాల్లో చివరకు నిజం గెలుస్తుంది
- మీ దుర్మార్గాలను ఎత్తిచూపడం చంద్రబాబు ఆపరు
- ఇప్పటికే మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడుతున్నారు
- సీఎం జగన్ పై మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు



**రాప్తాడు (చైతన్యరథం):** చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టినా న్యాయస్థానాల్లో అయన నిజాయితీ నిరూపితమవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సుప్రీం కోర్టులో ఇన్నర్ రింగ్ రోడ్ అంశంపై ప్రభుత్వం వేసిన పిటీషన్ కొట్టివేసిన నేపథ్యంలో విజయవాడలో ఉన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై పోరాడుతున్నారనే అక్కసుతో చంద్రబాబుపై అవినీతి మరక అంటించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయనపై అనేక కేసులు పెట్టి జైలు పాలు చేశారన్నారు. అయినప్పటికీ న్యాయం ఎప్పటికైనా గెలు స్తుందన్న నమ్మకం చంద్రబాబు పోరాడుతున్నారని సునీత అన్నారు. తాజాగా సుప్రీం కోర్టు జగన్ సర్కార్ కు చెంప పెట్టు లాంటి తీర్పు ఇచ్చిందన్నారు. అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంద న్నారు. ఐఆర్ఆర్ కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తా_యని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. గతంలో హైకోర్టు చెప్పినా వినకుండా మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లారన్నారు. నిజం గెలవడానికి అలస్యం కావచ్చు కానీ కచ్చితంగా గెలుస్తుందనే విషయాన్ని ఇప్పటికైనా జగన్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం చంద్రబాబు రా కదలిరా సభలకు వస్తున్న జనం చూస్తుంటే అయన పై ప్రజలు ఎంత నమ్మకం పెట్టుకున్నారో అర్థమవు తోందన్నారు. తెలుగుదేశం పార్టీకి 5 కోట్ల ప్రజలే స్టార్ క్యాంపైనర్లని.. అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు ఇక ఎంతో దూరంలో లేవన్నారు. హత్యలు, ఆత్మహత్యలు, వరకట్న వేధింపు లు, అత్యాచారాలు, లైంగిక వేధింపులే ఇలా అన్ని నేరాల్లో ఏపీలో ముందంజలో ఉంద న్నారు. కానీ ప్రజలకు మంచి చేయడంలో మాత్రం చివరన ఉందని కామెంట్ చేశారు. ఇప్పటికే ప్రజలు టీడీపీ మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తున్నారని.. కచ్చితంగా చంద్రబాబును మరోసారి సీఎం చేసుకుంటా రన్నారు. ఈ విషయాన్ని గమనించి.. అలాగే జగన్ రెడ్డి పెత్తందారీ వ్యవస్థకు విసిగిపోయిన వైసీపీ నేతలంతా టీడీపీలో చేరుతున్నారన్నారు. త్వరలో వైసీపీ ఖాళీ కావడం ఖాయమని సునీత అన్నారు.

# పల్లె ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరిక

**పుట్టపర్తి (చైతన్యరథం):** సత్య సాయి బాబా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని ఒడిసి మండలం వెంకటాపురం పంచాయతీ నల్లగుట్లపల్లి గ్రామానికి చెందిన పలు వైసీపీ బీసీ కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యలో టీడీపీలో చేరారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.వారికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండదండలు అందిస్తామని బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందని బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారు. మంజునాథ ఎల్.ఎల్.వి. మునీంద్ర. వెంకటరమణ. క్రిష్టప్ప. శ్రీనివాసులు. రామప్ప. వెంకటేష్. సురేంద్ర. రామన్న. ఆంజనేయులు. వెంకటరమణ. లు పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో. ఓడిసి మండల కన్వీనర్ జయచంద్ర. వెంకటాపురం సర్పంచ్ శంకర్ రెడ్డి. ఎంపీటీసీ శ్రీనివాసులు. క్లస్టర్ ఇంచార్జ్ నారపరెడ్డి. సీనియర్ టిడిపి నాయకులు ఆంజనేయులు. రామిరెడ్డి. రఘునాథ్ రెడ్డి. పాల్గొన్నారు.



# పుట్టా సుధాకర్ సమక్షంలో టీడీపీలో చేరిన 150 కుటుంబాలు



**మైదుకూరు (చైతన్యరథం):** నియోజక వర్గం బి.మఠం మండలం రేకుల కుంట పంచాయతీ లోని భాగాదిపల్లె, చీకటవారిపల్లే, ఆర్.గొల్లపల్లి గ్రామానికి చెందిన నల్లబాపిని చంద్రఓబుల నాయుడు, ప్రతాప్ నాయుడు, ఓబయ్య.మార్కాపురం వెంకటయ్య, గొల్లపల్లి ఓబయ్య వీరితో పాటు తదితర వారి అనుచర వర్గం సుమారు 150 కుటుంబాల వారు టీడీపీలో జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, సియం.సురేష్ నాయుడు ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోదుకూరు టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరూ కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కోరడమైనది. గ్రామానికి రోడ్లు వేస్తానని తెలియచేశారు.

# బీసీల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ టీడీపీ

### - మాజీ ఎమ్మెల్యే దొమ్మాలపాటి రమేష్

**మదనపల్లి (చైతన్యరథం):** బీసీల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తీసుకొచ్చి బీసీలకు మరింత బలాన్ని చేకూర్చుతామని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని రామసముద్రం మండలం నందు మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. బీసీలకు పెద్ద పీట వేసింది టీడీపీ అని, బీసీల ఐక్యత చాటిచెప్పేందుకే తాము ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. రూ.75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, ఆదరణ లాంటి 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారని, రిజర్వేషన్లు 34% నుండి 24%కి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని, 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా చేస్తున్నారని, అందులో అత్యధిక భాగం బీసీలవేనని తెలిపారు. 70వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని, 74 మంది బీసీలను హత్య చేశారని, వేల మందిపై తప్పుడు కేసులు పెట్టి, దాడులు చేసి వేధించారని చెప్పారు. 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేశారని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దుకు సుప్రీంకోర్టుకు వెళ్లి చీవాట్లు తిన్నారని, విదేశీ విద్య, పెళ్లి కానుకలు, చంద్రన్న బీమా వంటి పథకాలు రద్దు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల బీసీ నాయకులు, రామసముద్రం మండల ముఖ్య నేతలు, బీసీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టీడీపీ విజయమే మనందరి ధ్యేయం!

### - టీడీపీ ఇంచార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు




**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** టీడీపీ విజయమే మనందరికీ ధ్యేయమని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పిలుపునిచ్చారు. 30 న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ లెవెల్ ఆఫీసర్లలకు శిక్షణ కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నాలుగు న్నర సంవత్సరాల వైసీపీ పాలనలో అవినీతి,అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలను ఎండగడుతూ వైసిపి అరాచకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈరోజు ఎక్కడ చూసినా వైసీపీ పార్టీ పై ప్రజలు విసుగు చెందే పరిస్థితి వచ్చింది అన్నారు. సొంత వైసిపి పార్టీ నాయకులు వారి పార్టీపై శీదరించుకుంటున్నారన్నారు.

క్లస్టర్ ఇంచార్జులు,బూత్ ఇంచార్జ్ లు ప్రత్యేక చొరవ తీసుకొని ఎప్పటికప్పుడు వైసిపి పార్టీ అరాచకాలపై ప్రజలకు వివరించాలన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు. అబద్దాల హామీలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంధకారంలో మునిగిపోయింది అన్నారు. గంజాయి మత్తులో యువత మహిళలకు ఏమాత్రం భద్రత లేదన్నారు. మనమందరం సమిష్టిగా కృషి చేస్తూ, గ్రామ గ్రామాన టిడిపి విజయానికి కృషి చేస్తూ సీఎంగా చంద్రబాబునాయుడు గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ పోతుల లక్ష్మీనారాయణ, స్వప్న, ఆదినారాయణ, నీలాస్వామి, మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### - గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు (చైతన్యరథం) :** రాష్ట్రాభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని , జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ అన్నారు. గుత్తి మున్సిపాలిటీలోని 17,18వ వార్డు నందు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, ఆర్. జితేంద్ర గౌడ్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత యువతను చెప్పుకోలేని స్థితిలో మోసం చేశాడని ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లేటట్టు చేశాడన్నారు.చంద్రబాబు తన ముందు చూపుతో ఎంతో అభివృద్ధి చేసాడని దానికి మంచి ఉదాహరణ హైదరాబాద్ నగరమని అలాంటి దూరదృష్టి ఉన్న నాయకుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన భాద్యత యువత, రాష్ట్ర ప్రజలపై ఉందని పేర్కొన్నారు.జగన్ రెడ్డి రైతులకు ఏమి చేయలేకపోయాడని గత టీడీపీ హయాంలో చంద్రబాబు రైతులకు ఇన్సూరెన్స్, సబ్సిడీ ఎరువులు,ట్రాక్టర్ అందించడని, గుత్తి పట్టణంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు త్రాగునీటి కష్టాలు గుర్తించి 175కోట్లతో త్రాగునీటి ట్యాంక్ మంజూరు చేసి పనులు ప్రారంభించిన, ఈ రోజు గుత్తి మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య ఉన్న కూడా పూర్తి చేయలేని పరిస్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో హరి నాథ్ గౌడ్, పవన్ గౌడ్,అనిల్ గౌడ్,నారాయణ స్వామి,రవి,రవి శంకర్ గౌడ్, బర్ది వలి,రంగా స్వామి, ఎస్ ఎం భాష,గుత్తి,గుంతకల్లు పట్టణం, మండలం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## గెలవడానికి ఆలస్యం కావచ్చు కానీ..

# కచ్చితంగా నిజమే గెలుస్తుంది !

**- మాజీ మంత్రి నెట్టెం రఘురామ్**



**విజయవాడ (చైతన్యరథం):** సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని, నిజం గెలవడం ఆలస్యం కావచ్చు గానీ కచ్చితంగా గెలుస్తుందని జగన్‌రెడ్డి ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు అని అన్నారు. అధికార గర్వంతో జగన్‌రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంది. ఐఆర్ఆర్ కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయన్న సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు కూడా సమర్థించిందన్నారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యాలకు ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందన్నారు. నిజం గెలవాడానికి ఆలస్యం కావచ్చు గానీ... కచ్చితంగా గెలుస్తుందని జగన్ రెడ్డి ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు వెంటే ఉన్నారని, వైసీపీ అరాచక పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి కోటంరెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సహాయం

**- బాధిత కుటుంబానికి రూరల్ ఎమ్మెల్యే పరామర్శ**



**నెల్లూరు (చైతన్యరథం):** నగరంలో జరిగిన 'రా కదలిరా' బహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో నెల్లూరు దొడ్ల డైరీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాత వెల్లంటికి చేరిన జువ్వల శీనయ్య మృతి చెందడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంగళవారం ఉదయం కుటుంబం బాధిత కుటుంబం వద్దకు వెళ్లి ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తన వంతు తక్షణ సహాయంగా 10 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన ప్రకటించారు.

బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుడు జువ్వల నరసయ్య కుమారుడు జువ్వల చందు ఉన్నత చదువు చదివే వరకు పూర్తిస్థాయిలో సహాయం చేస్తామన్నారు. అలాగే గాయాలు పాలైన ఇద్దరికి 50,000 చొప్పున, మరో ఆరు మందికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, టిడిపి మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, యువనేత దాట్ల చక్రవర్ధన్ రెడ్డి పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

**- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



**నందిగామ (చైతన్యరథం) :** జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఒక చెంపపెట్టు లాంటిదని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పట్టణం కాకాని నగర్ నందు మంగళవారం నాడు వారి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంది. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోంది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారు. దేశంలో మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది. ఏపీలో ప్రతిరోజూ కనీసం 70 కేసులు నమోదువ్వుతున్నాయి.. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు.

## చిరు వ్యాపారులకు తోపుడుబళ్లు పంపిణీ



**- నారా లోకేష్‌కు, మహమ్మద్ హుస్సేన్ కుమారులకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

**మంగళగిరి (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మహమ్మద్ హుస్సేన్ జ్ఞాపకార్థం వారి కుమారుల సంయుక్త సహకారంతో మంగళగిరి పట్టణంలోని 8 మంది చిరువ్యాపారులకు చేయూతనందించారు. మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద లబ్ధిదారులకు తోపుదు బళ్లు పంపిణీ చేశారు. తోపుడు బళ్లను ఉచితంగా అందజేయడం పట్ల నారా లోకేష్, మహమ్మద్ హుస్సేన్ కుమారులకు లబ్ధి దారులు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్ సంయుక్త సహకారంతో చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందని మహమ్మద్ హుస్సేన్ కుమారులు అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ గత నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గ పేద ప్రజలకు, చిరు వ్యాపారులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని వేల మందికి వివిధ రకాల బళ్లను నారా లోకేష్ సొంత నిధులతో అందజేయడం జరిగిందన్నారు. నారా లోకేష్ ను స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గ టీడీపీ నాయకులు వారి ఆర్థిక స్థోమత మేరకు పేదలకు సహాయం చేయడం జరుగుతుందని చెప్పారు. జగన్ రాష్ట్రంలోని ఉన్న అన్ని రంగాలను సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. ఇప్పటికే జగన్ కు తాను ఓడిపోతానని అర్థమయిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్ నమ్మే పరిస్థితి లేదన్నారు. జగన్ పిలిచి టికెట్ ఇస్తామన్న ఎవరూ ముందుకు రావడం లేదని విమర్శించారు. దానికి ఉదాహరణ మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే అని అన్నారు. దొంగలు, దోపిడీదారులు మాత్రమే వైసీపీలో కొనసాగుతున్నారని ఆరోపించారు. అమరావతి రైతులను జగన్ నాశనం చేశారని పేర్కొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న యువనేత**

**- శిక్షణ పొందిన "42"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్లు పంపిణీ**



**మంగళగిరి (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి అధ్వర్యంలో మంగళవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 42వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీ దేవి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అభినందనీయం అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఆనాడు చంద్ర బాబునాయుడు పెద్దపీట వేశారని, డ్వాక్రా మహిళా సంఘాల స్థాపనతో పాటు మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని, అదే బాటలో నారా లోకేష్ నియోజకవర్గంలో కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా మహిళా అభ్యున్నతిని విస్మ రించారని పేర్కొన్నారు.

మహిళా అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వ హయాంలో మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను సైతం వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో పార్టీకి ప్రతి ఒక్కరి మద్దతు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

**- టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : ఎం.ఎం. కొండయ్య**



**చీరాల (చైతన్యరథం):** వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని, ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం కొండయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని లేదంటే సామాన్యులు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు లేవన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని అక్కాయ్యపాలెం గ్రామంలో టీడీపీ నేత గొర్ల రాముడు అధ్యక్షతన టీడీపీ ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ... వైసీపీ అసమర్థ పరిపాలన చూసి ప్రజలు నవ్వు కుంటున్నారని, ఏఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని అన్నారు. వ్యవసాయ రంగానికి నీరందించే పరిస్థితి లేదని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని, ప్రకృతి వైపరీత్యం జరిగితే రైతుల్ని ఆదుకొనే పరిస్థితులు లేవన్నారు. ఇటీవల సంభవించిన తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఇంత వరకు ఆదుకోలేదన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి, ఉద్యోగ కల్పనలనో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతే... జగన్ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపించాలని కొండయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠపురం బ్యారేజ్‌తో కృష్ణా డెల్టా ఆయకట్టు స్థిరీకరణ

**చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల**



**పొన్నూరు (చైతన్యరథం) :** గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం వడ్లమూడి గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన రా.. కదలిరా... సభలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో కృష్ణా పశ్చిమ డెల్టా కాకుమాను డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ సువ్వుల సునీల్ చౌదరి, చేబ్రోలు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ మదన వెంకటరెడ్డి తదితరులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మంజూరు చేసిన ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఎంతో ఉపయోగ పడే వైకుంఠపురం బ్యారేజీ,గుంటూరు ఛానల్ ఆధునికీకరణ మరియు పొడిగింపు వరికపూడిసెల ఎత్తిపోతల పథకం, గోదావరి పెన్నా అనుసంధానం ఫేస్-1 లో భాగంగా హరిశ్చంద్రాపురం దగ్గర ఎత్తిపోతల పథకం తదితర ప్రాజెక్టులను భవిష్యత్తులో త్వరగా పూర్తి చేసుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలి అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... వైకుంఠపురం దగ్గర 10 టీ.ఎం.సీలతో కొత్తగా బ్యారేజ్ ను నిర్మించడానికి 2018 జూన్ నెలలో రూ.2,169 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిని అటకెక్కించి తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరిగిందని వైకుంఠపురం బ్యారేజ్ పూర్తయినట్లయితే కొత్తగా కృష్ణా నది మీద 10 టీఎంసీలు నీటి నిల్వ ఉండటమే కాకుండా కృష్ణా డెల్టా పరిధిలోని ఉమ్మడి గుంటూరు, ప్రకాశం,కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలోని 13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగడమే కాకుండా అమరావతి రాజధాని కి పుష్కలంగా తాగునీరు అందేదని తెలిపారు. గుంటూరు జిల్లాలో కృష్ణా నది దగ్గర నుంచి గారపాడు వరకు ఉన్న గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.370 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, దీనిని గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలం గారపాడు నుంచి ప్రకాశం జిల్లా పర్చూరు వరకు పొడిగించడానికి 2019లో రూ.247 కోట్లతో పరిపాలన అనుమతి ఇవ్వడం జరిగిందని కానీ దీనిని వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా నిలుపుదల చేయడం జరిగిందని ఈ గుంటూరు ఛానల్ పొడిగింపు, ఆధునికీకరణ పూర్తి అయినట్లయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రత్తిపాడు, కాకుమాను, పెదనందిపాడు, వట్టిచెరుకూరు ప్రకాశం జిల్లాలోని పర్చూరు మండలాల్లో కొత్తగా 50వేల నూతన ఆయకట్టు స్థిరీకరించబడుతుందని, మొత్తం 50 గ్రామాలకు సాగునీరు మరియు త్రాగునీరు పూర్తిగా అందుతుందని తెలియజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వెల్దుర్తి మండలంలో వరికపూడిసెల ఎత్తిపోతల పథకానికి 2019 ఫిబ్రవరి నెలలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.340 కోట్లతో పరిపాలన ఆమోదం ఇచ్చి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం జరిగిందని, ఈ వైసీపీ ప్రభుత్వ హయాంలో గడిచిన నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో ఏ విధమైన పనులు చేయకుండా పాత పథకానికి జగన్ కొత్తగా టెంకాయ కొట్టడం విడ్డూరమన్నారు. గోదావరి - పెన్నా నది అనుసంధానం మొదటి దశలో గుంటూరు జిల్లా హరిశ్చంద్రాపురం దగ్గర గత తెలుగుదేశ ప్రభుత్వ హయాములో 2018లో రూ.6,020 కోట్ల అంచనా తో ఫేస్-1 పనులకు శంకుస్థాపన చేయటం జరిగిందని, ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గత ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభం కాలేదు అనే ఒక కుంటి సాకుతో ఈ పథకాన్ని పూర్తిగా రద్దు చేసిందని,ఈ పథకం పూర్తయినట్లయితే వృధాగా సముద్రంలోకి వెళ్లే జలాలల్లో నుంచి 130 టీ.ఎం.సీల నీటిని ఆయకట్టు చివరి ప్రాంతాలకు తరలించి సద్వినియోగం చేసుకునే అవకాశం ఉండేదని తెలియజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు గత టీ.డీ.పీ ప్రభుత్వం లో మంజూరు చేసినటువంటి ఈ ప్రాజెక్టులన్నింటినీ భవిష్యత్తులో ఏర్పాటు అయ్యే తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్టు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు నూతలపాటి రామారావుగుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైకి వస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయి



**- గుడివాడ రహదారులపై టీడీపీ నేత వెనిగండ్ల రాము మండిపాటు**

**గుడివాడ (చైతన్యరథం):** ఏపీలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని.. కొండకోనల్లో ఉన్నామ అన్నట్లుగా.. నందివాడ మండల రహదారులు ఉన్నాయని గుడివాడ టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. రాము ఆధ్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మహానాడు వేదికగా రూపొందించిన మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులతో కలిసి ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ... అయ్యా ఎమ్మెల్యే ప్రజలను మనుషులుగా గుర్తించు.. ఒక్కసారి రోడ్లపైకి వస్తే ప్రజల కష్టాలెంటో తెలుస్తాయి అని అన్నారు. పనికిరాని వ్యక్తినా మనం ఎన్నుకున్నది అని ప్రజలందరూ బాధపడుతున్నారని చెప్పారు. చేసిన తప్పు తెలుసుకుని టీడీపీ, జనసేన కూటమికి మద్దతు తెలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నందివాడ మండల ప్రగతికి చేయూతనిచ్చేలా ఆక్వాహాబ్ ఏర్పాటు చేస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారన్నారు. పాలకులకు తీరిక లేకపోయినా, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను చొరవ తీసుకుంటున్నానని తెలిపారు. మనమందరం కలిసి గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళదామని వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్నూరు రా..కదిలిరా సభకు భారీగా తరలి వెళ్లిన టీడీపీ-జనసేన పార్టీ శ్రేణులు



మంగళగిరి(చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పొన్నూరు నియోజక వర్గం వడ్లమూడిలో ఏర్పాటు చేసిన రా..కదలిరా సభకు మంగళగిరి నియోజకవర్గం నుంచి టీ డీ పీ -జన సేన పార్టీల శ్రేణులు భారీగా తరలి వెళ్ళారు. సోమవారం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల నుంచి టీడీపీ-జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లారు.

ముందుగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య జండా ఊపి భారీగా ఏర్పాటు చేసిన కార్ల ర్యాలీతో పొన్నూరు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం ధ్యేయం

**- 575 రోజులుగా పేదవారికి భోజనం పెడుతున్న అన్న క్యాంటీన్**

**- టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్**




**జగ్గయ్యపేట (చైతన్యరథం) :** పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో నిర్విరామంగా 575 రోజులుగా అన్నా క్యాంటీన్‌లో అన్న దాన మహా యజ్ఞం కొనసాగుతుంది. టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్‌కి జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో,నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 575వ రోజు నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు,కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు,ఈరోజు అన్న క్యాంటీన్లో 1250 మంది కడుపునిండా భోజనం చేశారు. ఈరోజు వేదా వెంకట సత్యనారాయణ (గోపి), వెంకట నాగలక్ష్మి వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు.

ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ,కేళి నాగేశ్వరరావు, కుంచపర్తి నాగేశ్వరరావు,షేక్ షరీఫ్, ఈమని చిట్టి ,దేవులపల్లి రామస్వామి గార్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్,తన్నీరు సాగర్, మార్కపూడి వంశీ, పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, కావేటి కోటి, మార్తి అచ్చయ్య,సూరా సతీష్, కాటగాని స్వామి,కుంభ కోటి,సర్వేపల్లి శ్రీనివాస్, శ్రీనివాసరావు, వేట వెంకయ్య,మెకానిక్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ భవనాల నిర్మాణాలను అడ్డుకుంది జగన్ రెడ్డి ప్రభుత్వం కాదా..?

**- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు (చైతన్యరథం):** నాడు తెలుగుదేశం హయాంలో బీసీ సోదరుల సంక్షేమం కోసం నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో చేపట్టిన బీసీ భవనాల నిర్మాణాలను అడ్డుకుంది జగన్ రెడ్డి ప్రభుత్వం కాదా అని గిద్దలూరు టీడీపీ ఇన్ ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలం, నాగిరెడ్డి పల్లె గ్రామంలోని బీసీ సోదరులతో సమావేశమైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ... నాడు తెలుగుదేశం హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి బీసీ సోదరులపై దాడులు చేయటమే పనిగా పెట్టుకున్నాడని, చేతి వృత్తుల వారు ఎటువంటి ఉపాధి లేక అల్లాడిపోతుంటే జగన్‌రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తూ దద్దమ్మ పాలన చేస్తుందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో బీసీ సోదరులకు బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను అందించటం జరిగిందని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చేతివృత్తుల వారికీ శిక్షణను అందించి ఉపాధి కల్పించటం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఒక్క రోజు అయిన బీసీల సంక్షేమం కోసం ఆలోచన చేయలేదని బీసీ ద్రోహి జగన్ రెడ్డి అని, రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులంతా వైసిపి పాలకులకు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని, బీసీల సంక్షేమానికి పాటుపడే టీడీపీ జనసేన లకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

## గాంధీ మార్గం అందరికీ అనుసరణీయం

**- అహింసతో ఏదైనా సాధించగలమని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ : షేక్ అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల గాంధీ మహాత్ముని విగ్రహానికి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. గాంధీ సామాన్య కుటుంబంలో జన్మించారని, తమకోసం కాకుండా నిస్వార్థంగా సమాజం కోసం పనిచేస్తే మహాత్ములవుతారని అందుకే ఆయన మహాత్మా అయ్యారని అన్నారు. అహింసతో ఏదైనా సాధించగలమని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని భూమి ఉన్నంతకాలం ఆయనను స్మరించుకుంటూనే ఉంటామని అన్నారు. మహాత్మా గాంధీ విలువలతో కూడిన రాజకీయాలను ప్రోత్సహించారని ఆడబిడ్డ అర్థ రాత్రి రోడ్డుమీద తిరిగిన రోజే మనకు స్వాతంత్రం వచ్చినట్లని అన్నారని కానీ నేడు రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరువైందని అన్నారు. యువతకు మహాత్మా గాంధీ నేర్పిన విలువల రాజకీయాలు నేర్పాలని ప్రజా సేవ చేయాలని ఆయన చూపిన మార్గంలో అందరం నడవాలని సూచించారు.

## జగన్ లాంటి రాక్షస పాలన పురాణాల్లో కూడా చూడలేదు

**- జయహో బీసీ సదస్సులో మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



విజయవాడ (చైతన్యరథం): పురాణాల్లో రాక్షసులు ప్రజలను ఇబ్బంది పెట్టే వారని కథలలో విన్నామని, పురాణాల్లో చెప్పిన దానికంటే దారు ణంగా జగన్మోహన్‌రెడ్డి రాక్షస పాలనను ఆంధ్ర రాష్ట్రంలో కొనసాగి స్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం 14వ డివిజన్ నల్లూరు వారి కల్యాణ మండపంలో జయహో బీసీ సదస్సు జరిగింది. ఈ సమావేశానికి రాదారపు ఎల్లబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్, టీడీపీ రాష్ట్ర బీసీ నాయకులు వీరంకి గురుమూర్తి, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడు తూ... అనాదు ఎన్టీ రామారావు తెలుగుదేశంపార్టీ స్థాపించిన నాటి నుంచి ఈనాటి వరకు బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింద న్నారు. బీసీ సదస్సులు ద్వారా గతంలో బీసీలకు టీడీపీ చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారిని చైతన్య పరచడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు కుల వృత్తులు చేసుకునేందుకు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పరికరాలు అందించారన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చామన్నారు. గత చంద్రబాబు పాలనలో విజయవాడ నగరంలో రోజుకు రూ.1000 సంపాదించే వ్యక్తి నేడు జగన్ పాలనలో రూ.400 సంపాదించడానికి నానా కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. అమరావతి నిర్వీర్యం చేసిన వైకాపా నాయకులు ఓట్లు అడగడానికి వస్తే నగరవాసులు నిలదీయాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు, బడుగు బలహీన వర్గాలకు మంచి పరిపాలన అందాలన్నా, రాష్ట్ర రాజధానిగా అమరావతి కొనసాగాలన్నా తెలుగుదేశం జనసేన కూటమిని అత్యధిక సీట్లతో అధికారంలోకి తీసుకురావాలన్నారు.

**టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార కమిటీ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ...** అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగం రూపొందిస్తే ఆ రాజ్యాంగాన్ని జగన్ మోహన్ రెడ్డి కూలదోస్తు నియంత పాలన చేస్తున్నారన్నారు. విజయవాడ నగరంలో పేదవారు పనులకు వెళ్లి సమయానికి వంట చేసుకోలేక అన్న క్యాంటీన్లలో భోజనం చేసే వారిలో అధిక సంఖ్యలో బీసీలే ఉన్నారన్నారు. బీసీలు కడుపునిండా అన్నం తినడం కూడా జగన్ ఓర్చుకోలేదన్నారు. అరకులో చంద్రబాబు కాఫీ పండిస్తే, జగన్ గంజాయి పండిస్తున్నారని, పంచాయతీ నిధులను సైతం జగన్ కాజేశారని జగన్ రాజకీయాల్లోకి సేవ చేయడానికి రాలేదని వ్యాపారం చేయడానికి మాత్రమే వచ్చారని అన్నారు.

**జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ...** బీసీలలో అధికంగా చిన్న చిన్న చేతివృత్తులు చేసుకునే కులాలవారే ఉన్నారనే ఉద్దేశ్యంతో గతంలో బీసీ సంక్షేమ నిధుల నుంచి ఉపకరణాలు, లోన్లు అందజేయడం జరిగిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక బీసీలను కులాల వారీగా విడదీసి కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు, విధులు లేకుండా చేశారన్నారు. బీసీ, కాపు, మైనార్టీలకు చంద్రబాబు విదేశీ విద్య కింద రూ.15 లక్షలు ఇస్తే జగన్ ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రాన్ని నిలదీసే దమ్ము నీలో ఉందా జగన్

- పోలవరం, ప్రత్యేకహెూదా, రైల్వేజోన్, విభజన హామీలు ఏమయ్యాయి?
- ఢిల్లీ ఏపీ భవన్ లో మీడియా సమావేశం పెట్టి కేంద్రాన్ని ప్రశ్నించగలవా?
- జగన్మోహన్ రెడ్డికి సవాల్ చేసిన మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం దమ్ము, ధైర్యం ఉన్నా ఢిల్లీ ఏపీ భవన్‌లో మీడియా సమావేశం పెట్టి పోలవరం, ప్రత్యేకహెూదా, రైల్వేజోన్, విభజన హామీలపై కేంద్రాన్ని ప్రశ్నించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ తన చేతగానీ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంపై రోజు రోజుకు ప్రజల్లో నుంచి వస్తున్న తిరుగుబాటు కారణంగా సీఎం జగన్ ఏ సభ నిర్వహించిన పచ్చని చెట్లు నరికేస్తూ... పరదాల మాటున తిరుగుతూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాడని, ఇంతోటి దానికి వైసీపీ పేటీమ్ బ్యాచ్ పులివెందుల పులి అంటూ జగన్ ను ఆకాశానికి ఎత్తడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్ని కేవలం కక్షపూరితమేనని సుప్రీం కోర్టు తాజా తీర్పుతో మరోసారి రుజువైందన్నారు. వేల కోట్ల రూపాయాల ప్రజాధనం ఖర్చు పెట్టి చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేయడంలో చూపించే శ్రద్ధ రాష్ట్ర ప్రగతిపై పెట్టి ఉంటే బాగుండేదని, తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రగతిని జగన్ దెబ్బతీస్తున్నారని అన్నారు.

వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు అని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు 161 అడుగుల గోతిలో పాతిపెట్టడం ఖాయమన్నారు. చంద్రబాబు చేపట్టిన రా... కదలిరా సభలకు ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోందని ఇది చూపి జీర్ణించుకులేని కొంతమంది వైసీపీ నాయకులు టీడీపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరెన్ని చెప్పినా వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన విజయవాడ ఎంపీ కేశినేని నానిని ఎవరూ పట్టించుకోకపోవడంతో తన కడుపు మంటను చల్లార్చుకోవడం కోసం చంద్రబాబు, లోకేష్ లపై ఇష్టమొచ్చినట్లు పిచ్చివాగుడు వాగుతున్నారని... నోరు అదుపులో ఉంచుకోవాలని దేవినేని హెచ్చరించారు. చంద్రబాబును ,లోకేష్ లను తిట్టినంత మాత్రాన కేశినేని నాని పెద్దవాడు కాలేడన్న సత్యం తెలుసుకుంటే మంచిదన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై జగన్ సిగ్గుపడాలి

**- మీడియా సమావేశంలో మండిపడ్డ కోవెలమూడి రవీంద్ర**



గుంటూరు (చైతన్యరథం): సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ... చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందన్నారు.చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసిందని, చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు అని అన్నారు. ఐఆర్‌ఆర్ కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయన్న సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు కూడా సమర్థించిందన్నారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యాలకు ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. నిజం గెలవాడానికి ఆలస్యం కావచ్చు కానీ... కచ్చితంగా గెలుస్తుందనే విషయాన్ని జగన్ రెడ్డి ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను రా.. కదలిరా.. ద్వారా చంద్రబాబు నాయుడు ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని, నెలరోజుల పాటు అవిశ్రాంతంగా జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పోరాట యోధుడు చంద్రబాబు అని కొనియాడారు. టీడీపీ సభలకు హాజరైన ప్రజానికాన్ని చూస్తే అర్థం అవుతుంది తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు ఏవిధంగా ఉందోనన్నారు. తెలుగుదేశం పార్టీకి 5 కోట్ల ప్రజలే స్టార్ క్యాంపైనర్లు అని కొవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. వైసీపీపై అసంతృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నారని, ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఎమ్మెల్యే సీట్లు మార్చుతున్న జగన్... మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు... జగన్ ను మార్చితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు.

## పేదరికం లేని రాష్ట్రం.. చంద్రబాబుతోనే సాధ్యం!

**- టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు**



నెల్లూరు (చైతన్యరథం): పేదరికం లేని రాష్ట్రం చంద్రబాబుతోనే సాధ్యమని, నెల్లూరు అభివృద్ధి మాజీ మంత్రి నారాయణతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశాన్ని, నెల్లూరు నగరంలో పి. నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నెల్లూరు నగరంలోని రాజేంద్రనగర్, కుక్కలగుంట ప్రాంతంలో ధర్మవరం సుబ్బారావు బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరప్రతాలు పంపిణీ చేశారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, కనీసం చెప్పుకోవడానికి రాజధాని కూడా లేదన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అందినకాడికి అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టారని, రాష్ట్రంలో వైసీపీ నాయకులు పంచ భూతాలను సైతం దోచుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రోజ రోజుకు నిత్యావసరాల ధరలు పెరిగిపోతున్నాయని, సామాన్యుడు పేదలు బతికలేని స్థితిలో ఉన్నారని అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, అరెస్టులకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలో ఎక్కడ చూసిన వైసీపీ అరచకాలకు అంతేలేకుండా పోయాయని, దాడులు, దోపిడీలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను పెద్దఎత్తున అమలు చేస్తామన్నారు. పేదలను ధనవంతులు చేయడం మన చంద్రన్న ఆశయమని, వైసీపీకి ఐదే ఆఖరుచాన్స్ అని అన్నారు.

# కదం తొక్కుదాం.. కదలి రండి

- పల్లె పల్లెనా అభివృద్ధి బావుటా ఎగరవేద్దాం
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిబ్రవరి 5 నుండి గ్రామాలకు వెళ్దాం
- " పల్లెబాట " పోస్టర్ ఆవిష్కరించిన వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): గ్రామ గ్రామాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిబ్రవరి 5 నుండి "పల్లెబాట" కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్దామని పామర్రు టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పామర్రు పార్టీ కార్యాలయంలో జనసేన ఇంచార్జి తాడిశెట్టి నరేష్, మండల పార్టీ నాయకులతో కలిసి "పల్లెబాట" పోస్టర్ ని ఆవిష్కరించారు. ఫిబ్రవరి 5 నుండి 30 రోజుల పాటు నియోజకవర్గంలోని 106 గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. పామర్రు నియోజకవర్గ ప్రగతి, ఎమ్మెల్యే కైలే అరాచకాలు నుండి ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే ధ్యేయంగా పల్లెబాట చేపడుతున్నా అన్నారు. జగన్ రెడ్డి అరాచకాలపై చేసే యుద్ధంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. గ్రామాల్లో ప్రజలు పడుతున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి పాటుపడతా. ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరిస్తా. ప్రజల్లో ఉన్న అనిశ్చితి, భయాందోళనలకు భరోసా ఇవ్వటమే లక్ష్యంగా "పల్లెబాట"కు శ్రీకారంచుట్టా. ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం రావాలని, బాబు పాలన కావాలని కోరుకుంటున్నారు. పల్లె నుండి రాష్ట్రం వరకు అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు పాలనలో గ్రామాలు సస్య శ్యామలం చేసేందుకు "పల్లెబాట" చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు కదలి రండి.. కదం తొక్కుదాం.. రాష్ట్రాన్ని మన గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించుకుందామని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల పయనం టీడీపీతోనే..!

- వారి సంక్షేమం కోరుకునేది ఒక్క టీడీపీ మాత్రమే
- టీడీపీ నాయీ బ్రాహ్మణ జిల్లా సాధికార సమితి సమావేశంలో నేతలు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): నాయి బ్రాహ్మణుల పయనం ఎప్పుడు పార్టీతోనే ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో తెలుగుదేశంపార్టీ నాయి బ్రాహ్మణ జిల్లా సాధికార సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ వైద్యం శాంతారాం, మాజీ ఎమ్మెల్సీ అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోరుకునేది రాష్ట్రంలో ఏదైనా రాజకీయ పార్టీ ఉంది అంటే అది కేవలం ఒకే ఒక్క తెలుగుదేశం పార్టీయే అని నొక్కిఒక్కానించారు. నాయి బ్రాహ్మణులు ఆపదలో ఉంటే ఆదుకుంది టీడీపీ... కష్టాల్లో ఉంటే ఆ కష్టాలను కడతేర్చింది టీడీపీ... మన సంతోషం... బాధల్లో టీడీపీ తోడుగా... అండగా నిలిచిందన్నారు. ఆదరణ పథకం ద్వారా వారికి వృత్తి పరమైన పని ముట్లు అందచేయడం, బీసీ కార్పొరేషన్ ద్వారా అలాగే నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి వారి ఉన్నతికి సహకరించిందన్నారు. ఈ జగన్ పాలనలో మాటలు తప్పితే చేతల్లేవని... అదే టీడీపీ ప్రభుత్వ హయాంలో అయితే మాటలు తక్కువ చేతలు అధికమన్నారు. ఇంకా పలువురు నాయీ



బ్రాహ్మణ సభ్యులు మాట్లాడుతూ... మన స్థానిక నాయకత్వంగా ఉన్న ఆదిరెడ్డి కుటుంబం ఎప్పుడూ నాయి బ్రాహ్మణులకు తోడుగా ఉందని, కాబోయే ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇటీవల వేసిన పలు కమిటీల్లో నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు... అధికారంలోకి వచ్చిన తరువాత మన సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ కు... టీడీపీకి నాయి బ్రాహ్మణుల మంతా ఎప్పుడూ కృతజ్ఞతగా ఉంటూ ఆయనకు అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి ఆదిరెడ్డి శ్రీనివాస్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుని మన కృతజ్ఞతను చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# జగన్‌ను ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధం !

- గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ను ఈవీఎం బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నా రని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. జగన్ 'సిద్ధం' అని ఇప్పుడు చెబుతున్నాడు కానీ, ఆయన్ను గద్దె దించేం దుకు రాష్ట్ర ప్రజలే ఏనాడో సిద్ధమయ్యారని, తానేదో యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు జగన్ ఇప్పుడు ఫోజులు పెడుతున్నాడు కానీ, ప్రజలు ఏనాడో ఆయనపై యుద్ధం ప్రకటించారని పేర్కొన్నారు. పాపం ఇప్పుడు నేను సిద్ధం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఇంతకీ జగన్ ఎన్నికల ముందే పారిపోవడానికి సిద్ధమయ్యాడా, లేక ఎన్నికల్లో ఓడిపోయి ఇంటికి పోవటానికి సిద్ధమయ్యాడా, లేక జైలులో ఉండిపోవటానికి సిద్ధమవుతున్నాడా అని ప్రజలే హేళన చేస్తున్నారని పేర్కొన్నారు.

రానున్న ఎన్నికల్లో పారిపోవడానికి జగన్ రెడ్డి 'సిద్ధం'గా ఉన్నాడన్నారు. అందుకే 'సిద్ధం' అని జగన్ రెడ్డి ముందే ఎంచుకున్నాడని పేర్కొన్నారు. ఒక్క అవకాశం అంటూ, అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని పీల్చిపిప్పి చేశాడన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడు. ఇప్పుడు మళ్లీ ప్రజలను మాయ మాటలతో మోసం చేసేందుకు వస్తున్నాడన్నారు. సంక్షేమ పేరిట బటన్ నొక్కి ఒక చేత్తో రూ.10 వేలు ఇచ్చి మరో చేత్తో రూ.లక్ష లాక్కుంటూ బతకలేని స్థితికి పేద కుటుంబాలను తీసుకొచ్చారని విమర్శించారు. అందుకే బటన్ నొక్కి డబ్బులు వేశామని జగన్ చెబుతున్న వర్గాలే ఈవీఎం బటన్ నొక్కి జగన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూడడం దుర్మార్గమని, రాష్ట్ర ప్రజల చంద్రబాబు వెంటే ఉన్నారని అన్నారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. దింపుడు కళ్లెం ఆశగా తన అవినీతి డబ్బు ఎంత పంచినా వైకాపాకు ఓటేయడానికి ప్రజలు సిద్ధంగా లేరని విషయాన్ని జగన్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. రాష్ట్రమంతటా టీడీపీ,జనసేన కూటమి గాలి వీస్తుందని,రానున్న చారిత్రాత్మక విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు.

# జగన్ ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు వెంటే ప్రజలు



- ప్రభుత్వం పెట్టిన కేసులన్నీ తప్పుడు కేసులేనని సుప్రీం తీర్పు
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు (చైతన్యరథం): జగన్ ఎన్ని కట్రలు చేసినా ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నారని, ప్రభుత్వం పెట్టిన కేసులన్నీ తప్పుడు కేసులేనని సుప్రీం కోర్టు సైతం తీర్పు ఇవ్వడం శుభసూచికమని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షేక్.అబ్దుల్ అజీజ్ వ్యాఖ్యానించారు. నెల్లూరు నగర నియోజకవర్గం 52వ డివిజన్లోని గొల్లవీధిలో మంగళవారం అబ్దుల్ అజీజ్ బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో జగన్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్ ను సుప్రీంకోర్టు కొట్టి వేయడం శుభసూచికమన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు అని జగన్మోహన్ రెడ్డి పెట్టినవి తప్పుడు కేసులని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు. ఐఆర్ఆర్ కేసులో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుని సుప్రీం కోర్టు సమర్థించిందన్నారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు వైసీపీ నాయకుల సిగ్గుపడాలని, ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చేమో గానీ... కచ్చితంగా గెలిచి తీరుతుందనే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూడడం దుర్మార్గమని, జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజల చంద్రబాబు వెంటే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యశ్రబ్, ఇక్బాల్, రియాజ్, వెంకయ్య, పాషా మొహిద్దీన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పెట్టిన కేసులు తప్పుడువని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడి

- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు



పల్నాడు (చైతన్యరథం): అధికార దుర్వినియోగంతో జగన్ రెడ్డి అండ్ కో మచ్చలేని చంద్రబాబునాయుడుపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన రాష్ట్ర ప్రజలు బాబు వెంటే ఉన్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని... సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డికి చెంపపెట్టు అని అన్నారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలని అన్నారు. నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చు గానీ... అంతిమంగా నిజమే గెలుస్తుందన్న వాస్తవాన్ని జగన్‌రెడ్డి తెలుసుకుంటే మంచిదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, జగన్‌రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రం 13 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. దేశంలో మహిళలపై నేరాల్లో ఏపీ ఆరవ స్థానంలో ఉందని, ప్రతిరోజు కనీసం 70 కేసులు నమోదయితున్నాయని, మహిళలపై వరకట్నం వేధింపులు అత్యాచారం, ఆత్మహత్య, లైంగిక వేధింపులు అధికంగా ఉంటున్నాయని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో రైతుల రుణభారం పెరిగిందన్నారు. చంద్రన్న బీమా, వ్యవసాయ రాయితీలు, విదేశీ విద్యతో పాటు 100 పథకాలను తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి వైఫల్యాలను గుర్తించి తన ఓటమిని ఇప్పటికే ఒప్పుకున్నారని "వై నాట్ 175" అంటూ విర్రవీగే జగన్... ఇటీవల మాటమార్చారని అన్నారు. వైసీపీపై అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇప్పటికే పార్టీని వీడి వెళుతున్నారని, పార్టీపై, వైసీపీ నాయకులపై వ్యతిరేకత ఉందంటూ ఎమ్మెల్యేలను మార్చడం కాదు జగన్... వచ్చే ఎన్నికల్లో జనం నీ సీటు మార్చబోతున్నారనే విషయాన్ని తెలుసుకోవాలని జీవీ స్పష్టం చేశారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమి విజయం సాధించడం ఖాయమని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు.

# అబద్ధపు మాటలతో యువతను నాశనం చేసిన జగన్ ప్రభుత్వం



- 500 మంది యువత పార్టీలోకి చేరిక
- ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

గూడూరు (చైతన్యరథం): అబద్ధపు మాటలతో యువతను మోసం చేసి ప్రభుత్వం నాశనం చేసిందని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణం అరుంధతీయ పాలెం గోవిందు వాసు శర్మ అధ్వర్యంలో 500 మందికి పైగా యువతను పార్టీ కండువా కప్పి పాశిం సునీల్ కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అబద్ధపు మాటలతో యువత ను మోసం చేసి ప్రభుత్వం నాశనం చేసిందని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని బూటకపు మాటలు చెప్పి జగన్ రెడ్డి మోసం చేశాడని ఆయన అన్నారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్రతో యువతను ఒక తాటి పైకి తీసుకొచ్చారని..వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధముగా యువతను ప్రోత్సహిస్తున్నాడని, అదే స్ఫూర్తితో యువత పార్టీ లో చేరుతున్నారని ఆయన అన్నారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. యువత వాసుదేవ శర్మ , సుబ్రహ్మణ్యం,శ్రీధర్ ,సాయి, పవన్, సింహాద్రి, శ్రీనాద్, వెంకటేష్,యశ్వంత్,ప్రవీణ్ కుమార్ కార్తీక్, ప్రవీణ్, మురళి, సందీప్, సతీష్, సుబ్బునరేంద్ర ,ఇమ్మయునేయులు తదితరులను కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పులిమిశ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు.



**తెలుగుదేశంలో భారీగా మహిళలు, యువత చేరికలు**

కడప నగరం 24వ డివిజన్ కు చెందిన యువత, మహిళలు టీడీపీలో చేరడం డివిజన్లో పార్టీకి బలం చేకూరుతుంది. ఈ సంధ ర్భంగాపట్టణంలో యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జి రెడ్డెప్ప మాధవి పాల్గొన్నారు.

# సినిమా / స్పోర్ట్స్






## న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో మెరిసిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవిని గత వారం ప్రతిష్ఠాత్మక పద్మవిభూషణ్‌తో సత్కరించింది భారతీయ ప్రభుత్వం. చిరు ఈ అవార్డ్ పొందడం పట్ల ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ ఈ సందర్భాన్ని చాలా గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ గౌరవాన్ని పురస్కరించుకుని సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు మెగాస్టార్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అమెరికాకు చెందిన కుందవరపు శ్రీనివాస్ నాయుదు తన అభిమాన నటుడి విజయాన్ని స్మరించుకుంటూ స్టైలిష్ గా తన అభిమానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాడు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అమెరికాలోని న్యూయార్క్ లో ఉన్న టైమ్స్ స్క్వేర్ స్క్రీన్ పై చిరంజీవి విజువల్స్ ను ఆయన అభిమానులు ప్రదర్శించారు. అభినందనలు తెలిపే ఈ విజువల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. చిరంజీవి వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. యూవీ క్రియేషన్స్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం వచ్చే సంక్రాంతికి థియేటర్లలో విడుదల కానుంది.

## నెట్‌ఫ్లిక్స్‌లో భారీ రేటుకు నాని కొత్త సినిమా



న్యాచురల్ స్టార్ నాని రాబోయే చిత్రం "సరిపోదా శనివారం"తో మోస్ట్ వాంటెడ్ స్టార్‌గా మారిపోయాడు. డిజిటల్ స్ట్రీమింగ్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఆ సినిమా డిజిటల్ హక్కులను భారీ మొత్తానికి చేజిక్కించుకుంది.

ఓటీటీ హక్కులు తనకే కావాలని రేట్ ఎక్కువ చెబుతున్నా సరే డిమాండ్ చేసి మరీ తీసేసుకుంది. సినిమా ప్రత్యేకమైన కథాంశం, నాని ప్రజాదరణతో పాటు, నెట్‌ఫ్లిక్స్ ప్రాంతీయ సినిమాల్లో ఈ సినిమా ఆకర్షణీయమైన జోడింపు అవుతుంది. గత ఏడాది నాని 'దసరా'తో నెట్‌ఫ్లిక్స్ మిలియన్ల వ్యూస్ సంధించింది. పాన్ ఇండియా సినిమా కావడంతో సబ్ టైటిల్స్ అవసరం లేకుండానే అన్ని రాష్ట్రాల ప్రేక్షకులు ఈ మాస్ బ్లాక్ బస్టర్‌ని ఎగబడి చూశారు. వారాల తరబడి టాప్ 5లో ఉంది. "సరిపోదా శనివారం" సినిమాను దాదాపు 45 కోట్లకు నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్నట్లు సమాచారం. డిజిటల్ రైట్స్ కొనుగోలు విషయంలో నాని కెరీర్‌లోనే ఇది అత్యధిక మొత్తం. నేచురల్ స్టార్ నాని కెరీర్‌లో ఈ డీల్ కెరీర్ ఒక మైలురాయిగా చెప్పుకోవాలి.

ఇటీవలే నాని 'హాయ్ నాన్న'ను సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్ తిరిగి అదే ఫలితాన్ని రిపీట్ చేయనుంది. బాక్సాఫీస్ వద్ద మాత్రమే కాకుండా డిజిటల్ రంగంలో కూడా నాని స్థాయిని ఈ డీల్ నొక్కి చెబుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న "సరిపోదా శనివారం" ఒక ప్రత్యేకమైన, ఆకర్షణీయమైన సినిమాటిక్ అనుభవంగా భావిస్తున్నారు.

## సరికొత్త ట్రెండ్‌ను సృష్టించేందుకు సిద్ధమైన ఏ.ఆర్.రెహమాన్



తన సంగీతంతో సినీ ప్రియులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తారు ఏ.ఆర్.రెహమాన్. ఇప్పుడాయన కొత్త ట్రెండును సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఆయన సంగీత దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'లాల్ సలాం'. అందులో కృత్రిమ మేధను ఉపయోగించి ఇద్దరు దివంగత గాయకుల గొంతును వినిపించనున్నారు.

దివంగత గాయకులు బాంబా బక్యా, షాహుల్ హమీద్ల వాయిస్లను రీ క్రియేట్ చేసి 'లాల్ సలాం'లో 'తిమిరి ఎలుదా..' అనే పాటను రూపొందించినట్లు ఏఆర్ రెహమాన్ వెల్లడించారు. 'గాయకుల వాయిస్ అల్గారిథమ్‌సన్ ఉపయోగించుకొనేందుకు వారి కుటుంబసభ్యుల అనుమతి తీసుకున్నాం. దీనికోసం వారికి పారితోషికాన్ని అందించాం. సాంకేతికతను సరైన విధానంలో ఉపయోగిస్తే ముప్పు ఉండదు' అని ఆయన పోస్ట్ పెట్టారు. చిత్ర పరిశ్రమలో ఇలాంటి ప్రయోగం తొలిసారి అని నిర్మాణసంస్థ తెలిపింది. ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు దీన్ని ప్రశంసిస్తుండగా..

ఇలా చేయడం అనైతిక మంటూ మరికొందరు కామెంట్ చేస్తున్నారు.

'లాల్ సలాం' విషయానికొస్తే.. క్రికెట్ చుట్టూ అల్లుకున్న ఓ యాక్షన్ కథాంశంతో రూపొందిన సినిమా ఇది. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటించగా.. రజనీకాంత్ కీలక పాత్ర పోషించారు. దీన్ని ఆయన కుమార్తె ఐశ్వర్య తెరకెక్కించారు. భారత మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్ ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకురానుంది.

## 2న పోటీ పడుతున్న చిన్న సినిమాలు

ఫిబ్రవరి 2న ఒకటి రెండు కాదు ఏకంగా ఎనిమిది చిన్న సినిమాలు నువ్వా నేనా అంటూ పోటీకి సిద్ధ పడుతున్నాయి. బజ్ ఉన్న వాటిలో ముందుగా చెప్పుకోవాల్సింది సుహాస్ హీరోగా చేసిన 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' గురించి. ట్రైలర్ వచ్చాక దీని మీద ఆడియన్స్ లో మెల్లగా ఆసక్తి పెరిగింది.










క్రమం తప్పకుండా ప్రమోషన్లతో పాటు ముందు రోజు రాత్రే ప్రీమియర్లు వేయడానికి సిద్ధపడి కంటెంట్ మీద నమ్మకాన్ని స్పష్టం చేస్తున్నారు. బిగ్ బాస్ ఫేమ్ సోహైల్ 'బూట్ కట్ బాలరాజు' కామెడీని నమ్ముకుని వస్తోంది. ప్రమోషన్లకు పైసల్ లేవని, మంచి సినిమాని ఆదరించమని హీరో పబ్లిక్‌గా చెప్పడం గమనార్హం. హాస్యాన్నే నమ్ముకున్న మరో మూవీ 'కిస్మత్'లో సపోర్టింగ్ ఆర్టిస్టులే హీరోగా నటించారు. తమను తక్కువంచనా వేయొద్దని 'గేమ్ ఆన్' టీమ్ చెబుతోంది. ఇవి కాకుండా హ్యాపీ ఎండింగ్, ధీర, మెకానిక్, ఉర్వీలు అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బరిలో దిగుతున్నాయి.



## అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ జైత్రయాత్ర..

### 214 పరుగుల తేడాతో న్యూజీలాండ్‌పై ఘన విజయం

దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్-19 వరల్డ్ కప్-2024లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. లీగ్ దశలో అన్ని మ్యాచ్ లను గెలిచిన భారత్ సూపర్ సిక్స్ లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. మంగళవారం న్యూజీలాండ్‌తో జరిగిన సూపర్ సిక్సు రౌండ్ తొలి మ్యాచ్ లో భారత్ ఘన విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ తో భారత్ అదరగొట్టడంతో 214 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ కు దిగిన భారత్.. యంగ్ ప్లేయర్ ముషీర్ ఖాన్ సెంచరీతో కదం తొక్కడంతో 8 వికెట్లు కోల్పోయి 295 పరుగులు చేసింది. ముషీర్ ఖాన్ 131 పరుగులు, ఆదర్శ్ సింగ్ 52 పరుగులు, ఉదయ్ సహారన్ 34 పరుగులతో రాణించారు. న్యూజీలాండ్ బౌలర్లలో మాసన్ క్లార్క్ 4 వికెట్లు తీసుకున్నాడు.

ఇక 296 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజీలాండ్ ను భారత బౌలర్లు దెబ్బకొట్టారు. బౌలర్ల విజృంభణతో కేవలం 28.1 ఓవర్లలో 81 పరుగులకే న్యూజీలాండ్ టీమ్ కుప్పకూలింది. దీంతో టీమిండియా 214 పరుగుల తేడాతో గెలిచింది. భారత బౌలర్లలో సౌమీ పాండే 4 వికెట్లు, సౌమీ పాండే 2, ముషీర్ ఖాన్ 2, నమన్ తివారి, కుల్కర్ణిలు చెరో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతీరును కనబర్చిన ముషీర్ ఖాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నలిచాడు.

ముషీర్ ఖాన్ 109 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. అతని అద్భుతమైన ఇన్నింగ్స్ లతో ముషీర్ ఖాన్ ఈ ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కూడా నిలిచాడు. ఈ ప్రపంచకప్‌లో రెండో సెంచరీ బాదాడు. ఈ మ్యాచ్ కు ముందు రోజు ముషీర్ ఖాన్ సోదరుడు సర్ఫరాజ్ ఖాన్ భారత సీనియర్ జట్టులో ఎంపికయ్యాడు. మరుసటి రోజే ముషీర్ ఖాన్ అండర్-19 ప్రపంచకప్‌లో సెంచరీ సాధించటం విశేషం.

## టీమిండియా ఆల్ రౌండర్ దీప్తి శర్మకు భారీ నజరానా: యూపీ సీఎం



భారత మహిళల క్రికెట్ జట్టులో కీలక ఆల్ రౌండర్‌గా ఎదిగిన దీప్తి శర్మకు ప్రతిభకు తగిన ప్రతిఫలం దక్కింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దీప్తి శర్మను డీఎస్పీగా నియమించింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆమెకు డీఎస్పీ నియామకపత్రంతో పాటు రూ.3 కోట్ల నగదు నజరానా కూడా అందజేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను దీప్తి శర్మ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

ప్రస్తుతం దీప్తి శర్మ వయసు 26 ఏళ్లు. యూపీలోని ఆగ్రా దీప్తి శర్మ స్వస్థలం. 17 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన దీప్తి శర్మ టీమిండియాలో నమ్మదగిన ఆల్ రౌండర్‌గా పేరుతెచ్చుకుంది. అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ రాణిస్తోంది.

ఇటీవల ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్ పోటీలు కూడా నిర్వహించగా, భారత జట్టే చాంపియన్ గా నిలిచింది. అందులో దీప్తి శర్మ ప్రతిభకు మెచ్చిన యూపీ సర్కారు డీఎస్పీ ఉద్యోగంతో పాటు, నగదు నజరానా ప్రకటించింది.

## వైజాగ్ టెస్టులో కుల్‌దీప్‌ను ఆడించండి: కుంబ్లే



వైజాగ్ వేదికగా జరిగే రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఒకే పేసర్ చాలు అనుకుంటే చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకువాలని మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే టీమిండియాకు సూచించాడు. అయితే జట్టుకు నాల్గో స్పిన్నర్ అవసరమా లేదా అనేది తనకు కచ్చితంగా తెలియదని చెప్పాడు. ఉప్పల్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇద్దరు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్ల కాంబినేషన్‌తో బరిలోకి దిగింది. బుమ్రా బాగానే బౌలింగ్ చేసినప్పటికీ, మరో పేసర్ సిరాజ్ మాత్రం తేలిపోయాడు. ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయిన సిరాజ్ 11 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ కూడా తీయలేకపోయాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అయితే పరుగులు కూడా ఎక్కువగా ఇచ్చాడు. అదే సమయంలో ఒక పేసర్, నలుగురు స్పిన్నర్ల కాంబినేషన్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ మంచి ఫలితాన్ని రాబట్టింది. ఈ నేపథ్యంలో వైజాగ్ టెస్టుకు టీమిండియా ఎలాంటి బౌలింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగనుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే జియో సినిమా వేదికగా టీమిండియా దిగ్గజ క్రికెటర్ అనిల్ కుంబ్లే ఈ అంశంపై తెలిపారు.

# సీఎం సోరెన్ 24 గంటల పాటు మిస్సింగ్

- ఆయన భార్యను సిఎం చేస్తారంటూ వార్తలు
- జార్ఖండ్‌లో వేడెక్కిన రాజకీయాలు
- రూ.36 లక్షలు, బిఎండబ్ల్యూ కారు స్వాధీనం చేసుకున్న ఈడీ

**రాంచీ:** జార్ఖండ్‌లో రాజకీయాలు వేడెక్కాయి. త్వరలో అధికార మార్పిడి ఉంటుందంటూ ఊహాగానాలు వినిపించాయి. కాగా 24 గంటలకు పైగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు ఆయన ఆచూకీని కనుగొనడంలో విఫలమైన తరువాత బిజెపి "తప్పిపోయినట్లు" ప్రకటించిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మంగళవారం మధ్యాహ్నం రాంచీలో ప్రత్యక్షమయ్యారు. ఆదివారం రాత్రి ఢిల్లీలో చివరిసారిగా కనిపించిన సోరెన్ మంగళవారం రాంచీలోని తన ఇంటి నుంచి జార్ఖండ్‌లోని అధికార కూటమికి చెందిన ఎమ్మెల్యేలతో సమావేశం కోసం బయలుదేరారు. ఎమ్మెల్యేలతో భేటీ అనంతరం మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ.. "అన్నీ త్వరలో చెబుతా" అన్నారు. మనీలాండరింగ్ కేసులో ఆయన్ను ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు నిన్న ఆయన ఢిల్లీ చిరునామాకు చేరుకున్నారు, అయితే అతని ఆచూకీ మాత్రం కనుగొనలేకపోయారు. ఏజెన్సీ రూ. 36 లక్షల నగదు మరియు బిఎండబ్ల్యు కారును స్వాధీనం చేసుకుంది. అయితే హేమంత్ సోరెన్ అతని ఢిల్లీ ఇళ్లలో లేదా ఢిల్లీలోని జార్ఖండ్ భవన్‌లో గానీ దొరకలేదు. అతను రాంచీ నుంచి ఢిల్లీకి వెళ్లిన చార్టర్డ్ విమానం విమానాశ్రయంలోనే నిలిచిపోయింది. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి పరారీలో ఉన్నాడని బిజెపి ప్రచారం ప్రారంభించింది. రాష్ట్ర బిజెపి చీఫ్ బాబూలాల్ మరాండీ కూడా సోరెన్ గురించి సమాచారాన్ని కోరుతూ ఒక ప్రకటనను ఇచ్చారు. ఆయన గురించి విశ్వసనీయ సమాచారం ఇచ్చిన వారికి 11,000 నగదు బహుమతిని ప్రకటించారు.

అయితే తాము ముఖ్యమంత్రితో టచ్‌లో ఉన్నామని జేఎంఎం పేర్కొంది. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించే పరిస్థితిని సృష్టించేందుకు బీజేపీ 'మిస్సింగ్' క్లెయిమ్ కుట్ర చేస్తున్నదని జేఎంఎం మిత్రపక్షమైన కాంగ్రెస్ ఆరోపించింది. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. "ఇది గవర్నర్ పని, నేను చేస్తున్నాను. నిర్ణయం తీసుకోవాల్సి పరిస్థితి వస్తే ఆలోచించను" అని విలేకరులతో మాట్లాడుతూ "చట్టానికి ఎవరూ అతీతులు కాదు" అని అన్నారు.



ఇంతలో, జెఎంఎం, కాంగ్రెస్ మరియు ఆర్‌జెడిలతో కూడిన పాలక కూటమికి చెందిన ఎమ్మెల్యేలందరూ రాంచీలోనే ఉండాలని ఆదేశాలు వెళ్లడం తదుపరి ఏమి జరుగుతుందనే ఊహాగానాలకు దారితీసింది. సోరెన్ భార్య కల్పనను ముఖ్యమంత్రిగా నియమించే యోచనలో ఉందని బీజేపీ ఎంపీ, జార్ఖండ్ నేత డాక్టర్ నిషికాంత్ దూబే ఆరోపించారు. "హేమంత్ సోరెన్ జీ తన సొంత, ఆర్‌జెడి, కాంగ్రెస్ మరియు మిత్రపక్ష ఎమ్మెల్యేలను వారి లగేజీలు మరియు బ్యాగులతో రాంచీకి చేరుకోవడానికి పిలిచారు. సమాచారం ప్రకారం, కల్పనా సోరెన్ జీని (హేమంత్ సోరెన్ భార్య) ముఖ్యమంత్రిని చేయాలనే ప్రతిపాదన ఉంది," అని అతను చెప్పాడు.

జార్ఖండ్‌లో భూమి రికార్డులను అక్రమంగా మార్చారనే రాకెట్‌తో సంబంధాలు ఉన్నాయనే కారణంతో సోరెన్‌పై విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇప్పటి వరకు 14 మందిని ఈడీ అరెస్ట్ చేసింది. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం రాజకీయ లక్ష్యాల కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటోందని ఆరోపిస్తూ, జనవరి 20న సోరెన్‌ను విచారించిన కొద్ది రోజులకే మళ్లీ ఎందుకు సమన్లు జారీ చేశారని జెఎంఎం ప్రశ్నించింది. బుధవారం కూడా తాను విచారణకు అందుబాటులో ఉంటానని వారికి చెప్పిన తర్వాత కూడా సాయుధ సిబ్బందితో ముఖ్యమంత్రి ఢిల్లీ నివాసానికి వెళ్లాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించింది. సోరెన్ లేకపోవడంతో ఢిల్లీలోని ఆయన ఇంటిలో ఎలా సోదాలు చేశారని జేఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య ప్రశ్నించారు. "36 లక్షలు రికవరీ అయినట్లు చెబుతున్నారు.. అది ఎవరికి చెందుతుంది.. ఈడీ గానీ, బాబూలాల్ మరాండీ గానీ కుట్ర చేసి ఆ డబ్బు ఇంట్లో పెట్టలేదు కదా" అని ఆయన అన్నారు.

## అమెరికాలో తప్పిపోయిన భారత విద్యార్థి మృతి



**ఇండియానా:** అమెరికాలోని పర్డ్యూ యూనివర్శిటీలో చదువుతున్న భారతీయ విద్యార్థి నీల్ ఆచార్య ఆదివారం చనిపోయాడని అతని తల్లి ఫిర్యాదు చేసిన కొన్ని గంటల తర్వాత కనుగొన్నారు. టిప్పెకానో కౌంటీ కరోనర్ ఆఫీస్ ప్రకారం, ఆదివారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో వెస్ట్ లాఫాయెట్‌లోని 500 అల్లిసన్ రోడ్‌కు మృతదేహం కోసం అధికారులను పిలిచారు. అక్కడికి చేరుకోగానే, పర్డ్యూ క్యాంపస్‌లో ఒక "కళాశాల విద్యార్థి వయస్సు గల పురుషుడు" చనిపోయాడని నిర్ధారించుకున్నారు. విద్యార్థి నీల్ ఆచార్యగా గుర్తించారు, జాన్ మార్టిన్సన్ హానర్స్ కాలేజ్ ఆఫ్ పర్డ్యూ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ మరియు డేటా సైన్స్‌లో డబుల్ మేజర్ చేస్తున్నారు. ఆదివారం, నీల్ తల్లి గౌరీ ఆచార్య, ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో విజ్ఞప్తి చేశారు, "మా కొడుకు నీల్ ఆచార్య నిన్న జనవరి 28 నుండి తప్పిపోయాడు, అతను యుఎస్ లోని పర్డ్యూ విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతనిని పర్డ్యూ యూనివర్శిటీలో డ్రాప్ చేసిన ఉబెర్ డ్రైవర్‌తో అతను మేము అతని గురించి ఏదైనా సమాచారం కోసం వెతుకుతున్నాము. మీకు ఏదైనా తెలిస్తే దయచేసి మాకు సహాయం చేయండి" అని కోరారు. చికాగోలోని భారత కాన్సులేట్ జనరల్ ఆమె పోస్ట్‌కి బదులిస్తూ, "కాన్సులేట్ పర్డ్యూ యూనివర్సిటీ అధికారులతో మరియు నీల్ కుటుంబ సభ్యులతో కూడా సంప్రదింపులు జరుపుతోంది. కాన్సులేట్ అన్ని విధాలుగా సహాయాన్ని అందజేస్తుంది" అని పేర్కొన్నారు. ఈ వారం ప్రారంభంలో, యుఎస్‌లోని జార్జియాలోని లిథోనియాలోని ఒక దుకాణంలో నిరాశ్రయుడైన వ్యక్తి సుత్తితో పదేపదే కొట్టడంతో మరో భారతీయ విద్యార్థి దారుణంగా చనిపోయడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## రాజకీయల్లోకి సినీ నటుడు విజయ్

- త్వరలో సొంత పార్టీ ప్రకటన - రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**చెన్నై:** ప్రముఖ నటుడు విజయ్ తమిళనాడులో సొంత రాజకీయ పార్టీని ప్రారంభించే ప్రక్రియను ప్రారంభిం చాడు. పార్టీ అధ్యక్షుడిగా విజయ్ ఎన్నికైనట్లు విశ్వస నీయ వర్గాల సమాచారం. 'భారత ఎన్నికల కమిషన్‌లో పార్టీని నమోదు చేసే ప్రక్రియలో ఉన్నాము' అని టీమ్ లోని కీలక సభ్యుడు ఎన్‌డిటివికి తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ముందు జరిగిన సమా వేశానికి దాదాపు 200 మంది పార్టీ జనరల్ కౌన్సిల్ సభ్యులు హాజరైనట్లు వర్గాలు చెబుతున్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు కోశాధికారిని కూడా నియమించారు. కేంద్ర కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. పార్టీ పేరు మరియు రిజిస్ట్రేషన్‌పై నిర్ణయం తీసుకోవడానికి మరియు ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించడానికి విజయ్‌కు కౌన్సిల్ అధికారం ఇచ్చింది.అతను సరిగ్గా ఎప్పుడు అడుగుపెడతాడనే దానిపై "తమిళనాడులో 2026 రాష్ట్ర ఎన్నికలకు ముందు అతను రాజకీయాల్లోకి వస్తాడు." పార్టీ పేరుపై, "తమిళనాడులోని సంప్రదాయాలకు అనుగుణంగా ఇందులో ఖచ్చితంగా కజగం ఉంటుంది" అని కీలక సభ్యుడు తెలిపారు. తమిళ సినిమా తర్వాత రజనీకాంత్‌గా పేరొందిన విజయ్ 68 సినిమాల్లో నటించాడు. దశాబ్దకాలంగా రాజకీయాల్లోకి అడుగుడేలా ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆహా ర ఉచిత పంపిణీ, విద్యా స్కాలర్‌షిప్‌లు, లైబ్రరీలు, సాయంత్రం ట్యూషన్ మరియు న్యాయ సహాయంతో సహా అనేక రకాల స్వచ్ఛంద మరియు సంక్షేమ చర్యలతో అతను తన అభి మానుల క్లబ్‌లను నడుపుతున్నాడు. ఇటీవల ఆయన నియోజకవర్గాల వారీగా పబ్లిక్ పరీక్ష ల్లో టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించి సత్కరించే కార్యక్రమాన్ని నిర్వ హిం చారు."అంబేద్కర్,పెరియార్,కామరాజ్ వంటినాయకుల గురించి చదవండి. ఏది మంచిదో తీసుకోండి మిగిలిన వాటిని వదిలివేయండి" అని ఆయన విద్యార్థులకు సలహా ఇచ్చారు.

## నితీష్ మాకు అవసరం లేదు: రాహుల్

**పట్నా:** బీహార్ ముఖ్యమంత్రి మరియు జనతాదళ్ (యునైటెడ్) అధ్యక్షుడు నితీష్ కుమార్ భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ)లోకి మారడంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం మొదటిసారిగా స్పందించారు. బీహార్‌లో సామాజిక న్యాయం అందించే బాధ్యతను మహాఘట్‌బంధన్ తీసుకున్నట్లు నొక్కి చెప్పా రు. మహా కూటమికి "నితీష్ కుమార్ అవసరం లేదు" అని పేర్కొ న్నారు. మహాఘటబంధన్ (మహాకూటమి)లో కాంగ్రెస్, రాష్ట్రీ య జనతాదళ్,వామపక్షాలు ఉన్నాయి. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా బీహార్‌లోని పూర్నియాలో జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ, దేశంలో కుల గణన యొక్క ప్రాముఖ్యతను కూడా ప్రస్తావించారు. దళితులు, ఓబీసీలు మరియు ఇతరుల ఖచ్చితమైన జనాభాను గుర్తించడానికి దేశంలో కుల ఆధారిత జనాభా గణన అవసరం," అని ఆయన అన్నారు. దేశంలో నిరుద్యోగం, ఆర్థిక న్యాయం గురించి రాహుల్ ప్రసంగించారు. సామాజిక, ఆర్థిక సమస్యలపై దృష్టి మరల్చేందుకు అధికార బీజేపీ విద్వేషం, హింసను వ్యాప్తి చేస్తోందని ఆరోపించారు. ఈ సమావేశానికి ఆర్జేడీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్ హాజరు కావాల్సి ఉండగా ఈడీ విచారణ దృష్ట్యా రాలేకపోయారు.

## చండీఘర్ మేయర్ పదవి బీజేపీ సొంతం

- ఆప్-కాంగ్రెస్ అభ్యర్థి పరాజయం
- చెల్లని ఓట్లపై వివాదం
- ఎన్నిక ప్రక్రియలో దగా చేశారన్న ఆప్

**చండీఘర్:** సాధారణ ఎన్నికల ముందు ప్రతిష్టాత్మకంగా జరిగిన చండీఘర్ మేయర్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఇండియా కూటమిగా ఆప్-కాంగ్రెస్ కలిసి ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. మేయర్ పదవికి, సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్ పదవికి ఎన్నికలు జరిగాయి. మొత్తం 36 మంది కౌన్సిలర్లు ఓటింగ్‌లో పాల్గొనగా..16 మంది కౌన్సిలర్ల ఓట్లతో బిజెపి అభ్యర్థి మనోజ్ సొంకర్ విజయం సాధించారు. ఆప్-కాంగ్రెస్ అభ్యర్థి కులదీప్‌కుమార్‌కు 12 ఓట్లు లభించాయి. ఎనిమిది ఓట్లను చెల్లనవిగా ప్రకటించారు. కార్పొరేషన్‌లో బిజెపికి 14 మంది కౌన్సిలర్లు ఉండగా..ఆప్‌కు 13, కాంగ్రెస్‌కు ఏడుగురు కౌన్సిలర్లు ఉన్నారు. కానీ ఎన్నికలో మాత్రం బిజెపికి 16 మంది కౌన్సిలర్లు మద్దతుగా నిలవగా ఆప్‌కు వేసిన ఎనిమిది ఓట్లను చెల్లనవిగా ప్రకటించడంతో ఆప్ అభ్యర్థికి 12 ఓట్లు మాత్రమే లభించి రెండో స్థానంలో నిలిచారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆప్ అభ్యర్థి కులదీప్‌కుమార్ కూలబడిపోయారు. చెల్లని ఓట్లను ప్రకటించి మోసం చేశారంటూ ఏడ్చేశారు. ప్రక్కనే ఉన్న ఆప్, కాంగ్రెస్ నేతలు ఆయన్ను ఓదార్చారు. కాగా ఎన్నికల ప్రక్రియను ఆప్ తప్పు పట్టింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉద్దేశ్యపూర్వకంగానే తమ పడిన ఓట్లను చెల్లని ఓట్లుగా ప్రకటించారని ఆప్ నేతలు ఆరోపించారు. మేయర్ ఎన్నికల్లోనే ఈ విధంగా దిగజారితే ఇక సాధారణ ఎన్నికల్లో పరిస్థితి ఏంటని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియలో బిజెపి దగా చేసిందని ఆయన ఆరోపించారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని పేర్కొన్నారు. కాగా ఆప్ ఎంపి రాఘవ్ చద్దా కామెంట్ చేస్తూ దేశద్రోహానికి పాల్పడ్డారని గట్టిగా విమర్శించారు.

కాగా మొదటిసారిగా ఇండియా కూటమిగా తలపడ్డ ఈ ఎన్నికల్లో ఓడిపోవడం ఆ కూటమికి పెద్ద దెబ్బ అని కొన్ని జాతీయ మీడియా సంస్థలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే ఇండియా కూటమికి నితీష్ కుమార్ గుడ్‌బై చెప్పారు. మమతా బెనర్జీ కూడా రానున్న ఎన్నికల్లో బెంగాల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించారు. మరోవైపు ఆప్ కూడా పంజాబ్‌లో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ప్రకటించింది. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో చండీఘర్ మేయర్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఓడిపోవడం ఆ కూటమికి తగులుతున్న వరుస దెబ్బల్లో ఒకటిగా పేర్కొంటున్నారు.

## కేరళ కోర్టు సంచలన తీర్పు.. 15 మందికి మరణశిక్ష

**అలప్పుళ:** కేరళలోని అలప్పుళ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. కేరళలో రెండేళ్ల క్రితం జరిగిన భాజపా నాయకుడి హత్య కేసులో దోషులుగా తేలిన 15 మందికి మరణశిక్ష విధించింది. వీరంతా నిషేధిత పీఎఫ్ఐ సంస్థకు చెందిన వారు. ఒక కేసులో ఇంత ఎక్కువ మందికి మరణశిక్ష విధించడం కేరళ చరిత్రలోనే ఇదే మొదటిసారి. నిందితుల్లో 8 మందిపై హత్య అభియోగాలు, మిగతా వారిపై కుట్ర ఆరోపణలు రుజువైనట్లు కోర్టు తెలిపింది. వీరంతా శిక్షణ పొందిన కిల్లర్ స్క్వాడ్ అని, భాజపా నేతను ఆయన కుటుంబం కళ్లముందే అతి దారుణంగా చంపేశారని ప్రాసిక్యూషన్ పేర్కొంది. అత్యంత క్రూరమైన నేరంగా దీన్ని పరిగణించి దోషులకు గరిష్ఠ శిక్ష విధించాలని న్యాయస్థానాన్ని కోరింది. వాదనలు విన్న ధర్మాసనం... దోషులకు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

డిసెంబరు 19న అలప్పుళలో భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రంజిత్ శ్రీనివాసన్‌ను హత్య చేశారు. పీఎఫ్ఐ, ఎస్‌డీపీఐ కార్యకర్తలు అతని ఇంట్లోకి చొరబడి చంపేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు కొందర్ని అరెస్టు చేశారు. దీనిపై విచారణ జరిపిన అదనపు సెషన్స్ కోర్టు ఈ కేసులో 15 మందిని దోషులుగా నిర్ధారించింది. ఆ ఏడాది డిసెంబరు 18న సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) నాయకుడు కేఎస్ షాన్ ఇంటికి తిరిగి వస్తుండగా ఒక ముఠా చంపేసింది. ఈ ఘటన జరిగిన కొద్ది గంటలకే రంజిత్ హత్య జరగడం అప్పట్లో తీవ్ర కలకలం సృష్టించింది.

# ఇమ్రాన్‌ఖాన్‌కు పదేళ్ల జైలుశిక్ష

## ఎన్నికలకు దూరంగా పాక్ మాజీ ప్రధాని - దేశ రహస్యాలు వెల్లడించారనే నేరం



ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు మంగళవారం పదేళ్ల జైలుశిక్ష పడింది, ఆ దేశం ఎన్నికల్లో ఓటు వేయడానికి రెండు వారాలు ఉండగా ఆయన పోటీలో లేకుండా ఉండే పరిస్థితి వచ్చింది. ఖాన్ యొక్క శిక్ష అడియాలా జైలులో అమలు చేయనున్నారు. ఆగస్టులో అరెస్టు చేసినప్పటి నుండి చాలా కాలం పాటు ఇదే జైల్లో నిర్బంధించారు. ఈ కేసుల కారణంగా ఇమ్రాన్ ఖాన్ తిరిగి కోలుకోలేని పరిస్థితి ఉత్పన్నమయ్యింది. ఖాన్ హయాంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ ఉపాధ్యక్షుడు షా మెహమూద్ ఖురేషీకి కూడా అదే శిక్ష విధించారు.

"మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరియు పిటిఐ ఉపాధ్యక్షుడు ఖురేషీలకు ఒక్కొక్కరికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది" అని పార్టీ ప్రతినిధి మీడియా కి తెలిపారు. ప్రభుత్వ పత్రాలను లీక్ చేసిన ఆరోపణలకు సంబంధించి ఇద్దరిపై కేసు నమోదయ్యింది. ఇమ్రాన్ ఖాన్ 2018 నుండి 2022 వరకు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేశం యొక్క మిలిటరీ కింగ్‌మేకర్ల మద్దతును కోల్పోయిన తరువాత అవిశ్వాస తీర్మానంతో అతన్ని పదవి నుంచి తొలగించారు.

ప్రతిపక్ష నాయకుడిగా అతను సైనికాధికారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారాన్ని చేసాడు, అమెరికా మద్దతుతో కూడిన కుట్రలో తనను తొలగించారని, హత్యాయత్నానికి కుట్ర పన్నారని ఆరోపించారు. గత మేలో ఖాన్ కొద్దికాలం పాటు అరెస్టయ్యాడు. ఆయన పార్టీపైన తీవ్ర నిర్బంధం కొనసాగింది. చాలా మంది నాయకులు పార్టీ మారిపోయారు. ఇమ్రాన్‌కు శిక్ష విధింపుపై "ఇది న్యాయం యొక్క హత్య" అని మానవ హక్కుల కార్యకర్త మరియు రాజకీయ విశ్లేషకుడు తౌసీఫ్ అహ్మద్ ఖాన్ అన్నారు. "కానీ ఈ ఘోరమైన అన్యాయం కారణంగా అతని సానుభూతిపరులు పెరిగి, ప్రజలలో అతని ఆదరణ విపరీతంగా పెరుగుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇమ్రాన్ ఖాన్ పార్టీ పిటిఐ పజా క్షేత్రానికి దూరంగా ఉంది. పార్టీ ఎన్నికల చిహ్నం తొలగించబడింది మరియు అభ్యర్థులు ఇండిపెండెంట్ గా పోటీ చేయవలసి వచ్చింది.

అదే సమయంలో చారిత్రాత్మకంగా పాకిస్తాన్‌కు నాయకత్వం వహించిన రాజవంశ పార్టీలలో ఒకదానికి అధిపతి నవాజ్ షరీఫ్ స్వయం ప్రవాసం నుండి తిరిగి వచ్చారు. కోర్టులలో అతనిపై ఉన్న అనేక నేరారోపణలు కరిగిపోయాయి. మూడుసార్లు మాజీ ప్రధానిగా పనిచేసిన ఆయన చరిత్రలో ఎక్కువ భాగం నేరుగా పాకిస్థాన్‌ను పాలించిన అభ్యర్థిగా ఆయనకు సానుకూల పవనాలు వీస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. పాకిస్తాన్ రాజ్యాంగం ప్రకారం, పార్లమెంటు రద్దు చేయబడిన 90 రోజులలోపు ఎన్నికలు జరగాలి. ఐదు నెలల క్రితం ఆగస్టులో పార్లమెంట్ రద్దయింది. 2023లో కొత్త జనాభా గణన తర్వాత నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించాల్సిన అవసరం కారణంగా ఎన్నికల నోటిఫికేషన్ ఆలస్యానికి కారణమైంది.

# వైద్య సిబ్బంది ముసుగులో ఆసుపత్రిపై దాడి

## - ఇజ్రాయెల్ ఏజెంట్ల ఆపరేషన్
## - ముగ్గురు పాలస్తీయన్ల కాల్చివేత



జెనిన్: ఇజ్రాయెలీ రహస్య ఏజెంట్లు, కొందరు వైద్య సిబ్బంది వలె మారువేషంలో వచ్చి మంగళవారం వెస్ట్ బ్యాంక్ ఆసుపత్రిపై దాడి చేశారు. ఎనిమిదేళ్లలో మొదటిసారిగా జరిగిన ఇలాంటి ఆపరేషన్‌లో ముగ్గురు పాలస్తీనా ఉగ్రవాదులను కాల్చి చంపారు. ఒక ఎఎఫ్ పి ఫోటోగ్రాఫర్ ఉత్తర నగరంలోని జెనిన్‌లోని ఇబ్న్ సినా హాస్పిటల్‌లో దాడి చేసిన తరువాత రక్తంతో కప్పబడిన దిండుపై బుల్లెట్ రంధ్రం చూశాడు, అక్కడ పాలస్తీనియన్లు చంపబడిన వారి మృతదేహాల చుట్టూ గుమిగూడారు. జెనిన్ నగరం మరియు దాని ప్రక్కనే ఉన్న శరణార్థి శిబిరానికి సేవలందిస్తున్న ప్రధాన ఆరోగ్య కేంద్రంలో "హమాస్ టెర్రరిస్ట్ సెల్"ను లక్ష్యంగా చేసుకొని బలగాలు ఆసుపత్రిలోకి ప్రవేశించాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఆసుపత్రి లోపల ఇజ్రాయెల్ దళాలు ముగ్గురిని చంపినట్లు ప్రకటించిన పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ, అంతర్జాతీయ చట్టం ప్రకారం ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలకు ప్రత్యేక రక్షణ కల్పించబడిందని నొక్కి చెప్పింది.

"మన ప్రజలు మరియు ఆరోగ్య కేంద్రాలపై ఇజ్రాయెల్ చేస్తున్న రోజువారీ నేరాలను ముగించాలని ఆరోగ్య మంత్రి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ, అంతర్జాతీయ సంస్థలు, మానవ హక్కుల సంస్థలను అత్యవసరంగా కోరుతున్నాం" అని మంత్రిత్వ శాఖ ప్రకటన తెలిపింది. పాలస్తీనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో ఒక ప్రకటనలో "హీనమైన" ఆసుపత్రి హత్యలు "మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం" అని పేర్కొంది. జరిగిన ఘటనపై క్లోజ్డ్-సర్క్యూట్ టెలివిజన్ ఫుటేజ్‌ని పాలస్తీనా మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఆ విజువల్‌లో సాయుధ పురుషులు, మహిళలు, మెడికల్ యూనిఫాంలు లేదా పౌర దుస్తులలో మారువేషంలో, దాని కారిడార్ల గుండా కదులుతున్నారు. వీడియోలో ఇజ్రాయెల్ ఏజెంట్లు బేబీ క్యారియర్ మరియు వీల్ చైర్‌ను ఆసరాగా ఉపయోగించినట్లు తెలుస్తోంది. హాస్పిటల్ డైరెక్టర్ నజీ నజ్జాల్ మీడియాతో మాట్లాడుతూ, "ఇజ్రాయెల్ దళాల సమూహం రహస్యంగా ఈ సదుపాయంలోకి ప్రవేశించి పురుషులను హత్య చేసింది". సైలెన్సర్లు అమర్చిన ఆయుధాలను వారు ఉపయోగించారని తెలిపారు.

# ఈవీ కార్లకు తగ్గిన డిమాండ్

## ప్రపంచ మందగమనమే కారణం
## ఉత్పత్తి లక్ష్యాలను, ఉద్యోగులను తగ్గిస్తున్న కంపెనీలు



బీజింగ్: ఆటోమేకర్లు , సరఫరాదారులు భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్‌పై పెద్ద ఆశలు పెట్టుకున్న వేళ ప్రస్తుత ప్రపంచ మందగమనం దివాలా, రద్దు చేయబడిన ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు, ఉత్పత్తి కోతలతో భయాన్ని కల్గిస్తోంది. కెపాసిటి, టెక్నాలజీ డెవలప్‌మెంట్‌లో పెట్టుబడి వాస్తవ ఈవీ డిమాండ్‌ను మించిపోయింది, ఖర్చులను తగ్గించుకోవడానికి కంపెనీలపై ఒత్తిడి పెరిగింది. "నిజమే, ఈవీ వృద్ధి వేగం మందగించింది, ఇది కొంత అనిశ్చితిని సృష్టించింది. మేము డిమాండ్‌కు అనుగుణంగా నిర్మిస్తాము," జనరల్ మోటార్స్ ప్రతినిధి మేరీ బర్రా మంగళవారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. గిరాకీ మందగించడం వల్ల జనరల్ మోటార్స్ గతంలో ఈవీ ఉత్పత్తి లక్ష్యాలను తగ్గించింది. అయితే యునైటెడ్ స్టేట్స్‌లో ఈవీ అమ్మకాలు 2023లో 7% నుండి ఈ సంవత్సరం కనీసం 10% పెరుగుతాయని అంచనా వేసిన పరిశ్రమల అంచనాల ద్వారా జీఎమ్ ఆశావాహంతో ఉందని బర్రా చెప్పారు.

ఫోర్డ్ గతంలో ఊహించిన దాని కంటే నెమ్మదిగా పెరుగుతున్న వృద్ధి రేటు కారణంగా గతంలో ఈవీ ఉత్పత్తిని తగ్గించింది. టెస్లా అధిపతి ఎలోన్ మస్క్ సమీప-కాల పోరాటాలను నొక్కిచెప్పారు, ఈ సంవత్సరం అమ్మకాల వృద్ధిలో పదునైన మందగమనం గురించి గత వారం హెచ్చరించారు. ధర తగ్గింపుల మధ్య మార్జిన్లు పడిపోవడంతో, వాటాదారులు మరుసటి రోజు టెస్లా యొక్క స్టాక్ వాల్యుయేషన్ నుండి 80 బిలియన్లను కోల్పోయారు. కంపెనీలు ముందస్తు ప్రణాళికలను ఉపసంహరించుకోవడంతో ఈవీ అభివృద్ధిలో మందగమనం కనిపిస్తోంది. సోమవారం, ఫ్రాన్స్‌కు చెందిన రెనాల్ట్ నిదానమైన స్టాక్ మార్కెట్ పరిస్థితుల కారణంగా దాని కొత్త వ్యాపార అంపెయిర్‌ను లిస్ట్ చేయడానికి వెనకాడింది. దీని విలువ 10 బిలియన్ యూరోల వరకు ఉంటుందని కంపెనీ తెలిపింది. చైనా యొక్క సిఎటిఎల్ 2023 లాభాల పెరుగుదల మునుపటి సంవత్సరం కంటే చాలా తక్కువగా ఉంది, ఎందుకంటే డిమాండ్ మందగించడంతో గట్టి పోటీని కలిగి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఈవీ బ్యాటరీ తయారీ సంస్థ అయిన సిఎటిఎల్ అతి పెద్ద ఈవీ మార్కెట్ అయిన చైనాలో చిన్న ప్రత్యర్థుల నుండి సవాళ్లను, డిమాండ్ మందగించడాన్ని ఎదుర్కొంటోంది. మోర్గాన్ స్టాన్లీ విశ్లేషకుడు ఆడమ్ జోనాస్ ఇటీవలి రీసెర్చ్ నోట్‌లో మాట్లాడుతూ, "గ్లోబల్ ఈవీ ఊపందుకోవడం ఆగిపోయింది. మార్కెట్‌లో ఎక్కువ సరఫరా ఉంది" అని తెలిపారు. కీలకమైన ఈవీ బ్యాటరీ మెటీరియల్ లిథియాన్ని ప్రపంచంలోనే అత్యధికంగా ఉత్పత్తి చేసే అల్బెమార్లే.. ఈ నెలలో ధరల జారిపోవడానికి ప్రతిస్పందనగా ఉద్యోగాలు, మూలధన వ్యయాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. దాని శ్రామిక శక్తిలో 4% ఉద్యోగాల కోతను విధించింది. మరోవైపు జర్మన్ ఆటో అసోసియేషన్ విడిఎ ప్రకారం, ప్లగ్-ఇన్ హైబ్రిడ్ మోడల్‌లతో సహా జర్మన్ ఈవీ అమ్మకాలు గత సంవత్సరం 16% పడిపోయాయి. ప్యూర్ బ్యాటరీల డిమాండ్ 14 శాతం క్షీణిస్తుంది. 2024లో మరో 9% తగ్గుతుందని అంచనా వేసింది.

# పోర్టును స్తంభింపజేసిన బెల్జియం రైతులు



బ్రస్సెల్స్, జనవరి 30: పెరుగుతున్న ఖర్చులు, ఈయు పర్యావరణ విధానాలు మరియు చౌకైన ఆహార దిగుమతుల ప్రణాళికపై ఆగ్రహం వ్యక్తం చేసిన బెల్జియం రైతులు మంగళవారం జీబ్రగ్గే కంటైనర్ పోర్ట్ రహదారులను స్తంభింపజేశారు. నిరసనను నిర్వహిస్తున్న రైతులు రాయిటర్స్‌తో మాట్లాడుతూ దేశంలో రెండవ అతిపెద్ద నార్త్ సీ ఓడరేవుకు కనీసం 36 గంటల పాటు రాకపోకల నిషేధం కొనసాగించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ జరుగుతున్న కార్యకలాపాలు రైతులకు నష్టాన్ని కలుగచేస్తున్నాయని భావిస్తున్నందునే పోర్టును లక్ష్యంగా చేసుకున్నామని చెప్పారు. ట్రక్కుల రానివ్వకుండా ఐదు రోడ్లను నిరసనకారులు అడ్డుకున్నారని, అయితే కార్లను అనుమతించారని పోర్ట్ అథారిటీ ప్రతినిధి తెలిపారు. పోర్టు కార్యకలాపాలపై ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని, పోలీసుల ద్వారా పోర్టు నిర్వాహకులతో పరోక్షంగా టచ్ లో ఉన్నామన్నారు. జనరల్ ఫార్మర్స్ సిండికేట్ యూనియన్ తమ సభ్యులను నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. "రైతులు నిరాశలో ఉన్నారు, నిజంగా నిరాశలో ఉన్నారు. ఇది జరుగుతుందని మేము చాలా సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని హెచ్చరించాము" అని యూనియన్ నేత మార్క్ వుల్‌ఫ్రాంకే చెప్పారు.

# వెనిజులాపై తిరిగి ఆంక్షలు విధించిన అమెరికా




వాషింగ్టన్/కారకాస్: వెనిజులాపై అమెరికా ఆంక్షలను పునరుద్ధరించడం ప్రారంభించింది. ఆ దేశ ఎన్నికల్లో ప్రతిపక్ష నేత పాల్గొనకుండా నిషేధం విధించడానికి ప్రతిస్పందనగా బైడెన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అక్టోబర్‌లో ఓపెక్ సభ్యురాలైన వెనిజులాకు యునైటెడ్ స్టేట్స్ ఆంక్షల ఉపశమనాన్ని మంజూరు చేసింది. కానీ ఆ ఉపశమనం అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రభుత్వం నిర్దిష్ట ప్రతిపక్ష-సంబంధిత మరియు అమెరికన్ ఖైదీలను విడిపించడం, అనేక మంది ప్రతిపక్ష వ్యక్తులపై నిషేధాలను తొలగించడంలో పురోగతి సాధించడంపై షరతులు విధించింది. డిసెంబరులో వెనిజులా ఖైదీల మార్పిడిని చేపట్టినప్పటికీ, మదురో ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే సుప్రీంకోర్టు శుక్రవారం ప్రతిపక్ష అభ్యర్థి మరియా కొరినా మచాడోపై నిషేధాన్ని కొనసాగించింది. ఆమె ఆంక్షలకు మరియు అమెరికా మద్దతుగల ప్రతిపక్ష మధ్యంతర ప్రభుత్వానికి మద్దతునిచ్చిందనే ముందస్తు ఆరోపణలను ఆమోదించింది. వెనిజులా విదేశీ ఆస్తులను కోల్పోవడానికి ఆమె కారణమైందని తెలిపింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ తీర్పుతో వెనిజులాలో ప్రజాస్వామ్యం కొరవడిందనే భావనతో అమెరికా తిరిగి ఆంక్షలను విధించడం ప్రారంభించింది.


సంసిద్ధం
TEAM YELLOW